RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 248, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 13 - డిసెంబర్ - 2025 , వెల రూ.5/-

## మెస్సీతో ఫ్రెండ్లీ మ్యాచ్‌కు
# సీఎం రేవంత్ రెడీ..

### హైదరాబాద్‌లో నేడు మెస్సీ మ్యాచ్

ఫుట్ బాల్ అభిమానులకు పండగే పండగ

మెస్సీ గోట్ ఇండియా టూర్ కోసం పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు



హైదరాబాద్: ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీతో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడటానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమవుతున్నారు. ఫుట్ బాల్ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ కీలక మ్యాచ్ ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. ఈ కీలక మ్యాచ్ కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. సుమారు 39 వేల మంది ప్రేక్షకులు కూర్చునే సామర్థ్యం ఉన్న ఈ స్టేడియాన్ని నాలుగు సెక్టార్లుగా విభజించారు. ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఫుట్ బాల్ అభిమానులకు పండగే పండగ. ఎందుకంటే ఫుట్ బాల్ దిగ్గజ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్‌లో మ్యాచ్ ఆడబోతున్నాడు. మిగతా..2లో

## ఘాట్ రోడ్డు లో ఘోర ప్రమాదం..



- ★ శుక్రవారం తెల్లవారు జమునా అదుపుతప్పి లోయలో బోల్తా పడ్డ ప్రైవేట్ ట్రావెల్ బస్సు.
- ★ 9 మంది ప్రయాణికులు మృతి..
- ★ మృతులు చిత్తూరు, కర్ణాటక వాసులు..
- ★ భద్రాచలం దర్శనం అనంతరం అన్నవరం వెళ్తుండగా జరిగిన ఘటన..
- ★ ఘటన పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మోదీ,చంద్రబాబు,పవన్..
- ★ మృతులకు,బాధితులకు ఎక్స్‌గ్రేషియ్ ప్రకటించిన మోదీ..
- ★ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న హోం మంత్రి మరియు ముగ్గురు మంత్రులు..

అల్లూరి జిల్లా చింతూరు డివిజన్(నేటి శుభోదయ): అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మండలం తులసిపాక వద్ద మారేడుమిల్లి ఘాట్ రోడ్ నందు శుక్రవారం తెల్లవారుజామున ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఘాట్ రోడ్లో బోల్తా పడింది ఈ ఘటనలో 9 మంది ప్రయాణికులు మృతి చెందారు వివరాల్లోకి వెళితే కర్ణాటక రాష్ట్రానికి చెందిన కొంతమంది భక్తులు అదే విధంగా మిగతా..2లో



## రైతులకు అండగా
# నిలుస్తున్న టెక్కీ..

- ఫోన్ చేసి అభినందించిన మంత్రి నాదెండ్ల
- సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ శంకరరావును అభినందించిన మంత్రి నాదెండ్ల మనోహర్
- రైతులకు అందిస్తున్న సేవలను ఫోన్‌లో కొనియాడిన మంత్రి
- సొంత ఖర్చులతో అన్నదాతలకు అండగా నిలుస్తున్న శంకరరావు

2లో

## 30 లక్షల మంది సిబ్బందితో
# జనాభా లెక్కల సేకరణ

- కేంద్ర కేబినెట్ భేటీ.. కీలక నిర్ణయాలు ఇవే
- జనాభా లెక్కల సేకరణకు 11,718 కోట్ల రూపాయల కేటాయింపులకు కేబినెట్ ఆమోదం
- 2026 ఏప్రిల్, సెప్టెంబర్‌లలో హౌస్ లిస్టింగ్, 2027 ఫిబ్రవరిలో జనగణన చేయనున్నారు




ఢిల్లీ: జనాభా లెక్కల సేకరణకు 11,718 కోట్ల రూపాయల కేటాయింపులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రెండు విడతల్లో జనగణన నిర్వహించనున్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. తొలివిడతలో ఇళ్ల లెక్కింపు, అనంతరం మిగతా..2లో



## విశాఖ నగరాలతో కాదు... ప్రపంచంతో పోటీ పడుతోంది

- విశాఖ మధురవాడలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు శంకుస్థాపన
- సుమారు రూ.1,500 కోట్ల పెట్టుబడితో 25 వేల ఉద్యోగాల కల్పన లక్ష్యం
- విశాఖను ఏపీకి ఆర్థిక శక్తి కేంద్రంగా తీర్చిదిద్దుతామన్న మంత్రి లోకేశ్
- ప్రపంచంతో పోటీ పడేలా విశాఖను అభివృద్ధి చేస్తామని హామీ మిగతా..2లో



## మరోసారి ఢిల్లీ పర్యటనకు చంద్రబాబు

- ఈ నెల 18, 19 తేదీల్లో ఢిల్లీకి వెళ్లనున్న సీఎం చంద్రబాబు
- బరాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ అంశాలపై చర్చించనున్న సీఎం
- కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులతో వరుస సమావేశాలు

2లో

## కర్ణాటకలో సీఎం మార్పు ఊహాగానాల వేళ ఆసక్తికర పరిణామం.. డీకేఎస్ డిన్నర్ మీట్?




30 మంది ఎమ్మెల్యేలతో డిన్నర్ చేసిన ఉప ముఖ్యమంత్రి

కాంగ్రెస్ నేత ప్రవీణ్ ఫామ్‌హౌస్ లో గురువారం రాత్రి సమావేశం

2లో

## విశాఖ ఆర్థిక ప్రగతికి
# మాస్టర్ ప్లాన్...

- వైజాగ్ ఎకానమీ రీజియన్ పై సీఎం చంద్రబాబు సమీక్ష
- 2032 నాటికి 135 బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- రోడ్లు, పోర్టులతో పాటు 49 కీలక ప్రాజెక్టులపై సమావేశంలో చర్చ
- సమావేశానికి మంత్రులు, 9 జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు హాజరు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. 2032 నాటికి ఈ ప్రాంతాన్ని 125 నుంచి 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇవాళ విశాఖలో వీఈఆర్ మాస్టర్ ప్లాన్‌పై మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో వీఈఆర్ పరిధిలోకి వచ్చే 9 జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మిగతా..2లో



## సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తూ డాక్టర్ నోరి దత్తాత్రేయుడు లేఖ

- తెలంగాణ రైజింగ్ విజన్ అద్భుతమన్న డాక్టర్ నోరి
- లక్షల కోట్ల పెట్టుబడులు రావడం చారిత్రాత్మక విజయమని ప్రశంస
- రేవంత్ పాలన, స్థిరత్వంపై విశ్వాసానికి ఇది నిదర్శనమని వ్యాఖ్య

2లో




## నేను కూడా సీఎం అవుతా...
# ఒక్కొక్కరి తోలు తీస్తా: కవిత


బీఆర్ఎస్ నేతలను గుంటనక్కలతో పోల్చిన కవిత

అవినీతి చిట్టా విప్పుతానంటూ హెచ్చరిక

తాను హరీశ్ ను విమర్శిస్తే బీజేపీ నేతలు ఎందుకు స్పందిస్తున్నారని మండిపాటు

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ నేతలపైనా, బీజేపీపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనపై అనవసరమైన ఆరోపణలు చేస్తే నేతల అవినీతి చిట్టా మొత్తం విప్పుతానని, గుంటనక్కల్లాంటి వారిని వదిలిపెట్టనని తీవ్రంగా హెచ్చరించారు. హైదరాబాద్ బంజారా హిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా..2లో

## రష్యా-ఉక్రెయిన్ తీరు మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీయొచ్చు: ట్రంప్ హెచ్చరిక



- గత నెలలోనే 25 వేల మంది మరణించారని ట్రంప్ ఆవేదన
- ఇప్పటికైనా యుద్ధం, హత్యలు ఆగిపోవాలన్న ట్రంప్
- మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీయవద్దని కోరుకుంటున్నానన్న ట్రంప్

2లో

## చైనా నిపుణులకు వేగంగా బిజినెస్ వీసాలు..
# నిబంధనలు సడలించిన భారత్



చైనా నిపుణులకు వేగంగా బిజినెస్ వీసాలు

నిబంధనలను సడలించిన భారత ప్రభుత్వం

2లో

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



శనివారం - 13 - డిసెంబర్- 2025

## మెస్సీతో ఫ్రెండ్లీ మ్యాచ్‌కు సీఎం రేవంత్ రెడీ..

మొదటి పేజి తరువాయి

అందులోనూ సీఎం రేవంత్ రెడ్డితో ఫ్రెండ్లీ మ్యాచ్. దీంతో ఫుట్ బాల్ అభిమానులు ఈ మ్యాచ్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మెస్సీ గోట్ ఇండియా టూర్ కోసం పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ మ్యాచ్ లో మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి, అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. నేడు సాయంత్రం 4 గంటలకు మెస్సీ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి బయలుదేరి నేరుగా ఫలక్‌నుమా ప్యాలెస్ లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఉప్పల్ స్టేడియానికి చేరుకుంటారు. సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు మ్యూజికల్ కాన్సెర్ట్ ఉంటుంది. రాత్రి 7 గంటలకు చిన్నారులకు మెస్సీ ఫుట్ బాల్ ట్రైనింగ్ ఇస్తారు. అనంతరం, మెస్సీతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఫ్రెండ్లీ మ్యాచ్ జరగనుంది. ఒక్క ఉప్పల్ స్టేడియంలోనే రాచకొండ పోలీసులు సుమారు 2వేల మందితో బందోబస్తును ఏర్పాట్లు చేస్తున్నారు. వీరికి అదనంగా స్టేడియం లోపల వెయ్యి మంది వాలంటీర్లు విధుల్లో ఉండనున్నారు. ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్ కు టికెట్ లు, పాస్‌లు ఉన్నవారు మాత్రమే స్టేడియం దగ్గరకు రావాలని రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. లేనివారిని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించమన్నారు. స్టేడియం దగ్గర రద్దీకి అవకాశం లేకుండా అభిమానులు సహకరించాలని తెలిపారు. మెస్సీ పరేడ్ చేయడంతో పాటు పెనాల్టీ స్ట్రోక్ కూడా ప్రదర్శిస్తాడు. చివరగా మ్యాచ్‌లో విజయం సాధించిన జట్టుకు గోట్ కప్‌ను మెస్సీ అందజేస్తాడు. మెస్సీ పర్యటన, సీఎం రేవంత్ రెడ్డి ఈమ్యాచ్ లో పాల్గొనడంతో హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని, రాష్ట్రంలో ఫుట్‌బాల్ క్రీడకు ప్రోత్సాహం లభిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తూ
## డాక్టర్ నోరి దత్తాత్రేయుడు లేఖ

హైదరాబాద్: తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025ను విజయవంతంగా నిర్వహించడంపై ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారు. ఈ సమ్మిట్ చారిత్రాత్మక విజయమని పేర్కొంటూ ఆయన ముఖ్యమంత్రికి ఒక లేఖ రాశారు. డీప్‌టెక్, గ్రీన్‌ఎనర్జీ, లైఫ్ సైన్సెస్ వంటి కీలక రంగాల్లో భారీగా పెట్టుబడులు రావడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు. రూ.లక్షల కోట్ల పెట్టుబడులు రావడం సీఎం రేవంత్ పాలన, రాష్ట్రంలో నెలకొన్న స్థిరత్వం, భవిష్యత్తుపై పెట్టుబడిదారులకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని డాక్టర్ నోరి తన లేఖలో కొనియాడారు. ఈ పెట్టుబడులు 'తెలంగాణ రైజింగ్-2047' విజన్‌కు అద్దం పడుతున్నాయని, ప్రపంచ వేదికపై తెలంగాణ సత్తా చాటడానికి ఇది దోహదపడుతుందని వివరించారు. రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. ఈ పెట్టుబడులు ప్రజారోగ్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతగానో ఉపయోగపడతాయని, క్యాన్సర్ చికిత్సలో తెలంగాణ గ్లోబల్ లీడర్‌గా ఎదిగేందుకు అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రపంచ దిగ్గజ కంపెనీలను హైదరాబాద్‌కు రప్పించడం ద్వారా తెలంగాణ రాష్ట్రం భారతదేశానికి ఒక స్టార్టప్‌గా, మానవ వనరుల అభివృద్ధికి ప్రపంచ కేంద్రంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి నిరూపించారని డాక్టర్ నోరి దత్తాత్రేయుడు అభినందించారు.

## నేను కూడా సీఎం అవుతా...
## ఒక్కొక్కరి తోలు తీస్తా: కవిత

మొదటి పేజి తరువాయి

"కాంగ్రెస్‌తో కలిసి నేను బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై ఆరోపణలు చేస్తున్నానని అంటున్నారు. అలాంటి గుంటనక్కలకు చెబుతున్నా.. నాపై అనవసరంగా దాడి చేస్తే మీ చిట్టా మొత్తం విప్పుతా. ఇది జస్ట్ టాస్ మాత్రమే, అసలైన టెస్ట్ మ్యాచ్ ముందుంది" అని కవిత వ్యాఖ్యానించారు. తాను కూడా ఏదో ఒకరోజు ముఖ్యమంత్రిని అవుతానని, అప్పుడు 2014 నుంచి జరిగిన అన్ని విషయాలపైనా విచారణ చేయిస్తానని స్పష్టం చేశారు. "ఆడపిల్ల కదా అని తేలిగ్గా తీసుకుంటున్నారేమో.. ఒక్కొక్కరి తోలు తీస్తా. 2014 నుంచి జరిగిన అన్ని విషయాలపైనా విచారణ జరిపిస్తా" అంటూ ఘాటుగా హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో పరిశ్రమల భూములను నివాస భూములుగా మార్చారని, ఉద్యమ సమయంలో చాలా మందిని బెదిరించి డబ్బులు వసూలు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ అవినీతిని ప్రశ్నించే... రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని అన్నారు. హరీశ్ రావుపై తాను ఆరోపణలు చేస్తే... బీజేపీ నేతలు ఎందుకు స్పందిస్తున్నారని ప్రశ్నించారు. తన భర్త ఫొటో చూపిస్తూ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డి ఎందుకు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

## 30 లక్షల మంది సిబ్బందితో జనాభా లెక్కల సేకరణ

మొదటి పేజి తరువాయి

జనాభా లెక్కలు చేపట్టనున్నారు. 2026 ఏప్రిల్, సెప్టెంబర్‌లలో హౌస్ లిస్టింగ్, 2027 ఫిబ్రవరిలో జనగణన చేయనున్నారు. 30 లక్షల మంది సిబ్బందితో జనాభా లెక్కల సేకరణ చేయనున్నారు. మొబైల్ యాప్‌తో డేటా సేకరించనున్నారు. సెంట్రల్ పోర్టల్ మానిటరింగ్ వ్యవస్థ ద్వారా పర్యవేక్షించనున్నారు. 'కోల్ సేతు విండో'కు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. బొగ్గు గనుల రంగంలో సంస్కరణల కోసం కొత్త పాలసీకి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. కొబ్బరి కి మద్దతు ధర ప్రకటించిన కేంద్ర కేబినెట్.. 2026 సీజన్‌లో క్వింటాల్ మిల్లింగ్ కొబ్బరి కి క్వింటాల్‌కు రూ. 445 రూపాయలు. బాల్ కొబ్బరి క్వింటాలుకు 400 రూపాయలు మద్దతు ధర పెంచింది. మిల్లింగ్ కొబ్బరి క్వింటాలు ధర: 12,027 రూపాయలు, బాల్ కొబ్బరి ధర 12,500 ప్రకటించింది. ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పూజ్య బాపు గ్రామీణ ఉపాధి హామీ పథకంగా మార్పు చేసింది. పనిదినాలు ఏడాదికి 120 రోజులకు పెంచింది. ఈ పథకాన్ని మొదట జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 గా ప్రారంభించగా.. తరువాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గా మార్చారు. తాజాగా.. 'పూజ్య బాపు ఉపాధి హామీ పథకం'గా మారుస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది.

## విశాఖ ఆర్థిక ప్రగతికి మాస్టర్ ప్లాన్...

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో వీఈఆర్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా రోడ్లు, రైలు మార్గాలు, పోర్టులు, లాజిస్టిక్స్ వంటి కీలక మౌలిక సదుపాయాలకు సంబంధించి మొత్తం 49 ప్రాజెక్టుల పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై సమీక్షించారు. వాణిజ్యం, పరిశ్రమలు, మున్సిపల్ పరిపాలన, పర్యాటకం, ఐటీ, వ్యవసాయం, విద్య, వైద్యారోగ్యం, నైపుణ్యాభివృద్ధి, విద్యుత్ వంటి ప్రతి రంగానికి వేర్వేరుగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్) రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖ నిర్దిష్ట లక్ష్యాలతో పనిచేయాలని సూచించారు. వీఈఆర్ పరిధిలో ప్రస్తుతం కొనసాగుతున్న, కొత్తగా చేపట్టాల్సిన రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారుల నిర్మాణంపైనా ప్రత్యేకంగా చర్చించారు. మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలు వేగవంతం అవుతాయని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ కీలక సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, పి. నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, డోలా బాల వీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్ర... 9 జిల్లాల కలెక్టర్లు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మద్రాస్ హైకోర్టులో
## ఏదో తప్పు జరుగుతోంది

ఢిల్లీ: మద్రాస్ హైకోర్టులో కేసుల లిస్టింగ్, విచారణకు సంబంధించి అనుసరిస్తున్న నిబంధనలపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. "అక్కడ ఏదో తప్పు జరుగుతోంది" అని వ్యాఖ్యానిస్తూ, దీనిపై పూర్తి వివరణ ఇవ్వాలని హైకోర్టును ఆదేశించింది. ఈ కేసులో మద్రాస్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ప్రతివాదిగా చేర్చి నోటీసులు జారీ చేసింది. నటుడు విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీకి సంబంధించిన కరూర్ తొక్కిసలాట కేసు విచారణ సందర్భంగా జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. కరూర్ ఘటనపై మద్రాస్ హైకోర్టులోని రెండు వేర్వేరు బెంచ్‌లు పరస్పర విరుద్ధమైన తీర్పులు ఇవ్వడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనపై సీబీఐ విచారణను మధురై బెంచ్ తిరస్కరించగా, కేవలం రోడ్‌షోలకు మార్గదర్శకాలు కోరుతూ దాఖలైన పిటిషన్‌పై చెన్నై బెంచ్ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణకు ఆదేశించడాన్ని అనుచితమని గతంలోనే సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. విచారణ సందర్భంగా జస్టిస్ జేకే మహేశ్వరి మాట్లాడుతూ, "హైకోర్టులో ఏదో తప్పు జరుగుతోంది. మేం దీన్ని పరిశీలించాల్సి ఉంది" అని వ్యాఖ్యానించారు. తమిళనాడు ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ఎన్.కె. కౌల్ వాదనలు వినిపిస్తూ.. ఈ ఘటనపై తాము ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్‌పై స్టేను ఎత్తివేయాలని కోరారు. అయితే, ముందుగా హైకోర్టు పనితీరుకు సంబంధించిన అంశాన్ని తేలుస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. సెప్టెంబర్ 27న కరూర్‌లో జరిగిన ఈ తొక్కిసలాటలో 41 మంది మరణించగా, 60 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే.

## వరల్డ్ కప్ గెలిచిన భారత అంధుల మహిళల జట్టుకు
## పవన్ కల్యాణ్ ఘనసత్కారం

అమరావతి: ప్రపంచ కప్ గెలిచి దేశ కీర్తిని చాటిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో జట్టు సభ్యులు, శిక్షకులు, సహాయక సిబ్బందితో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారిణుల ప్రతిభను కొనియాడుతూ, వారిని ఘనంగా సత్కరించారు. విశ్వవిజేతలుగా నిలిచిన క్రీడాకారిణులకు అభినందనలు తెలిపిన పవన్ కల్యాణ్, ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ప్రతి క్రీడాకారిణికి పట్టుచీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీ వంటి బహుమతులు అందించి గౌరవించారు. అంధ క్రికెటర్లు సాధించిన ఈ విజయం దేశానికే గర్వకారణమని ప్రశంసించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరుతూ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్వయంగా విజ్ఞప్తి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, క్రీడాకారిణులు తెలిపిన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ఈ జట్టుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దీపిక కెప్టెన్‌గా ఉండటం, మరో క్రీడాకారిణి పాంగి కరుణకుమారి కూడా జట్టులో ఉండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన కెప్టెన్ దీపిక తన గ్రామమైన తంబలహట్టి తండాకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరగా, వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కరుణకుమారి విజ్ఞప్తులపై కూడా తక్షణమే స్పందించాలని సూచించారు.

## ఈ రోజు నా మనసును ఎంతగానో హత్తుకుంది

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగానికి భారీ ఊపునిస్తూ, ప్రముఖ టెక్నాలజీ సంస్థ కాగ్నిజెంట్ విశాఖపట్నంలో భారీ కార్యకలాపాలు ప్రారంభించనుంది. నగరంలో 20,000 సీట్ల సామర్థ్యంతో శాశ్వత క్యాంపస్‌కు భూమిపూజ చేయడంతో పాటు, తక్షణమే 1,000 సీట్లతో ఒక తాత్కాలిక టెక్ ఫిన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఈ పరిణామం రాష్ట్ర ప్రగతిలో ఒక కొత్త అధ్యాయమని ఆయన అభివర్ణించారు. తాజాగా దీనిపై ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. "ఈరోజు నాకు చాలా వ్యక్తిగతమైనది. గత 18 నెలలు అంత సులభంగా గడవలేదు... ప్రపంచ పెట్టుబడిదారులను ఒప్పించడం, నమ్మకాన్ని తిరిగి నిలబెట్టడం, ఇటుక ఇటుక పేర్చి ఆంధ్రప్రదేశ్ కథను మళ్లీ చెప్పడం వంటివి ఎంతో శ్రమతో కూడుకున్నవి. విశాఖలో 20,000 సీట్ల సామర్థ్యంతో కాగ్నిజెంట్ తన క్యాంపస్‌కు భూమిపూజ చేయడం, 1,000 సీట్ల తాత్కాలిక టెక్‌ఫిన్ కేంద్రాన్ని ప్రారంభించడంతో మనం ఒక కొత్త అధ్యాయంలోకి అడుగుపెడుతున్నాం. మన యువ రాష్ట్ర ప్రయాణంలో ఇది ఒక సరికొత్త అధ్యాయం, ఒక కీలకమైన మలుపు. ఇక్కడి నుంచి ఆంధ్రప్రదేశ్‌కు ఒకేఒక్క మార్గం ఉంది... అది అభివృద్ధి పథమే" అని లోకేశ్ ఉద్ఘాటించారు.

## మరోసారి ఢిల్లీ పర్యటనకు చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 18, 19 తేదీల్లో ఆయన హస్తినలో పర్యటించి, రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర ప్రభుత్వ పెద్దలతో చర్చలు జరపనున్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా సాగే ఈ పర్యటనకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. షెడ్యూల్ ప్రకారం, డిసెంబర్ 18వ తేదీ సాయంత్రం 6 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళతారు. అదే రోజు రాత్రి కేంద్రంలోని కొందరు కీలక నేతలు, ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక 19వ తేదీన రోజంతా ఆయన ఢిల్లీలోనే ఉంటారు. పార్లమెంట్ హౌస్‌లో పలువురు కేంద్ర మంత్రులతో వరుస భేటీలు జరపనున్నారు. ఈ సమావేశాల్లో ప్రధానంగా రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతులపై దృష్టి సారించనున్నారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి అందాల్సిన సహాయం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టత కోరనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన ద్వారా పలు పెండింగ్ అంశాలు కొలిక్కి వస్తాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

## విశాఖ నగరాలతో కాదు...
## ప్రపంచంతో పోటీ పడుతోంది

విశాఖపట్నం: విశాఖపట్నం ఇప్పుడు దేశంలోని ఇతర నగరాలతో కాకుండా ప్రపంచంతో పోటీ పడుతోందని, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు విశాఖను ఒక పవర్‌హౌస్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ విశాఖలో తన శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయడం చారిత్రక మైలురాయి అని ఆయన అభివర్ణించారు. శుక్రవారం నాడు విశాఖ మధురవాడలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేశ్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్న తీరును, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు.

విశాఖ ఐటీ రంగంలో చారిత్రక ఘట్టం

ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ సుమారు రూ.1500 కోట్ల పెట్టుబడితో విశాఖలో తన కార్యకలాపాలు ప్రారంభించడం ఒక కొత్త టెక్ యుగానికి నాంది అని లోకేశ్ అన్నారు. ఈ పెట్టుబడి ద్వారా తొలుత 8 వేల మందికి, భవిష్యత్తులో 25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఇప్పటికే వెయ్యి మందితో తాత్కాలిక క్యాంపస్‌ను కూడా ప్రారంభించామని, ఇది కేవలం ఒక కార్యక్రమం కాదని, కాగ్నిజెంట్‌కు, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మధ్య బలమైన భాగస్వామ్యానికి ఆరంభమని పేర్కొన్నారు. ఈ కేంద్రం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్ వంటి అత్యాధునిక సాంకేతికతలపై దృష్టి సారిస్తుందని, తద్వారా విశాఖ డిజిటల్ ఎకోసిస్టమ్ మరింత బలోపేతం అవుతుందని వివరించారు. ఈ క్యాంపస్‌లోని ప్రతి సీటు కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, మన యువత కలలకు, భవిష్యత్తుకు వేదిక అని అన్నారు.

యువతకు పిలుపు.. చంద్రబాబు, మోదీ స్ఫూర్తి

కాగ్నిజెంట్‌లో పనిచేసే ఉద్యోగులంతా విశాఖకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని 25 ఏళ్ల యువకుల్లా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, వారి నుంచి యువత స్ఫూర్తి పొందాలని సూచించారు. రాష్ట్రంలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు సృష్టించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి ఆంధ్రప్రదేశ్, విశాఖ, తెలుగు ప్రజలు గర్వపడేలా చేద్దామని అన్నారు.

## రష్యా-ఉక్రెయిన్ తీరు మూడో ప్రపంచ
## యుద్ధానికి దారి తీయొచ్చు: ట్రంప్ హెచ్చరిక

ఢిల్లీ: రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న వివాదం 'మూడవ ప్రపంచ యుద్ధం'గా పరిణామం చెందే ప్రమాదం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. వైట్ హౌస్ వద్ద విలేకరులతో ఆయన మాట్లాడుతూ, గత నెలలోనే 25,000 మంది ప్రజలు, సైనికులు ఈ యుద్ధంలో మరణించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న రక్తపాతం పట్ల ఆయన తీవ్ర నిరాశను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యుద్ధం, హత్యలు ఆగిపోవాలని తాను కోరుకుంటున్నానని ఆయన అన్నారు. లేదంటే మూడవ ప్రపంచ యుద్ధానికి దారి తీస్తుందని అన్నారు. ఇదే విషయాన్ని ఇదివరకు కూడా తాను చెప్పానని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఇదే విధంగా వ్యవహరిస్తున్నారని, కానీ మూడవ ప్రపంచ యుద్ధం వస్తే అంతా ముగిసిపోతుందని అన్నారు. అందుకే అలా జరగకూడదని తాను కోరుకుంటున్నానని ఆయన స్పష్టం చేశారు. నాలుగు సంవత్సరాలుగా రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం జరుగుతోందని, ఈ యుద్ధాన్ని ముగించడానికి అమెరికా ప్రాథమిక మధ్యవర్తిగా వ్యవహరిస్తోందని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ తెలిపారు. మాస్కో, కీవ్ వైఖరుల పట్ల ట్రంప్ నిరాశగా ఉన్నారని, కేవలం సమావేశాలతోనే సరిపుచ్చడం ఆయనకు ఇష్టం లేదని ఆమె అన్నారు. సమావేశాల ద్వారా ఫలితం రాకపోవడం పట్ల ట్రంప్ అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ యుద్ధం విషయంలో ట్రంప్ రెండు దేశాల తీరుపై నిరాశగా ఉన్నారని లివిట్ వెల్లడించారు.

## చైనా నిపుణులకు వేగంగా బిజినెస్ వీసాలు..
## నిబంధనలు సడలించిన భారత్

ఢిల్లీ: చైనాకు చెందిన వృత్తి నిపుణులకు బిజినెస్ వీసాలను వేగంగా జారీ చేసేందుకు భారత ప్రభుత్వం నిబంధనలను సడలించినట్లు తెలుస్తోంది. ఇరు దేశాల మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసే దిశగా ఇది ఒక కీలక ముందడుగుగా భావిస్తున్నారు. సంబంధిత అధికారులను ఉటంకిస్తూ ప్రముఖ వార్తా సంస్థ 'రాయిటర్స్' ఈ మేరకు ఒక కథనాన్ని ప్రచురించింది. ఈ కొత్త సడలింపుల వల్ల వీసా జారీలో అనవసర జాప్యం తగ్గిపోతుందని, వ్యాపార సంస్థలకు నిపుణుల కొరత ఏర్పడకుండా ఉంటుందని అధికారులు వెల్లడించినట్లు రాయిటర్స్ పేర్కొంది. వీసా ఆమోద ప్రక్రియను నాలుగు వారాలలోపే పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నారని, గతంలో ఉన్న కొన్ని పరిశీలన స్థాయిలను కూడా తొలగించారని వారు వివరించారు. ఈ ఏడాది ఆగస్టులో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సమావేశమైన విషయం తెలిసిందే. సరిహద్దు వివాదాలను పక్కనపెట్టి, ప్రపంచ శాంతి కోసం అన్ని రంగాల్లో కలిసి పనిచేయాలని ఆ భేటీలో ఇరు నేతలు నిర్ణయించుకున్నారు. ఈ సమావేశం తర్వాతే తాజా పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. 2020లో గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణల అనంతరం చైనా పౌరులకు ఇచ్చే వీసాలపై భారత్ కఠిన ఆంక్షలు విధించింది. ముఖ్యంగా బిజినెస్ వీసాల పరిశీలనను చాలా కఠినతరం చేసింది. తాజా నిర్ణయంతో వీసాలు పొందడంలో ఎదురవుతున్న ఇబ్బందులు తొలగిపోయాయని అధికారులు చెప్పినట్లు తెలుస్తోంది.

## కర్ణాటకలో సీఎం మార్పు ఊహాగానాల వేళ
## ఆసక్తికర పరిణామం.. డీకేఎస్ డిన్నర్ మీట్?

కర్ణాటక: కర్ణాటకలో సీఎం మార్పు ప్రచారం జరుగుతున్న వేళ గురువారం ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పలువురు ఎమ్మెల్యేలతో కలిసి డిన్నర్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు.. మొత్తం 30 మంది ఈ సమావేశంలో పాల్గొన్నట్లు సమాచారం. పార్టీ నేత ప్రవీణ్ కు చెందిన ఫామ్ హౌస్ లో జరిగిన ఈ విందు భేటీలో బీజేపీ నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యేలు ఎస్‌టీ సోమశేఖర్, శివరామ్ హెబ్బర్ కూడా పాల్గొన్నట్లు తెలుస్తోంది. కాగా, అంతకుముందు రోజు సీఎం సిద్ధరామయ్య కూడా పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులతో డిన్నర్ చేయడం గమనార్హం. వారికి బెళగావి నార్త్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఆతిథ్యం ఇచ్చారు. ముఖ్యమంత్రి పదవి మార్పునకు సంబంధించి హైకమాండ్ సూచనల మేరకు ఇటీవల సీఎం సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ లో భేటీ అయి చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఈ సమావేశాల్లో పార్టీ పనితీరు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయతీరాలకు చేర్చడంపై చర్చించుకున్నట్లు ఇరువురు నేతలు మీడియాకు వెల్లడించారు. ఈ క్రమంలోనే తాజాగా రాష్ట్రంలో విందు రాజకీయాలు సంచలనంగా మారాయి. అయితే, ఇవన్నీ సాధారణ కార్యక్రమాలేనని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. "ఎమ్మెల్యే ఇంట్లో జరిగిన విందులో పాల్గొన్నాం. అదొక స్నేహపూర్వక సమావేశం" అని డీకే చెప్పారు.

## రైతులకు అండగా నిలుస్తున్న టెక్కీ..

అమరావతి: పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మరడాన శంకరరావును రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేకంగా అభినందించారు. శంకరరావుకు స్వయంగా ఫోన్ చేసి మాట్లాడిన మంత్రి, ఆయన రైతులకు అందిస్తున్న సేవలను కొనియాడారు. కష్టకాలంలో అన్నదాతలకు అండగా నిలవడం అభినందనీయమని ప్రశంసించారు. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న శంకరరావు, తన స్వగ్రామమైన వీరఘట్టం మండలం కడకెల్లలోని రైతులు పడుతున్న ఇబ్బందులను 2019లో గమనించారు. ధాన్యం అమ్ముకోవడంలో రైతు భరోసా కేంద్రాల్లో ఎదురవుతున్న సమస్యలను ఆయన అధ్యయనం చేశారు. సకాలంలో గోనె సంచులు దొరకకపోవడం, వాహనాలు రాకపోవడం, కొనుగోళ్లలో జాప్యం వంటి కారణాలతో రైతులు దళారులను ఆశ్రయిస్తూ నష్టపోవడాన్ని చూశారు. ఈ క్రమంలో రైతులకు అండగా నిలవాలని నిర్ణయించుకున్న శంకరరావు, తన సొంత డబ్బులతో వారికి గోనె సంచులు అందించడం, ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి వాహనాలను ఏర్పాటు చేయడం వంటివి చేస్తున్నారు. అలాగే అవసరమైన రైతులకు సుమారు లక్ష రూపాయల వరకు వడ్డీ లేని పెట్టుబడి సాయం కూడా అందిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ధాన్యం డబ్బులు అందిన తర్వాత రైతులు ఆ మొత్తాన్ని తిరిగి శంకరరావుకు చెల్లిస్తున్నారు. రైతుల పట్ల శంకరరావు చూపిస్తున్న చొరవ, అందిస్తున్న సేవలను తెలుసుకున్న మంత్రి నాదెండ్ల మనోహర్ ఆయనను అభినందించారు. మంత్రి ప్రశంసకు శంకరరావు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల కారణంగా రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీల మేర కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయాయని పేర్కొంది. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపింది. శుక్రవారం, శనివారం శీతల, అతి శీతల పవనాలు వీచే అవకాశం ఉన్నందున ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ శాఖ అధికారి శ్రావణి తెలిపారు. రానున్న రోజుల్లో పొగమంచు పెరిగే అవకాశం ఉందని అన్నారు. శీతల గాలులు, పొగమంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఘాట్ రోడ్డు లో ఘోర ప్రమాదం..



చిత్తూరు జిల్లాకు చెందిన కొంతమంది భక్తులు ఒక ప్రైవేటు ట్రావెల్స్ బస్సు నందు భద్రాచలం దర్శనానికి వచ్చి రామున్ని దర్శించుకుని అనంతరం అన్నవరం వెళ్తున్న క్రమంలో ఉదయం తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో చింతూరు మరియు ఘాట్ రోడ్డు మారేడుమిల్లి సమీపంలో పై రోడ్డు నుండి కింద రోడ్డుకి బస్సు బోల్తా పడింది ఈ దుర్ఘటనలో బస్సులో 35 మంది ప్రయాణికులు ప్రయాణిస్తుండగా అందులో 9 మంది అక్కడికక్కడే మృతి చెందారు సుమారు 15 మంది వరకు గాయాల పాలయ్యారు ఈ విషయం కొద్దిగా ఆలస్యంగా వెలుగు చూడడంతో తెల్లవారినాక పోలీస్ శాఖ అదేవిధంగా ప్రమాణశాఖ అధికారులు అప్రమత్తమై






ఘటన స్థలం చేరుకొని క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు అదేవిధంగా మృతి చెందిన వారిని కూడా ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో గాయపడిన వారిని డిప్యూటీ డిఎంహెచ్ఓ పుల్లయ్య, ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ కోటిరెడ్డి పర్యవేక్షణలో క్షతగాత్రులకు వైద్యం చేశారు

సహాయ కార్యక్రమాల్లో కలెక్టర్

ఘటన జరిగిన వెంటనే విషయం తెలుసుకున్న అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ హుటాహుటిన ఘటన స్థలాన్ని చేరుకొని ప్రమాదంలో మరణించిన వారిని అదేవిధంగా గాయపడ్డ వారిని చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించే విషయంలో ముందుండి నడిపించారు. ప్రమాదంలో అక్కడికక్కడే 9 మంది మరణించగా ఇంకో వ్యక్తి వైద్యం చేస్తుండగా మృతి చెందాడు మృతుల్లో 5గురు మహిళలు, 5గురు వ్యక్తులు ఉన్నారు. వీరంతా కర్ణాటక మరియు చిత్తూరు జిల్లాకు చెందిన వీరు విహారయాత్ర నిమిత్తం వచ్చారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 37 మంది ఉండగా అందులో బెంగళూరుకి చెందిన వారు 12 మంది చిత్తూరు జిల్లాకు చెందినవారు 25 మంది ఉన్నారు.



మృతుల వివరాలు:

ప్రమాదంలో చనిపోయిన వారిలో ఎస్వి నాగేశ్వరరావు, శైలజ, రాణి, సునంద, శ్యామల, శ్రీకళ, శివశంకర్, మధు, ఉమా రెడ్డి, కృష్ణ కుమారులు ఉన్నారు

రాష్ట్రపతి, ప్రధాని సంతాపం

అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50వేలు ఎక్స్ గ్రేషియాను ప్రధాని మోదీ ప్రకటించారు.

సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు లోయలో పడి యాత్రికులు మృతి చెందడం బాధాకరమన్నారు. గాయపడినవారిని చింతూరు ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు ఆయనకు తెలిపారు. ఉన్నతాధికారులు తక్షణమే ఘటనాస్థలికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో బాధితులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు.

బస్సు ప్రమాద ఘటన చాలా విచారకరం: పవన్ కళ్యాణ్

బస్సు ప్రమాదంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు శతకాత్రులకు మెరుగైన వైద్యశాల అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి లోకేశ్

రోడ్డు ప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బస్సు లోయలో పడి యాత్రికులు దుర్మరణం చెందడం బాధాకరమన్నారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

ఘటనా స్థలంలో దగ్గరుండి సహాయ కార్యక్రమాలు పర్యవేక్షించిన హోంమంత్రి:

రాష్ట్ర రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ప్రమాద ఘటన తెలిసిన వెంటనే హుటాహుటిన ఘటనాసాలను చేరుకొని క్షతగాత్రులను పరామర్శించి వారికి మెరుగైన వైద్యశాల అందించే వరకు చింతూరు ఏరియా ఆసుపత్రి నందు ఆమె ఉండి అన్ని పర్యవేక్షించారు.

## గీతంలో 'రక్షణ సాంకేతికతలో పురోగతి'పై చర్చాగోష్ఠి

### ఈనెల 18-19 తేదీలలో నిర్వహణ

### ముఖ్య అతిథిగా ఐఐటీహెచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్

పటాన్చెరు నేటి శుభోదయం ప్రతినిధి: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈనెల 18-19 తేదీలలో అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతికతలో పురోగతి అనే అంశంపై రెండు రోజుల జాతీయ చర్చాగోష్ఠిని నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని కార్యక్రమ నిర్వాహకురాలు (కన్వీనర్) ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతిక పరిజ్ఞానాలలో ఉద్భవిస్తున్న ధోరణులు, ఆవిష్కణలు, సహకార అవకాశాలను చర్చించడానికి నిపుణులు, పరిశోధకులు, విద్యావేత్తలను ఒకచోట చేర్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రొఫెసర్ ప్రీతి వివరించారు. ఐఐటీ హైదరాబాదులోని డీఆర్ డీవో-పరిశ్రమ-విద్యా సంస్థ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (డీఐఏ సీవోఈ) డైరెక్టర్ డాక్టర్ జి. రామగురు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలియజేశారు. ఈ సెమినార్ ప్రారంభోత్సవంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి. రామశాస్త్రి తదితరులు పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు. ఈ సెమినార్ ను ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ. అక్తర్ ఖాన్ సమన్వయం చేస్తారని కన్వీనర్ తెలిపారు.

## అంతారంలో ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా ఎందుకు..

### గెలిచిన వార్డు సభ్యులకు ఇవ్వని నియామకపత్రాలు

### ఎన్నికల అధికారిపై చర్యలకు డిమాండ్

### జిల్లా కలెక్టర్, తాండూరు సబ్ కలెక్టర్‌కు వార్డుల సభ్యుల ఫిర్యాదు



నేటి శుభోదయ వికారాబాద్ 12 డిసెంబర్ : వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అంతారం గ్రామంలో ఉపసర్పంచు ఎన్నిక చేయలేదు ఇందులో కాంగ్రెస్ నేతల ఒత్తిడి కనిపిస్తుంది. . ఎన్నికల్లో గెలిచిన వార్డు సభ్యులకు గెలుపు నియామకపత్రాలు అందకపోవడం వివాదాస్పదంగా మారింది. ఎన్నికల అధికారి ఒత్తిళ్లకు తలొగ్గి పనిచేశారని వార్డు సభ్యులు ఆరోపించారు. శుక్రవారం తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. తాండూరు మండలం అంతారం గ్రామంలో గురువారం ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో ఎన్నికల అధికారిగా డి.రవికుమార్ విధుల్లో ఉన్నారు. ఓటింగ్ కౌంటింగ్ తరువాత కాంగ్రెస్ మద్దతుతో జంగని లక్ష్మీ విజయం సాధించారు. వార్డు సభ్యులుగా బీఆర్ఎస్ మద్దతుదారులు 7 మంది సుందరి నాగమణి, దౌల్తాబాద్ అనిత, విజయేందర్, ప్రవీణ్ కుమార్, వడ్డె రవి, బీజే గోరేమ్మ, శేరి విజయేందర్ రెడ్డిలు గెలిచారు. ఎన్నికల తరువాత ఉపసర్పంచ్‌ను ఎన్నుకోవాల్సి ఉండగా ఎన్నికల అధికారి డి.రవీందర్ ఎన్నిక నిర్వహించలేదని వార్డు సభ్యులు ఆరోపించారు. బీఆర్ఎస్ తరుపున బీజే గోరేమ్మను ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల అధికారి ఇష్టారాజ్యంగా విధులు నిర్వహించారని అన్నారు. పైగా గెలిచిన వార్డు సభ్యులకు నియామకపత్రాలు కూడా అందించలేదని తెలిపారు. అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి పనిచేశారని ఆరోపించారు. ఎన్నికల అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు.

## వికారాబాద్ జిల్లా 108 అత్యవసర సేవలు, 102 అమ్మఒడి సేవలు మరియు 1962 పశు సంచార వాహన సేవల జిల్లా అధికారిగా షేక్ జాన్ షాహిద్ భాద్యతలు స్వీకరించారు




నేటి శుభోదయ వికారాబాద్ 12 డిసెంబర్: వికారాబాద్ జిల్లా 108 అత్యవసర సేవలు, 102 అమ్మఒడి సేవలు మరియు 1962 పశు సంచార వాహన సేవల జిల్లా అధికారిగా షేక్ జాన్ షాహిద్ భాద్యతలు స్వీకరించారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా చెప్పట్టిన ఈ పథకాలను ప్రజలకు మరింత చేరువగా తీసుకెళందుకు కృషిచేస్తానని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సేవలందించటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో 17 అత్యవసర 108 అంబులెన్సు సేవలు, 8 అమ్మఒడి సేవలు 102 వాహన సేవలు మరియు 4 పశు సంచార వాహన సేవలు నిరంతరం ప్రజలకూ సేవలు అందిస్తేన్నాయని తెలిపారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మరియు ఆశ వర్కర్లు ఈ సేవలను ప్రజలకు చేరువలో తీసుకెళ్లాటం లొ ప్రధాన పాత్ర పోషించి, మాత శిసు మరణాలను తగ్గిచేందుకు కృషిచేయాలనీ కోరారు. అత్యవసర పరిస్థితి ఎక్కడ జరిగిన కానీ అప్రమత్తంగా ఉండాలని, వెంటనే స్పందించాలాని 108, 102 మరియు 1962 సిబ్బందికి తెలిపారు.

## రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా (ఎన్ సీ సి) ఎలక్షన్ కోడ్ అమల్లో ఉంటుంది



నేటి శుభోదయ వికారాబాద్ 12 డిసెంబర్ : కనుక ఎవరు కూడా బైక్ ర్యాలీలు డీజే, పాటలతో ర్యాలీలు, సభలు చేయకూడదని విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ మండల్ ఆయా గ్రామాల అభ్యర్థులకు వికారాబాద్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్ ఎలక్షన్ నిబంధనకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఎన్నికల నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా ఎన్నికలు జరుపుకోవాలని కోరారు.. ఎవరైనా ఎన్నికల నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు

## ఢిల్లీలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంట్లో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రితో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్





న్యూఢిల్లీ, నంద్యాల, నేటి శుభోదయ ::: ఢిల్లీలోని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి నివాసంలో శుక్రవారం ఉదయం బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ జరిగింది.



ఈ సమావేశంకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు, యూనియన్ రాష్ట్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర టీడీపీ, ఇతర పార్టీల పార్లమెంట్ సభ్యులు పి.సి. గడ్డిగౌడర్, విశ్వేశ్వర హెగ్డే కాగేరి, ఆదిత్య ప్రసాద్, ఉజ్జ్వల్ దేవరావ్ నికమ్, దార్జీ షేరింగ్ లెప్చా, వినోద్‌భాయ్ చావ్డాలతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి బ్రేక్‌ఫాస్ట్ ఇంటరాక్షన్ నిర్వహించారు. కేంద్ర మంత్రులు, సహచర పార్లమెంట్ సభ్యులతో నా ఆహ్వానం మేరకు నా ఇంట్లో బ్రేక్ ఫాస్ట్ ఇంటరాక్షన్ నిర్వహించే అవకాశం రావడం నా భాగ్యంగా భావిస్తున్నానని, నా ఆహ్వానం స్వీకరించి బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌కి విచ్చేసిన కేంద్ర మంత్రులు, తోటి పార్లమెంట్ సభ్యులకు, ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి- భీమ్ భరత్ గారు

నేటి శుభోదయ వికారాబాద్ 12 డిసెంబర్ : చేవెళ్ళ నియోజకవర్గం : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నేడు నవాబ్ పెట్ మండలం యావపూర్ , ఎత్బార్పల్లి , మమ్మదాన్ పల్లీ , నవాబ్ పెట్ మండల కేంద్రం, ఎల్లకొండ గ్రామలలో విస్తృతంగా పర్యటించి, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు
మంగలి శివనీల లక్ష్మణ్ వారి ఉంగరం గుర్తు పై
మీనేపల్లి శివ ప్రసాద్ వారి కత్తెర గుర్తుపై
ఎన్కేపల్లి మల్లేష్ వారి ఉంగరం గుర్తు పై
గాజులగూడెం నరసింహ రెడ్డి వారి ఉంగరం గుర్తు పై
కావాలి కొండయ్య యాదవ్ వారి ఉంగరం గుర్తు
పై ఓటు వేసి, గెలిపించాలని కోరిన భీమ్ భరత్ గారు



ఈ సందర్భంగా భీమ్ భరత్ గారు మాట్లాడుతూ... పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ గ్రామాలలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి



గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని, సకాలంలో వారికి బిల్లులు వారి అకౌంట్ లలో పడుతున్నాయని, ఏప్రిల్ లో రెండో విడత ఇండ్లకు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని, తద్వారా గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయన్నారు, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటున అందించాలని ఆయా గ్రామాల ప్రజలను కోరారు. అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని, 10 లక్షల ఆరోగ్యశ్రీ, 500 కే సిలిండర్, రెండు లక్షల రుణమాఫీ చేశామని, దేశంలో ఎక్కడ లేని విధంగా రేషన్ పై సన్నబియ్యాన్ని ఇస్తున్నామని తెలిపారు. నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని ఆశీర్వదించాలని, గ్రామాల అభివృద్ధి అభివృద్ధిలో మీరు సైతం భాగస్వాములై, కాంగ్రెస్ అభ్యర్థులను



ఆశీర్వదించి, గెలిపించాలని గ్రామస్తులను కోరిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ గారు.. వీరితో



పాటుగా పాల్గొన్న నవాబు పేట మండలం అధ్యక్షులు వెంకటయ్య గారు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి గారు, ఏ బ్లాక్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి గారు, మండల నాయకులు గ్రామ నాయకులు తదితర నాయకులు , భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.....

## మారేడు మిల్లి ఘాట్ రోడ్ లో బస్సు బోల్తా. 9 మంది మృతి

### 20 మంది గాయాలు
### ఐదుగురు పురుషులు.
### నలుగురు స్త్రీలు
### అందరూ చిత్తూరు వాసులే
### స్త్రీలు సహాయక చర్యల్లో
### చింతూరు ఐ టి డి ఏ పి ఓ

హైదరాబాద్, నేటి శుభోదయ ::: చింతూరు మండలం మారేడుమిల్లి ఘాట్ రోడ్ లో బోల్తా పడి ప్రమాదం జరిగింది. రోడ్డు ప్రమాదంలో 9 మంది అక్కడికక్కడ మృతి చెందారు. 20 మందికి గాయాలయ్యాయి. చిత్తూరు జిల్లాకు చెందిన శ్రీవిగ్నేశ్వర ట్రావెల్స్( ఏపీ 39 యు 65 43 ) అనే బస్సులో చిత్తూరుకు చెందిన 3చిత్తూరుకు చెందిన 36 మంది యాత్రికులతో ఆరవ తేదీన పుణ్యక్షేత్రాలకు చిత్తూరు నుండి కోటప్పకొండ





మీదుగా యాత్ర మొదలైంది. వివిధ పుణ్యక్షేత్రాలను సందర్శించుకొని గురువారం రాత్రి అరకులోయ నుండి భద్రాచలం వచ్చేందుకు మారేడుమిల్లి ఘాట్ రోడ్లో వస్తూ ఉండగా శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటల పదిహేను నిమిషాలకు ప్రమాదవశాత్తు తులసిపాక గ్రామానికి 8 కిలోమీటర్ల దూరంలోని దుర్గమ్మ గుడికి సమీపంలో చైనా వాల్



దగ్గర మూలం మలుపు వద్ద బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో మొత్తం ఐదుగురు పురుషులు4గురు మహిళలు మొత్తం 9 మంది అక్కడకు అక్కడే మృతి చెందారు. ప్రమాదంలోమృతి చెందిన వారు












చిత్తూరు, బెంగళూరుకి చెందినవారు ఉన్నారు. అరకులోయ నుండి భద్రాచలం రామాలయం దర్శనానికి వస్తూ 9 మంది కానరాని లోకాలకు వెళ్లిపోయారు. ఈ ఘటనలో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఏడుగురికి స్వల్ప గాయాలయ్యాయి. గాయాలైన వారిని 108 వాహనాల ద్వారా చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంగతి తెలుసుకున్న చింతూరు ఐటిడి ఎ పిఓ శుభం నొక్వాల్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు సత్వర సహాయక చర్యలను పర్యవేక్షించారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ పుల్లయ్య, చింతూరు సిహెచ్ సి డాక్టర్ కోటిరెడ్డి పర్యవేక్షణలో వైద్యులు ప్రథమ చికిత్సలు అందించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 37 మంది మొత్తం ప్రయాణిస్తున్నారు. బెంగళూరుకు చెందినవారు 12 మంది ఉండగా, చిత్తూరుకి చెందినవారు 25 మంది ఉన్నారు. 37 మందిలో ఇద్దరు డ్రైవర్లతో పాటు వంట మనుషులు ఉన్నారు. చెందినవారు 1.ఎస్వి నాగేశ్వరరావు, 2.శివశంకర్, 3.మధు, 4.ఉమా రెడ్డి,5.కృష్ణ కుమార్ కాగా మహిళలు6. శైలజా రాణి.7, శ్యామల,8 సునంద,9. శ్రీకళ, మృతుల్లో ఉన్నారు. మృతదేహాలను చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి చింతూరులో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితులను పరామర్శించి కన్నీటి పర్యంతమయ్యారు. వారిని ఓదార్చారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ హుటాహుటిన చింతూరు చేరుకొని ప్రమాదం జరిగిన వివరాలు తెలుసుకొని బాధితులకు అందుతున్న సేవలను అడిగిఆదేశించారు తెలుసుకున్నారు. మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.


## రేఖపల్లి గ్రామస్తుల కళ కొద్దిరోజుల్లో...

### తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు!జంగాల మల్లీకార్జున రావు!...
### యూత్ నాయకులు వీర్ల శ్రీనివాసరావు!...
### చీరపు తాత బాబు రెడ్డి...



వి.ఆర్.పురం,డిసెంబర్12(నేటి శుభోదయ ప్రతినిధి): రేఖపల్లి గ్రామస్తుల కళ కొద్దిరోజుల్లో నెరవేరబోతుందని, గ్రామాన్నిమొత్తం ఒకయూనిట్ గా తీసుకోవాలని, ఆదిశగా పోలవరం నిర్వాసితుల, సర్వేకోసం అధికారులుచర్యలు చేపట్టాలని,రాష్ట్రం కోసం సర్వం త్యాగం చేశాం, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం,సర్వే చేయాలని, స్థానిక నేతలు మాజీ మండలతెలుగుదేశంపార్టీ,అధ్యక్షులు జంగాల మల్లీకార్జున రావు,నేతృత్వంలో వీర్ల శ్రీనివాసరావు,చీరపు తాత బాబు రెడ్డి,పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడుని, కలిసి సమస్యలు వివరించామని,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంగాల మల్లీకార్జున రావు,యూత్ నాయకులు వీర్ల శ్రీనివాసరావు, చీరపు తాత బాబు రెడ్డి,వివరించారు. గురువారం. గురువారం, విజయవాడ,మంత్రి చాంబర్ లో కలిసి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.వివరాల్లోకి వెళితే!రేఖపల్లి గ్రామాన్ని, సర్వే చేయాలని, వరదలు గ్రామాన్ని తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్నాయని,ప్రతీ సంత్సరం ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పామన్నారు.సుమారు 5 నెలలు వ్యవసాయ పనులు లేక వ్యవసాయ కూలీలు పూట గడవని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారని,వ్యవసాయ పనులు చేసేందుకు వ్యవసాయ భూములు నీతమునిగి ఉండటంతో వ్యవసాయ పనులు చేసేందుకు రైతులు వెనకాడుతున్నామని,దీనికి ప్రధాన కారణం భూములు నీట మునిగి ఉండటమేనని,వివరించి చెప్పామని తెలిపారు.రైతులకు భూములుసహాకరించక, కూలి పనులు లేక వ్యవసాయ కూలీలు అర్ధాకలితో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారని,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఈప్రాంతం మొత్తం 2022లో స్వయంగా చూశారని,వివరించామన్నారు. వీలైనత్వరలోనే సర్వేచేయించి మీకుఅన్నీ విధాలుగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని వివరించారు.మీకోసం ప్రత్యేక అధికారిని





నియమించి,త్వరితగతిన సమస్యలకు పరిస్కారం చేస్తామని హామీ ఇచ్చారని,తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,జల వనరుల శాఖ మంత్రి,నిమ్మల రామా నాయుడు, నికలిసిన పూరిగా సమస్య వివరించామని చెప్పామన్నారు.స్పందిన జల వనరులశాఖమంత్రి, ప్రత్యేక అధికారిని నియమించి పూర్తి వివరాలు తెలుసుకొని మీ సమస్యలు పరిష్కరిస్తానని,హామీ ఇచ్చారని వివరించారు. వారిలో, తెలుగుదేశం పార్టీ, మాజీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు, జంగాల మల్లీకార్జున రావు,ముత్యాల అప్పన్న బాబు, సి.పి.ఎం నాయకులు చీరపు తాతబాబు రెడ్డి, వై.సి.పి, నాయకులు,జనసైనికులు చింతకాయల భవాని శంకర్, చిక్క సాయి తేజ, బిక్కిని త్రిమూర్తులు, కుమ్మల్ల రమేష్, పట్టేలా తేజ, మరియు రేఖపల్లి గ్రామస్తులు తలగాని రామచంద్రం, కొట్టి ముత్యాలరావు, శివగిరి రాజు, బాగుల రాజు,బాగుల బాలు, ముత్యాల పులి రాజు, ముత్యాలశ్రీనివాసు,ముత్యాలసత్యనారాయణ,వీర్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొనడం జరిగినది.

## వికారాబాద్ జిల్లాలో మొదటి విడతగా జరిగిన పోలింగ్ ప్రశాంతం



నేటి శుభోదయ వికారాబాద్ 12 డిసెంబర్ : ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వికారాబాద్ జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) స్నేహమేర్రా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసి మొదటి విడత పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూసినందుకు మొదటి విడత ఎన్నికలు జరిగిన ఆయా గ్రామాల ప్రజలు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు, క్రిటికల్ గా ఉన్న గ్రామాలు సైతం ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూసిన పోలీసులకు యువత ధన్యవాదాలు తెలిపారు.. మొదటి విడత ఎన్నికలు ప్రశాంతం

## వాహనం ఢీకొట్టడంతో విరిగిన విద్యుత్ స్తంభం




గోకవరం-నేటి శుభోదయ.: గోకవరం నుడి రంప ఎర్రం పాలెం వెళ్లే రోడ్డులో ఎర్రంపాలెం సమీపంలో గత రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో రోడ్డు ప్రక్కనే ఉన్న విద్యుత్ స్తంభం విరిగిపోయింది. నిన్న ఉదయం నుండి ఇప్పటివరకు వైర్లు ఆధారంగా స్థంభం వేలాడుతూ ఉంది ఏ క్షణాన్నైనా వైర్లు తెగిపోయి రోడ్డుపై వెళ్లే వాహనదారులపై పడే ప్రమాదం ఉంది దీనిపైన వెంటనే విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది స్పందించి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని రంప ఎర్రంపాలెం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మద్యం మత్తు.. బర్త్ డే పార్టీ.. మొయినాబాద్ (ద ప్రెండెంట్ ఫామ్ హౌస్పై) రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులు దాడులు

### పోలీసుల అదుపులో దువ్వాడ శ్రీనివాస్ మాధురి... బర్త్డే పార్టీలో మద్యం బాటిళ్లు స్వాధీనం....






నేటి శుభోదయ ప్రతినిధి 12 డిసెంబర్: అనుమతి లేకుండా మద్యం సేవించి బర్త్ డే పార్టీ నిర్వహించుకున్న దువ్వాడ శ్రీనివాస్ భార్య మాధురి పుట్టినరోజు సందర్భంగా గురువారం రాత్రి ఫామ్ హౌస్ లో వైసిపి నాయకులతో పార్టీ నిర్వహించారు... దువ్వాడ శ్రీనివాస్ ఆయన ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో శాసన మండలి సభ్యుడిగా పనిచేస్తున్నారు. ఆయన( వై ఎస్ ర్ )పార్టీకి చెందినవారు. శ్రీనివాస్ వివాహం చేసుకున్నాడు, 2024లో తన కుటుంబాన్ని విడిచిపెట్టి దువ్వాడ మాధురితో డిసెంబర్ 12వ తేదీన మాధురి బర్త్డే వేడుకలను ఘనంగా చేయాలని ఆమోది బుక్ చేసుకుని వచ్చారు. ఈ బర్త్డే పార్టీలో మద్యం బాటిళ్లు ఒక్క వంటి ఇతరత్రా ఇతర ధర సంబంధించిన మత్తు పదార్థాలు కూడా ఉన్నాయని సమాచారం... పోలీసులు, ఎస్ఓటీ పోలీసులు సంయుక్తంగా బర్త్డే జరుపుకొంటున్న ఫామ్ హౌస్పై దాడులు నిర్వహించి.. పార్టీని భగ్నం చేశారు. వారి నుంచి భారీగా మద్యం స్వాధీనం చేసుకున్నారు.స్థానిక పోలీసులకు, ఎస్ఓటీ పోలీసులకు అందిన పక్కా సమాచారంతో ఫామ్ హౌస్పై సంయుక్తంగా దాడి చేసి బర్త్ డే పార్టీని భగ్నం చేశారు.

## వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట మండలం యువాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా శివనీల లక్ష్మణ్‌కు భారీ ప్రజా బలం






నేటి శుభోదయ వికారాబాద్ 12 డిసెంబర్: నవాబ్‌పేట మండలం యువాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శివనీల లక్ష్మణ్ గారు గ్రామ ప్రజలలో విశేష ఆదరణ పొందుతున్నారు. కలసివచ్చే అంశాలు గ్రామ ప్రజల నుండి విశేష మద్దతు యువతలో మంచి పేరు, విశ్వాసం రాజకీయ పార్టీల ప్రతినిధులతో పరిచయాలు అన్ని వర్గాల సమస్యలు తెలుసుకుని పరిష్కార చర్యలు ప్రజలతో నిత్యం ఇంటింటికీ చేరి సమస్యలపై స్పందన ప్రజలతో కలిసిమెలిసి వ్యవహరించే నేతగా గుర్తింపు గ్రామ ప్రజల మాటల్లో: "అతని నేతృత్వం గ్రామానికి ఉపయోగపడుతుంది, అభివృద్ధికి దోహదపడుతుంది. ఈసారి విజయం ఖాయం" అనే నమ్మకం ప్రజల్లో గట్టిగా ఉంది మరియు పేద ప్రజలకు ఎప్పుడూ అందింటులో వుంటారు

## తాగునీరు సమస్య లేకుండా మంచినీరు అందిస్తాం



కేశంపేట ప్రతినిధి నేటి శుభోదయ: ఎవరైనా పదవి రాగానే ఇక ఏముంది చూద్దాం ముందు మన పనులను పూర్తి చేసుకుందాం అనుకుంటారు కానీ,ఇక్కడ మాత్రం కొంచెం కొత్తగా చేస్తూన్నారు బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి సర్పంచ్ పాలకవర్గం... కేశంపేట మండలం పోమాల్ పల్లి గ్రామంలో ఎన్నికలు నిన్న ముగిశాయో లేదో అప్పుడే గ్రామంలో పనులలో చురుకుగా పాల్గొంటున్నారు.శుక్రవారం పోమాల్ పల్లి గ్రామ పంచాయతిలో 1వార్డులో వాటర్ లికేజిని సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి తన వార్డు సభ్యులతో కలసి మంచినీటి పైపులైను లీకేజీ పనులను గ్రామ సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి వార్డు సభ్యులతో కలసి పరిశీలించారు.దగ్గర ఉండి పైపు లైను పనులు చేయిస్తున్నారు.పనులు పూర్తిచేసి ప్రజలకు తాగునీరు సమస్య లేకుండా మంచినీరు అందిస్తామన్నారు.సర్పంచ్ వెంట వార్డు సభ్యులు అనిత కృష్ణయ్య,నిదురం జంగయ్య,రోషయ్య వరలక్ష్మి,దాసరి యాదమ్మ నర్సింలు,మంగళగిరి రాఘవేందర్,మీసాల జంగయ్య,పెబ్బే చెంద్రయ్య,రవి,వెంకటేష్,శేఖర్,మల్లయ్య,బాలయ్య, ఉన్నారు..

## ప్రభుత్వ ఫార్మా రంగ బలోపేతానికి కేంద్రం ఏం చర్యలు తీసుకుంటోంది..?

### దేశంలో ప్రస్తుతం ఉన్న ఫార్మా పీఎస్ యూలు ఎన్ని? వాటి ఆధునికీకరణకు ప్రణాళిక ఉందా..? లోక్ సభలో ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లిఖిత పూర్వక సమాధానమిచ్చిన కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి



న్యూ ఢిల్లీ, నేటి శుభోదయ ::: దేశంలో ఫార్మా పీఎస్ యూ ( పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్) రంగం బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోం దని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా శుక్రవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ దేశంలో ప్రస్తుతం ఉన్న ఫార్మా పీఎస్‌యూల సంఖ్యను, వాటి ఆధునీకరణకు ఎలాంటి ప్రణాళికలు ఆచరిస్తున్నారో వెల్లడించాలని కోరారు. దీనికి కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

### దేశంలో ఐదు ఫార్మా పీఎస్ యూలు..

దేశంలో ప్రముఖంగా ఐదు ఫార్మా పిఎస్ యులు ఉన్నాయని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (ఐ డీ పీ ఎల్)రాజస్థాన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (ఆర్ డీ పీ ఎల్), హిందుస్తాన్ యాంటీబయాటిక్స్ లిమిటెడ్(హెచ్ ఏ ఎల్), బెంగాల్ కెమికల్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్(బీసీపీ ఎల్)కర్ణాటక యాంటీబయాటిక్స్ అండ్ ఫార్మాస్యూటికల్ లిమిటెడ్(కే ఏపీఎల్ ఉన్నట్లు తెలిపారు.

### ఫార్మా పీఎస్‌యూల ఆధునీకరణకు కొత్త పథకాలు లేవు..

ఫార్మా పీఎస్‌యూలను ఆధునీకరించి పోటీతత్వాన్ని పెంచేందుకు ప్రత్యేక పునరుజ్జీవన లేదా ఆధునీకరణ పథకాలు ఏవీ ప్రభుత్వం అమలు చేయడం లేదుని కేంద్ర సహాయ మంత్రి పేర్కొన్నారు.

### ఐడీపీఎల్ కు నిధులు ఇలా..

ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (ఐ డీపీఎల్) ముగింపు ప్రక్రియ కోసం కేంద్రం గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో భారీ నిధులు కేటాయించిందని వివరించారు. 2022-23 లో రూ.2.11 కోట్లు, 2023-24 రూ.356.44 కోట్లు, 2024-25 రూ.39కోట్లు,2025-26(11.12.2025 వరకు) రూ.41.11 కోట్లు మొత్తంగా రూ.397.55 కోట్లు రచించినట్లు తెలిపారు వెచ్చించినట్లు తెలిపారు. కేటాయింపుతో పోలిస్తే 99.52 శాతం ఖర్చు పూర్తయిందని కేంద్రం వివరించారు.

## ఉత్సాహంగా ప్రారంభమైన హేలాపురి బాలోత్సవం 6వ పిల్లల సంబరాలు

### పిల్లల్లో సృజనాత్మకత,వారిలో దాగి ఉన్న కళలను వెలికి తీసే వేదిక హలాపురి బాలోత్సవం బాలోత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమంలో వక్తలు



ఏలూరు, నేటి శుభోదయ ::: బాలబాలికల కేరింతలు నృత్య ప్రదర్శనలు విచిత్ర వేషధారణలు మ్యాజిక్ షోలు పద్యాలు జానపద







నృత్యాలు లు తో హేలాపురి ఆరవ బాలోత్సవం అత్యంత ఉత్సాహపూరితమైన వాతావరణంలో ప్రారంభమైంది వట్లూరు సిద్ధార్థ క్వెస్ట్ విద్యాసంస్థల ఆవరణలో ఆవరణలో డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు ప్రాంగణంలో బాలోత్సవం కోలాహలంగా జరిగింది బాలోత్సవం ప్రారంభం సందర్భంగా జాతీయ జెండాను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుమూడి కోటేశ్వరరావు ఆవిష్కరించారు బాలోత్సవం పతాకాన్ని ఇటీవల డీఎస్సీ ఫలితాలలో 5 సబ్జెక్టులో ఉద్యోగాలు సాధించిన వేలేరుపాడు గ్రామానికి చెందిన నాగుల మంగరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభ సందర్భంగా సిఆర్ రెడ్డి విద్యాసంస్థల విద్యార్థులు చేసిన రోప్ స్కిప్పింగ్ అందరినీ ఆకట్టుకున్నది బాలల వేషధారణలు విన్యాసాలు కళలు సాంస్కృతిక వైభవం కోలాటాలు దేశ స్వాతంత్ర ఉద్యమ నాయకుల వేషధారణన లతో చిన్నారుల ప్రదర్శనతో అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో బాలోత్సవం కొనసాగింది.



వ్యాసరచన పద్యం భావం సందేశాత్మక గీతాలాపన ఏకపాత్రాభినయం లఘునాటిక అంతర్జాలంలో అన్వేషణ వాయిద్య పరికరాలతో విన్యాసం సందేశాత్మక గీతాలు నృత్యం జానపద గీతాలు నృత్యం వంటి అంశాలలో విద్యార్థులు ప్రదర్శనలు అమితంగా



ఆకట్టుకున్నాయి.

ప్రారంభ సభలో ఎల్లాప్రగడ సుబ్బారావు చిత్రాలను "మహోన్నత ఘట్టాలు"

" షిరోస్ " పుస్తకాలను ఆవిష్కరించారు

ఈ సందర్భంగా జరిగిన సభకు బాలోత్సవము అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆరేళ్లుగా హేలాపురి బాలోత్సవాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు బాలల్లో ఉన్న సృజనాత్మకతను వివిధ కళలను వెలికి తీసే పెద్ద వేదికను బాలోత్సవం కల్పించినందుకు గర్వపడుతున్నామన్నారు. పెదపాడు ఎంఈఓ ఎస్ నరసింహమూర్తి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో అన్ని పోటీలలో పాల్గొనడం విద్యార్థులకు అవసరం అన్నారు బాలోత్సవం అటువంటి పోటీలకు విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఉపయోగపడుతుందన్నారు. సభలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన మోరాళ మహేష్ మరియు డీఎస్సీలో ఐదు ఉద్యోగాలు సాధించిన నాగుల మంగరాణి లకు నిర్వాహకులు ఇచ్చి సత్కరించారు మొదటి రోజు 350 పాఠశాల నుండి 8000 మంది విద్యార్థులు పాల్గొన్నారు 53 మరియు కల్చరల్ యాక్టివిటీ జరిగాయి ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కోనేరు సురేష్ బాబు విజిఎంఆర్ కృష్ణారావు







మహమ్మద్ అలీ ఎమ్మెస్ కాంతారావు హేలాపురి కళాకారుల సంఘం అధ్యక్షులు పెదపాటి రామకృష్ణ బాలోత్సవం ప్రధాన కార్యదర్శి దేవరకొండ వెంకటేశ్వర్లు కార్యనిర్వాహ కార్యదర్శి గుడిపాటి నరసింహారావు మేతర అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## హెూటల్ పై పెట్రోల్ తో దాడి.. నిప్పంటించిన దుండగులు



ఖమ్మం క్రైం, నేటి శుభోదయం : నగరంలోని ఇల్లెందు రోడ్డు జి పి రెడ్డి కన్వెన్షన్ హాల్ సమీపంలోని హెూటల్ పై గుర్తు తెలియని దుండగులు గురువారం అర్ధరాత్రి పెట్రోల్ పోసి నిప్పంటించేందుకు



యత్నించారు. అర్బన్ పోలీసులు, హెూటల్ యజమాని కాటేపల్లి జనార్ధన్ కథనం ప్రకారం శుక్రవారం తెల్లవారు జామున రోజువారిగా హెూటల్ తెరిచేందుకు రాగా అప్పటికే షట్టర్ కాలి మసిబారి ఉండడంతో అగ్ని ప్రమాదం జరిగినట్టుగా గుర్తించి డైలీ 100కి ఫోన్ చేశాడు. హెూటల్ వద్దకు చేరుకున్న పోలీసులు పరిశీలించగా అక్కడే





పడేసి ఉన్న పెట్రోల్ బాటిల్ ని గుర్తించారు. గిట్టని వారు ఎవరో పెట్రోల్ పోసి నిప్పంటించి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో షాప్ సెట్టర్ తో పాటు బస్తాలు, వాటర్ బాటిల్స్ దహనమైనట్లు బాధితుడు జనార్ధన్ తెలిపారు. వీటి విలువ సుమారు ఇరవై వేల వరకు ఉంటుందని పేర్కొన్నారు. వాటర్ బాటిల్స్ పగిలి నీరు పోవడంతో పెను ప్రమాదం తప్పిందని బాధితులు వాపోయాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కు మూడు జాతీయ పురస్కారాలు

### సర్వత్రా అభినందనల వెల్లువ



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కు మూడు జాతీయ పురస్కారాలు లభించాయి. హైదరాబాద్ హైటెక్స్ లో బ్రెయిన్ ఫీడ్ సంస్థ శుక్రవారం నిర్వహించిన ఆరవ జాతీయ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ రిసోర్సెస్ టెక్ ఎక్స్పో -2025 పురస్కారాల ప్రధానోత్సవాల కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మూడు జాతీయ పురస్కారాలను అందుకున్నారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు స్కూల్ ఎక్సలెన్సీ పురస్కారం, ట్రయిల్ బ్లేజర్ పురస్కారం, పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య కు బెస్ట్ ఎడ్యుకేషన్ నిస్ట్ పురస్కారం లభించాయి.ప్రముఖ బాలీవుడ్ నటుడు , వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆశిష్ విద్యార్థి చేతుల మీదుగా పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మూడు జాతీయ పురస్కారాలను



అందుకున్నారు. 13 ఏళ్లుగా పాఠశాల విద్యార్థులను ఆటపాటలతో , సృజనాత్మకతతో తీర్చిదిద్దుతున్నందుకు గాను , పాఠశాలలో విద్యార్థులకు పలు విద్యా వనరులతో విద్యా బోధన అందిస్తున్నందుకు గాను, చిన్నారుల విద్య పట్ల అంకితభావంతో కృషి చేస్తున్నందుకు గాను ఈ జాతీయ పురస్కారాలు లభించాయి. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పురస్కారంతోపాటు , కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య కు ఉత్తమ విద్యాసంస్థ నిర్వాకునిగా పురస్కారం అందుకున్నందుకు పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పాఠశాల తల్లిదండ్రులు, పలు విద్యాసంస్థల కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు.

# సిపిఎం నుంచి రాజశేఖర్, మహేష్ లను సస్పెండ్

**సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి బుగ్గ రాములు.**

**సిపిఎం నుంచి బిఆర్ఎస్ లోకి 100మంది పోయారనేది తప్పుడు ప్రచారం.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 12: సిపిఎం నుంచి కప్పపహాడ్ గ్రామానికి చెందిన రాజశేఖర్, మహేష్ లను సస్పెండ్ చేస్తున్నామని సిపిఎం మండల కార్యదర్శి బుగ్గ రాములు తెలిపారు. శుక్రవారం కప్ప పహాడ్ గ్రామంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు మాట్లాడుతూ కాంగ్రెస్ బలపరిచిన సిపిఎం సర్పంచ్ అభ్యర్థి చాతళ్ల జంగయ్య గెలుపుకు వ్యతిరేకంగా పనిచేస్తున్న శాఖ కార్యదర్శులు జంగిలి రాజశేఖర్, జంగిలి మహేష్ లను సిపిఎం నుంచి సస్పెండ్ సస్పెండ్ చేశారు. వారికి సిపిఎం పార్టీలో సముచిత స్థానం కల్పించి గతంలో వార్డు సభ్యులుగా పార్టీ అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. కళా రంగంలో జిల్లా స్థాయి నాయకులుగా ఎదిగి పార్టీ కార్యక్రమాలకు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని తెలిపారు. పేద ప్రజల హక్కుల కోసం అనునిత్యం పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీలో ఉంటూ పార్లమెంటరీ ప్రలోభాలకు గురై పార్టీని వీడారన్నారు. ఇలా క్రమశిక్షణ రహితంగా వ్యవహరిస్తున్న రాజశేఖర్, మహేష్ లను పార్టీ నుంచి తొలగిస్తున్నామని ప్రకటించారు. కప్పపహాడ్ గ్రామంలో సీపీఎం నుంచి 100 మంది బిఆర్ఎస్ పార్టీలోకి పోలేదు. ఇది తప్పుడు ప్రచారం అన్నారు. సీపీఎం నుంచి జంగిలి రాజశేఖర్, జంగిలి మహేష్ ఇద్దరు సభ్యులు మాత్రమే పోయారు. 100మంది అనేది అవాస్తమన్నారు. సిపిఎం కార్యకర్తలు పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే ఎవరికైనా క్రమశిక్షణ చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి ప్రభుదాస్, విగ్నేష్, దాసు, బిక్షపతి, రవి, శ్రీనివాస్, శంకర్, జ్యోతిబాస్, మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు లో జరిగే అమరవీరుల సభ ను జయప్రదం చేయాలని

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్.**



కూనవరం:- డిసెంబర్13:( నేటి శుభోదయం) కూ టూరు గ్రామంలో అమరజీవి మీడియం మల్లయ్య స్తూపం దగ్గర శాఖ సభ్యులు ఎస్.ఓ.డి.ఈ శ్రీరాములు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కొరకు అనాడు ప్రభుత్వ నిర్బంధాలు,వెట్టి చాకిరీ మేకల పుల్లరి కి వ్యతిరేకంగా అలాగే తూనిక ఆకు రేటు కొరకు సిపిఎం పార్టీ అనేక పోరాటాలు చేసే దానిలో మన అమరవీరులు నాయకత్వం వహించి ముఖ్యభూమిక పోచించారని కొనియాడారు. అనేక రాజకీయ నిర్బంధాలు ఎదుర్కొంటూనే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి విద్య వైద్యం రోడ్లు సాగునీటి కొరకు ప్రభుత్వాలు పై పోరాటాలు చేయబట్టే ఈ నాడు ఈ మాత్రం సాధించ గలిగాం అని అన్నారు. అమర వీరుల ఆశయ సాధనలో మనమంత నడవాలి. అలాగే అమర వీరులు స్పూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు పాయం సీతారామయ్య మండల కార్యదర్శి బాబు బొర్రయ్య మడకం నాగమణి మండల కమిటీ సభ్యులు పాయం సత్యనారాయణ తెల్లం తమ్మయ్య మడేం బాబురావు శాఖ కార్యదర్శి నూ ప రాజు తదితరులు పాల్గొన్నారు




# ప్రజా శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ఆశయం




పులిచెర్ల, డిసెంబర్ 12,(నేటి శుభోదయ) : ప్రజా శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ఆశయం అని పుంగనూరు నియోజవర్గ టిడిపి ఇంచార్జ్. చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్లలో శుక్రవారం చల్లా రామచంద్రారెడ్డి పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించి. ప్రజల నుంచి సమస్యలపై వినత పత్రాలు స్వీకరించారు. సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించార. మనమిత్ర యాప్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ లెక్కల ధనంజయ నాయుడు, మాజీ జడ్పీటీసీ మురళీధర్, ఎంపీడీవో రాజశేఖర్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో సత్యం రెడ్డి, టిడిపి నాయకులు, కుమార్ రెడ్డి బండ్ల రమేష్, నజీర్, సదాశివరెడ్డి,కిరణ్. ప్రభాకర్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరినా సిపిఎం మాజీ సర్పంచ్ ఆకుల బిక్షపతి

**సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎం జె వినోద్ కుమార్.**

**పార్టీ శాఖ కార్యదర్శిలు మహేందర్ భగత్ లు సంతోషాన్ని పార్టీ శ్రేణులతో పంచుకున్నారు.**





ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 12:: యాచారం మండల పరిధిలోని చింతల్ల గ్రామంలోనీ మన గ్రామంలో గతంలో సిపిఎం పార్టీ సర్పంచ్ గా పనిచేసి గ్రామన్ని అభివృద్ధి చేసి పార్టీ క్రియాశీలకంగా పనిచేసి కొన్ని అనివార్య కారణాల ద్వారా కొంత కాలంగా సీపీఎం పార్టీకి దూరంగా ఉండి బిఆర్ఎస్ పార్టీ లోకి వెళ్లిన కామ్రేడ్ ఆకుల బిక్షపతి తిరిగి సొంత గూటికి చేరుకున్నారు,ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గతంలో సీపీఎం పార్టీ సర్పంచులుగా గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమల ద్వారా గ్రామన్ని అభివృద్ధి చేసినా ఘనత సీపీఎం కే ఆచరిత్ర ఉందన్నారు.సీపీఎం పార్టీ బలపరిచా అభ్యర్థి కామ్రేడ్ సామర్తి జగన్ ని గ్రామ ప్రజలు అధిక ఓట్లు వేసి గెపలిపించలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు యం జె వినోద్ కుమార్ పార్టీ శాఖ కార్యదర్శులు మహేందర్ భగత్, పార్టీ సీనియర్ నాయకులు విజయ్ కుమార్, గోపిక బాలయ్య, అరుణ్ కుమార్ (అడ్వకేట్ )బుగ్గరాములు, జంగయ్య మాజీ సర్పంచ్ మస్కు పద్మజ పార్టీ సభ్యులు మహిళల సంఘం నాయకురాలు మస్కు అరుణ, మస్కు ప్రకాష్ కారత్ , మహిళలు యువకులు పెద్ద ఎత్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## భవన్స్ వివేకానంద కాలేజీలో 'ప్రీమిసిరస్-2025'

# జాతీయ మేనేజ్‌మెంట్ ఫెస్ట్ విజయవంతం






సైనికపూరి, డిసెంబర్ 12:(**నేటి శుభోదయ**): భవన్స్ వివేకానంద కాలేజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 14వ ప్రీమిసిరస్-2025-26 జాతీయ మేనేజ్‌మెంట్ ఫెస్ట్ విశేష స్పందన పొందిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.ఎస్.వి.ఆర్.కే. చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 534 మంది విద్యార్థులు పాల్గొని ఫైనాన్స్, మార్కెటింగ్, హెచ్?ర్, బిజినెస్ క్విజ్, ఎంట్రప్రెన్యూర్‌షిప్, బెస్ట్ మేనేజర్ వంటి విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు అని తెలిపారు. స్ట్రెస్ ఇంటర్వ్యూలు, మాక్ మర్జర్లు, కేస్ స్టడీలు విద్యార్థులలో మేనేజీరియల్ నైపుణ్యాలను పెంపొందించాయి అని అన్నారు. ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేకంగా నిర్వహించిన 2వ ప్రీమిసిరస్ జూనియర్స్‌లో కూడా 534 మంది పాల్గొన్నారు. బిజినెస్ కేస్ సాల్వింగ్, అడ్‌మేకింగ్ పోటీల ద్వారా వారికి మేనేజ్‌మెంట్ పట్ల ప్రాథమిక అవగాహన కల్పించారు. ఫెస్ట్ విద్యార్థులకు ఇండస్ట్రీ నిపుణులతో మమేకం కావడానికి, డిజిటల్ టూల్స్ నేర్చుకోవడానికి, భవిష్యత్ ఇంటర్న్‌షిప్‌లు, ఉద్యోగాలు, స్టార్టప్ అవకాశాల కోసం దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు. 'ప్రీమిసిరస్-2025' వికసిత భారత్-2047 దృష్టికి అనుగుణంగా విలువాధారిత విద్యను ముందుకు తీసుకెళ్తుందని వారు పేర్కొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ ,బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ కు జీడిపప్పు దండ, దుశాలువా పూల గుత్యంతో నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో ఉండాలని జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన




బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 12: మాజీ ఎమ్మెల్సీ ,బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ కు జీడిపప్పు దండ, దుశాలువా పూల గుత్యంతో నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో ఉండాలని జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దివ్య కన్స్ట్రక్షన్ అధినేత బండారు రవికుమార్ స్నేహితులు గిడే శ్రీనివాసరావు ,బండి రామ్మూర్తి, వినోద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో

# బాధితుడికి ఆర్థిక సహాయం



**బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 12: బాపట్ల కూరగాయల మార్కెట్లో గుమస్తాగా చేస్తున్న షేక్ మాసు వెన్నుపూస ఆపరేషన్ చేయించుకుని గత కొన్ని నెలలుగా కుటుంబ పోషణకు ఆర్థిక భారమై ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాధితుడికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు.**

## హెలెన్ కిల్లర్ సంస్థలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**- ఐబీఎం చేతుల మీదుగా విద్యార్థులకు సేవా పంపిణీ**



నేరెడ్ మెట్, డిసెంబర్ 12:(**నేటి శుభోదయ**): హెలెన్ కిల్లర్ ఇన్‌స్టిట్యూషన్‌లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ముగింపు కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐబీఎం ఇండియా బృందం దివ్యాంగ విద్యార్థులకు హైజీన్ కిట్లు, పోషకాహారం మరియు అవసరమైన వాం కిట్లను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐబీఎం అసోసియేటెడ్ పార్ట్నర్ శ్రీ అనిల్ శ్రీరామ్, గౌరవ అతిథులుగా ఐబీఎం అకౌంట్ మేనేజర్ శ్రీ కృష్ణ వికాస్, మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ మహ్మద్ అబ్దుల్ కబీర్, ఫౌండెంట్ చైర్మన్ పటాన్ ఉమర్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ శ్రీరామ్ మాట్లాడుతూహెలెన్ కిల్లర్ సంస్థలో 700 మంది హియరింగ్ ఇంపేర్డ్ విద్యార్థులు, 40 మంది మానసిక వికలాంగులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఐబీఎం ముందుండము అభినందనీయం అని తెలిపారు. డాక్టర్ అబ్దుల్ కబీర్ మాట్లాడుతూ వినికిడి సమస్యలున్న విద్యార్థులకు తమ వంతు వైద్యసహాయం అందిస్తామని తెలిపారు. 40 ఏళ్లుగా సేవలందిస్తున్న పటాన్ ఉమర్ ఖాన్ సేవా భావాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. డిసెంబర్ 3 నుండి సంస్థలో ఉచిత వైద్య శిబిరాలు, సహాయక ఉపకరణాల పంపిణీ నిర్వహించగా, ఈ సేవా కార్యక్రమాల ముగింపు వేడుకను అసోసియేట్ ప్రొఫెసర్ ఫరూక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.



## రైతు బజార్ అభివృద్ధి కోసం వినతి పత్రం

**- మాజీ కౌన్సిలర్ ఇందిరా ప్రియదర్శిని**



నేరెడ్ మెట్, డిసెంబర్ 12(**నేటి శుభోదయ**): నేరెడ్ మెట్ డివిజన్‌లోని ఆర్.కే పురం రైతు బజార్ అభివృద్ధి అంశంపై బోయిన్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ దేవేందర్‌లను మాజీ కౌన్సిలర్లు కలిసి వినతిపత్రం సమర్పించారు. మాజీ కౌన్సిలర్లు ఎస్.ఆర్.ప్రసాద్, ఇంద్ర, చంద్రశేఖర్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి. చంద్రశేఖర్, ప్రవీణ్, జాన్సన్ పాల్గొని రైతు బజార్‌లో నీటి సమస్య, పార్కింగ్ స్థలం, షెడ్లు దెబ్బతినడం, వ్యాపారుల కోసం ప్రాథమిక సౌకర్యాల కొరత వంటి అంశాలను వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆనంద్ బాబు మాట్లాడుతూ,15 రోజుల్లో ఆర్.కే పురం రైతు బజార్‌ను ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తాం అని హామీ ఇచ్చారు. స్థల పరిశీలన అనంతరం అవసరమైన అభివృద్ధి పనులకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# నేరేడ్‌మెట్‌లో మహిళ అదృశ్యం



నేరేడ్‌మెట్, డిసెంబర్ 12(**నేటి శుభోదయ**): ఓ గృహిణి అదృశ్యమైన సంఘటన నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడ్‌మెట్ హరిజన బస్తీకి చెందిన అములు (38) కుటుంబ తగాదాల కారణంగా ఈనెల 4న భర్త తో గొడవ పడి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. భర్త పనికి వెళ్లి, సాయంత్రం ఇంటికి చేరేసరికి భార్య కనిపించకపోవడంతో పాటు ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, రూ. 10,000/- నగదు కూడా కనిపించలేదని ఆయన తెలిపారు. సన్నిహితులు, బంధువుల ఇళ్లలో వెతికినా ఎటువంటి సమాచారమూ లభించకపోవడంతో, పాత గొడవల నేపథ్యంలో ఆమె మనస్థాపానికి లోనై ఇంటిని విడిచిపోయి ఉంటారని భర్త అనుమానిస్తున్నాడు. తన భార్యను గుర్తించి తన వద్దకు చేర్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నేరేడ్‌మెట్ పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించారు.

## శ్రీ కాలబైరవాష్టమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు, హెూమాల్లో పాల్గొన్న ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త 'నల్లమిల్లి వెంకన్న బాబు'.. స్థానిక నాయకులు..

**శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు, హెూమాలు..**





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె)(**నేటి శుభోదయ**): తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రమైన కోరుకొండ దేవుని కోనేరు వద్ద వెలసిన శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక హెూమాలు, పూజలు నిర్వహించారు. శ్రీకాలభైరవాష్టమి మహా పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధానార్చకులు చిట్టి ఆచార్యులు సారథ్యంలో వివిధ పూజలు, హెూమాలు నిర్వహించారు. కార్యక్రమంలో రాయుడుపాకల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నిర్వాహకులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త నల్లమిల్లి వెంకన్న బాబు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వెంకన్న బాబుకు స్థానిక పెద్దలు, ఆలయ నిర్వహకులు, ప్రధాన అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిపారు. వేద పండితుల ఆధ్వర్యంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి వివిధ పూజా కార్యక్రమాలు చేశారు. తదుపరి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చీంద్రం శ్రీహరి వర్మ, కర్రీ అనిల్ కుమార్, ముత్యం హరి, గుర్మర్తి రవి, షేక్ బిజిలాని, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.





## పేదలకు సాయం చేయటం మానవతా దృక్పదం

**రిలైబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో 400 మంది రామయ్య వికలాంగుల కాలనీ వారికీ నిత్యావసర సరుకుల పంపిణీ.**




బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 12 : బాపట్ల : పేదలకు తోచిన సాయం చేయటం ప్రతి ఒక్కరి భాధ్యతని, అది మానవతా దృక్పదాన్ని తెలియజేస్తుందని ఎస్ విజయమ్మ. జిల్లా. వైద్య ఆరోగ్య శాఖ అధికారి. బాపట్ల తెలిపారు. గురువారం వెదుళ్లపల్లి బాపట్ల రామయ్య వికలాంగుల కాలనీ రిలైబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో క్రిస్మస్ పర్వదినాలను పురస్కరించుకుని పేదలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొని ఎస్ విజయమ్మ. జిల్లా. వైద్య ఆరోగ్య శాఖ అధికారి. బాపట్ల మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తోటి వారికి, పేదలకు సహాయ సహకారాలను అందిస్తే సమాజంలో పేదరికంను అరికట్టవచ్చని తెలిపారు. హైదరాబాదుకు చెందిన రిలైబుల్ ట్రస్ట్ ట్రస్టీ తుపాకుల రవిసత్యానందం తన ఉదారతను చాటుకుని రామయ్య వికలాంగుల కాలనీలోని దివ్యంగులకు నెలకు సరిపడా బియ్యం బస్తా, కందిపప్పు, నూనె, గోదుమపిండి, కారం, ఇతర నిత్యావసరాలను అందించటం సంతోషకరమని తెలిపారు. ట్రస్ట్ ట్రస్టీ రవి సత్యానందం మాట్లాడుతూ తాముచదువుకుంటున్న రోజులనుంచి పేదలకు సహాయం చేయటం అలవాటని తన తోటి స్నేహితులతో కలిసి అప్పుడప్పుడు ఇటువంటి సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూనే ఉంటామన్నారు. సమాజంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు తమవంతుగా తోచిన సహాయంను అందిస్తున్నామని తెలిపారు. గతంలో ఇదేవిధంగా హైదరాబాద్, ఏటూరు నాగారం, ఖమ్మం, మల్కాపురం, తదితర ప్రాంతాల్లో సేవాకార్యక్రమాలు, నిత్యావసరాల పంపిణీ, విద్యార్థులకు స్కూల్ కిట్‌లు, తాగునీటికి బావులు తవ్వించటం, వరద బాదితులకు సహాయ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో రామయ్య వికలాంగుల కాలనీకి చెందిన 400 మంది పేదలకు నిత్యావసరాల పంపిణీ చేశారు.

**వినుకొండ:బినేటి శుభోదయ: బొల్లాపల్లి మండలం గరికపాడు గ్రామ శివారులో ఫారెస్ట్ లో కోతముక్క ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను బండ్లమోటు పోలీస్ స్టేషన్ ఎస్సై ఎస్.డి షమీర్ భాష సిబ్బందితో కలిసి పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద పందెంగా ఉపయోగిస్తున్న రూ.15,300/- నగదును సీజ్ చేసి, వారిపై కేసు నమోదు చేసాము అని అన్నారు... ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..**



## బస్సు ప్రమాద బాధితులను ఆదుకుంటాం

### ప్రమాద స్థలాన్ని హుటాహుటీనా సందర్శించిన ఎమ్మెల్యే శిరీష





చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్ లో బస్సు ప్రమాదంపై ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ శిరీషదేవి దిగ్భ్రాంతి. భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న యాత్రికుల ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడం చాలా దుర దుష్టకరం అని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చింతూరు మండలం తులసిపాక సమీపంలో రాజుగారి మెట్ట వద్ద శుక్రవారం జరిగిన ఘోరరోడ్డు ప్రమాద బాధితులను ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె బస్సు ప్రమాదం,క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడి సత్వర సహాయ చర్యలు వేగవంతం చేయాలన్నారు.మృతదేహాలకు పోస్టుమార్టం వెంటనే నిర్వహించి వారి కుటుంబ సభ్యులకు త్వరగా అందించాలని సూచించారు. మృతుల కుటుంబ సభ్యులకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయా



సహాయ కార్యక్రమాల్లో వారి స్వంత అంబులెన్సు సేవలందించి మానవత్వాన్నిచాటుకున్నారు. అలాగే బాధితులను ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఇప్పటికే సంఘటన పై ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టిలో పెట్టినట్లు తెలిపారు. బస్సులో మొత్తం 37 మంది ప్రయాణికులు ప్రయాణిస్తుండగా అందులో 5గురు మహిళలు, 4గురు పురుషులు మొత్తం 9 మంది మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆమె వెంట రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభాన్, చింతూరు మండల పార్టీ అధ్యక్షులు జమాల్ ఖాన్, మోతుగూడెం ఎంపీటీసీ వేగు నాగేశ్వరరావు, మారేడుమిల్లి మండలపార్టీ అధ్యక్షులు గురుకు శేషుకుమార్, మారేడుమిల్లి జనసేన మండలపార్టీ అధ్యక్షులు మళ్ళ దుర్గా ప్రసాద్, మారేడుమిల్లి తెదేపా మండలపార్టీ ఉపాధ్యక్షులు దూడ సువర్ణ కర్ణ కుమార్, మాజీ మండలపార్టీ అధ్యక్షులు అప్పాజీ, జహంగీర్, కర్రి సన్యాసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాద మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

### గాయపడిన ప్రయాణికులను మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆస్పత్రికి తరలించాలి

### చింతూరు మారేడుమిల్లి ఘాటి పై ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి -సిపిఎం



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): చింతూరు మారేడుమిల్లి ఘాటిపై జరిగిన బస్సు ప్రమాదం బాధాకరమని, ప్రభుత్వం తక్షణమే ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలని, గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి కాకినాడ హాస్పిటల్స్ కి తరలించాలని, ఘాటిపై అనేక ప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వాలు ఎటువంటి నివారణ చర్యలు తీసుకోవడం లేదని, తక్షణమే ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ రంపచోడవరం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. తెల్లవారుజామున మారేడుమిల్లి చింతూరు మధ్యనున్న గాటి పై జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడిన వారిని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పల్లపు వెంకట్ పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడం జరిగింది. అనంతరం సిపిఎం నాయకత్వం మాట్లాడుతూ ఘాటీ లో ఉన్న మలుపుల యొక్క తీవ్రతను బస్సు డ్రైవర్ గుర్తించకపోవడం వలన ఈ సంఘటన జరిగిందని అన్నారు. ఈ ఒక్క ప్రమాదమే కాదని ఘాటి రూట్లో అనేక ప్రమాదాలు జరిగినప్పటికీ ప్రభుత్వాలు ఆ సమయంలో హడావుడి చేసి ఆ తీవ్రతను గుర్తించే దాంట్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, అందుకే ఈ ప్రమాదాలు మరల



మరల పునరావృతం అవుతున్నాయని ఆరోపించారు. గాటి రూట్ లో జరుగుతున్న ప్రమాదాల దృష్టిలో పెట్టుకొని ఆ రహదారిని జాతీయ రహదారిలా వెడల్పు చేయడంతో పాటు రాత్రిపూట కనపడేటట్లు రేడియం లైటింగ్స్ ఏర్పాటు చేయాలని, మలుపులని డ్రైవర్లు గుర్తించే విధంగా రహదారి మధ్యలో మరియు రహదారికి ఇరువైపులా వైట్ బోర్డర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. మలుపులు ఉన్నచోట లోయల ప్రమాదాన్ని గుర్తించేందుకు ఐరన్ బార్కెడ్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదం జరగడం చాలా బాధాకరమని, ప్రభుత్వం ఇప్పటికైనా సరైన రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధితులను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.చనిపోయిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్, నాయకులు పోడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు క్రికెట్ లీగ్‌కు

### మంత్రి రాంప్రసాద్ రెడ్డిని ఆహ్వానించిన కమిటీ సభ్యులు

#### అసోసియేషన్ వారికి క్రికెట్ కిట్లు బహుమతిగా అందించనున్నట్లు మంత్రి వెల్లడి



**చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): చింతూరు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13న నిర్వహించనున్న చింతూరు ప్రీమియర్ లీగ్ (సిపిఎల్-20) ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా , యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని అసోసియేషన్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులతో మంత్రి టోర్నమెంట్ నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. క్రీడల అభివృద్ధికి, గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు అవకాశాలు కల్పించడంలో సిపిఎల్-20 వంటి టోర్నమెంట్లు ముఖ్య పాత్ర పోషిస్తాయని మంత్రి అభినందించారు. అదే సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారు అసోసియేషన్ వారికి క్రికెట్ కిట్లు బహుమతిగా అందించనున్నట్లు ప్రకటించారు.**

# పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఊపిరి పోసిన గ్రామ క్యాడర్

# అధికారంలో లేకపోయినా గట్టి పోటీ

నేటి శుభోదయ వికారాబాద్ 12 డిసెంబర్ : తెలంగాణ పంచాయతీ ఎన్నికల తొలి విడతలో ఊహించని రీతిలో బీఆర్ఎస్ ప్రదర్శన చేసింది. అధికారంలో లేకున్నా, కఠిన పరిస్థితుల్లోనూ గ్రామీణ ప్రాంతాల్లో తమ పట్టు వదల్లేదని బీఆర్ఎస్ రుజువు చేసుకుంది. తొలి విడతలోనే దాదాపు వెయ్యికి పైగా పంచాయతీల్లో పార్టీ మద్దతుదారులు విజయం సాధించడం ఆ పార్టీకి తిరిగి నైతిక బలం ఇచ్చే పరిణామంగా భావిస్తున్నారు. రెండు విడతలు పూర్తయ్యే సరికి కనీసం 30 శాతం పంచాయతీల్లో బీఆర్ఎస్ ఆధిక్యం ఉంటుందని అంచనా.

### అధికారంలో లేకపోయినా కాంగ్రెస్‌ను గట్టిగా ఎదిరించిన బీఆర్ఎస్

తొలి విడతకు ముందు రాజకీయవర్గాల్లో బీఆర్ఎస్ పూర్తిగా నీరుగారిపోయిందనే అభిప్రాయాలు వినిపించాయి. ముఖ్యంగా 2019 పంచాయతీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొన్న పరాభవం, ఈసారి అధికారంలో ఉన్నందున పెట్టిన లక్ష్యాలు90% పంచాయతీలను గెలుచుకోవాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలుఈ ఎన్నికలను అత్యంత కీలకంగా మార్చాయి. ఎమ్మెల్యేలు పలు గ్రామాల్లో ఏకగ్రీవాలు చేసి కాంగ్రెస్ విజయాలను స్థిరపర్చేందుకు ప్రయత్నించినప్పటికీ, కీలక ప్రాంతాల్లో బీఆర్ఎస్‌ను అడ్డుకోవడంలో విఫలమయ్యారు. గ్రామ స్థాయిలో ఉన్న బీఆర్ఎస్ స్థానిక నాయకుల చురుకుదనమే ఈ ఫలితాల వెనుక ప్రధాన కారణంగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.




### 2019తో పోలిస్తే నష్టమేం కానీ విపక్షంగా బలమైన పునరాగమన సూచనలు

2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ దాదాపు 8,000 పంచాయతీల్లో విజయాలు సాధించింది. కాంగ్రెస్‌కు కేవలం 2,700 పంచాయతీలు మాత్రమే లభించాయి. ఈసారి పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నా, బీఆర్ఎస్ ఇప్పటికీ కాంగ్రెస్ గత ప్రదర్శనను మించిపోయే సంఖ్యలో పంచాయతీల్లో గెలవనున్నట్లు స్పష్టమవుతోంది. అధికారంలో లేకుండా వరుస ఎన్నికల పరాజయాలు ఎదుర్కొంటున్న సమయంలో బీఆర్ఎస్‌కు ఈ విజయాలు ఎంతో ముఖ్యమైనవి. ప్రత్యేకించి గ్రామ స్థాయి క్యాడర్‌ను నిలబెట్టడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయి.

### అంతర్గత గందరగోళంలోనూ నిలబడిన గ్రామ క్యాడర్

ఇటీవలి కాలంలో పార్టీపై ఒత్తిడి పెరిగింది
అసెంబ్లీ ఓటములు
లోక్‌సభలో డిపాజిట్‌లు కోల్పోవడం
ఉపఎన్నికల్లో వైఫల్యం
బీజేపీతో పొత్తు రూమర్లు
పార్టీ అంతర్గత సమస్యలు, కవిత తిరుగుబాటు

ఈ పరిణామాలు క్యాడర్‌ను దెబ్బతీశాయి. అయితే పంచాయతీ ఎన్నికలు ఈ స్థాయి క్లిష్టకాలంలో పార్టీకి ఉపశమనం ఇచ్చాయి. గ్రామాల్లో పార్టీ ఇంకా బలంగా ఉందని రుజువయ్యింది.

### బీఆర్ఎస్ పూర్తిగా నిర్వీర్యం కాలేదని ఫలితాల సందేశం

కాంగ్రెస్ పెద్ద సంఖ్యలో పంచాయతీల్లో ఆధిక్యం సాధించినా, బీఆర్ఎస్‌ను పూర్తిగా అడ్డుకునే పరిస్థితి కనిపించలేదు. గ్రామ స్థాయి ప్రాతిపదికపై బీఆర్ఎస్ ఇంకా బలంగానే నిలిచిందని ఈ ఫలితాలు స్పష్టంగా చెబుతున్నాయి. పునరుద్ధరణ దిశగా బీఆర్ఎస్ వేసిన తొలి బలమైన అడుగు ఇదే అని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

## బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

### వైరా మండలాన్ని బాల్య వివాహ రహితంగా మార్చుదాం

### ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్






వైరా నేటి శుభోదయ: వైరా మండలాన్ని బాల్యవివాహ రహితంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ పిలుపునిచ్చారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మధు జూనియర్కళాశాలనందుబాల్యవివాహాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాలనునిర్వహించడంజరిగింది ఈ సందర్భంగా ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్య వివాహాలను 2030 కల్లా జిల్లాలో పూర్తిగా నిర్మూలించడానికి గత రెండున్నర సంవత్సరాలుగా సంబంధిత ప్రభుత్వ శాఖల సహకారంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు కేంద్ర ప్రభుత్వ బాల్ వివాహ



ముక్త్ భారత్ లో భాగంగా వందరోజుల ప్రచార కార్యక్రమాన్ని నిన్న కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి అన్నపూర్ణాదేవి విజ్ఞాన్ భవన్ ఢిల్లీ నందు ప్రారంభించారని తెలిపారు బాల్య వివాహాలు అనేవి బాలికల యొక్క విద్య ఆరోగ్యం మరియు జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని కావున వివాహం చేసేముందుతల్లిదండ్రులు ఆలోచించాలన్నారు బాల్య వివాహం చేయడం వల్ల నూరు శాతం నష్టాలు తప్ప ఎటువంటి లాభం లేదని పేర్కొన్నారు వందరోజుల ప్రచార ఉద్యమంలో ప్రజలు ప్రభుత్వ అధికారు లు యువత ఇలా ప్రతి ఒక్కరు సహకరించాలని తద్వారాన్ని బాల్య వివాహాలు లేని ఖమ్మం జిల్లాను 2030 లోపే చూడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు అనంతరం బాలబాలికల తోటి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ , పారా లీగల్ వాలంటీర్ మాధవి లత, మధు కళాశాల సెక్రటరీ మల్లంపాటి వీరభద్రరావు కరస్పాండెంట్ రంజిత్ ప్రిన్సిపాల్ రాంబాబు, చారి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం పట్ల హర్షం

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు.



వైరా నేటి శుభోదయ: తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడత ఎన్నికల్లో మైనార్టీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడం పట్ల పిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ఒక ప్రకటన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తద్వారా వారి జీవన స్థాయి ప్రమాణాలను పెంచడంతో ముందుందని దీనివల్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలిచి కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులను పెద్ద ఎత్తున గెలిపించారని గెలిచిన సర్పంచులకు మరియు వార్డ్ మెంబర్లకు వారు అభినందనలు తెలియజేశారు.

## పేద,మధ్య తరగతుల వారికోసమే నిర్మించిన హౌసింగ్ బోర్డు కాలోని 3 ముక్కల ? జనసేన నాయకులు: కొల్లా శంకర్




సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ డిసెంబర్ 12, 2025: పేద,మధ్య తరగతుల వారికోసమే నిర్మించిన హౌసింగ్ బోర్డు కాలోని కెపిహెచ్బి బాలాజీనగర్, వసంత్ నగర్ అని మూడు ముక్కలు చేసి విడతీయడం సభ్యమా, ఇప్పటికే వాటర్, డ్రేనేజ్, ట్రాఫిక్, అక్రమ కట్టడాలు, ఇళ్ల మధ్య వైన్ షాపులు, హాస్టల్ వలన అబౌలెన్స్ లు పోవడానికి దారి లేకుండా ఇబ్బందులతో వున ప్రజలకు మరొక ఇబంది సృష్టించిన జిహెచ్ఎంసి అధికారులు ఒక గవర్నమెంట్ స్కూల్ లేక,100 పడకల హాస్పిటల్ లేక , లైబ్రరీ లేక, అట్ట స్థలము లేక ఇబంది పడుతున్న ప్రజలకు ముగ్గుర కార్పొరేటర్లతో మరోసమస్య గా మారింది మోరీలు ఒక డివిజన్ లో పొంగితే మురికి నీరు వేరొక డివిజన్ లో పారడం ఇబ్బంది పడుతున్న ప్రజలు ఎవరి వద్దకు వెళ్ళాలి? హాలో కెపిహెచ్బి డివిజన్ ఈడబ్ల్యూఎస్, ఎల్ఐసి, ఎమ్మెల్సీ, హెచ్ఐజి, నివసించే ప్రజలను విడతీయకుండ అని ఒకరి సారధ్యం ఉండేలా పునరాలోచన చేయాలని జిహెచ్ఎంసి అధికారులను జనసేన దరుపున కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమములో పాల్గొన జనసేన పార్టీ నాయకులు కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు

## వృద్ధులను ఆదుకుందాం సేవలందిద్దాం

### మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత





వైరా నేటి శుభోదయ : వైరా మండలం గొల్లపూడి వృద్ధుల విశ్వాస వసతి గృహం నందు మేడిది సుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో మాదినేని లక్ష్మణరావు నాగరాణి దంపతుల చొరవతో ఆశ్రమల్లో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత మాట్లాడుతూ వృద్ధులను ఆదుకోవాలని వారికి సేవలు అందించాలని వృద్ధులను పిల్లలతో సమానంగా చూడాలని అన్నారు. వృద్ధాశ్రమాలు ఉండటం బాధాకరమైన కొన్ని సందర్భాల్లో ఉండటం కనిపిస్తుందని ఆమె తెలిపారు ఆశ్రమనిర్వాహకులు ఎంతో బాధ్యతతో అంకితభావంతో వృద్ధులను ఆదుకుంటున్నారని వారి కావలసిన వైద్య సేవలను కూడా అందిస్తూ పౌష్టికమైన ఆహారం అందిస్తున్నారని వారి వ్యక్తిగతంగా వారికి మానసికంగా కూడా సేవలందిస్తూ వారిని ఆదుకోవాలని చలికాలంలో వారిని ప్రత్యేక శ్రద్ధతో చూడాలని ఆశ్రమ నిర్వాహకులకు సూచించారు వారి కట్టుబట్ట విషయంలో కూడా శ్రద్ధ వహించాలనిఈ సందర్భంగా సునీత తెలిపారు. మేడిది సుబ్బయ్య ట్రస్టు నిర్వాహకులు వారి కుమారుడు మేడిది వెంకటేశ్వరరావు వారి జ్ఞాపకార్థం అనేక సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం అందిస్తున్నారని అందులో భాగంగా ఈరోజు వసతి గృహంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం మంచి సేవా కార్యక్రమాన్ని ఆమె తెలిపారు అనంతరం ఆశ్రమ నిర్వాహకులు మాదినేని లక్ష్మణరావు నాగరాణి దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు లయన్స్ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ నల్లమోతు లక్ష్మీనారాయణ రంగా సత్యనారాయణ నాని కృష్ణ ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు








## జిల్లాలో రెండవ దశ ఎన్నికల కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపిఎస్



**నేటి శుభోదయ వికారాబాద్ 12 డిసెంబర్ : వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలో డిసెంబర్ 14, 2025న జరగనున్న రెండో విడత పంచాయతీ సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేసేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. వికారాబాద్ సబ్ డివిజన్‌లోని వికారాబాద్, బంట్వారం, మోమిన్ పేట్, మర్పల్లి, ధరూర్, కోటపల్లి, నవాబ్ పేట్ మండలాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయబడింది అని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐ పి ఎస్ గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, నేటి (12-12-2025) సాయంత్రం 5:00 గంటల నుండి 'సైలెంట్ పీరియడ్' ప్రారంభం అవుతుంది. కావున పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ల వాడకం, ర్యాలీలు మరియు బైక్ ర్యాలీలు నిర్వహించడం నిషేధించబడింది. పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధం. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలు నిషేధం. అభ్యర్థులు 200 మీటర్ల వెలుపల ఒకే ఒక్క సహాయక బూత్‌ను ఏర్పాటు చేసుకోవాలి. పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవు. అక్రమ మద్యం రవాణా, నిల్వ లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై, అలాగే మద్యం, డబ్బు లేదా ఇతర ప్రలోభాలు పంపిణీ చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఎన్నికలలో అలజడులు సృష్టించాలనే ప్రయత్నం చేసినా, సామాజిక మాధ్యమాలలో తప్పుడు లేదా విద్వేషపూరిత ప్రచారాలు చేసినా, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైతే 'షీట్' కూడా ప్రారంభించడం జరుగుతుంది. పోలింగ్ ముగిసిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, సంబరాలు నిషేధించబడ్డాయి. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు స్పష్టం చేశారు. ప్రజా భద్రత, శాంతి భద్రతల పరిరక్షణకు, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ప్రజలు, అభ్యర్థులు పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని ఎస్పీ గారు తెలిపినారు.**

# 14న టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా మహాసభ

### తప్పుడు ప్రచారాలు, అక్రమ వసూళ్లపై అడ్-హాక్ కమిటీ హెచ్చరిక
### మామిడి సోమయ్యకు సంఘంతో సంబంధం లేదనడం అవివేకం
### జర్నలిస్టుల హక్కులు-సంఘ బలోపేతంపై కీలక నిర్ణయాలు





ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా మహాసభ ఈ నెల 14న జిల్లా కేంద్రంలో జరగనున్నట్లు అడ్‌హక్ కమిటీ కన్వీనర్ టి.ఎస్. చక్రవర్తి, కో-కన్వీనర్లు అర్వపల్లి నగేష్, నానబాల రామకృష్ణ, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్ లు తెలిపారు. ఈ మహాసభను ఫెడరేషన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా, వారికి సంఘంతో సంబంధం లేదని ప్రచారం చేయడం అవివేకమని వారు స్పష్టం చేశారు. జిల్లా మహాసభల పేరుతో కొందరు వ్యక్తులు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నట్లు సమాచారం లభించిందని, టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో జరిగే ఏ వసూళ్లనైనా కఠినంగా ఖండిస్తున్నామని కమిటీ సభ్యులు హెచ్చరించారు. రాష్ట్ర, జిల్లా కమిటీల కాలపరిమితి ముగిసినా పదవుల్లో కొనసాగుతూ తప్పుడు ప్రకటనలు చేస్తున్న వారిని జర్నలిస్టులు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మహాసభలో జిల్లా కమిటీ పునర్వ్యవస్థీకరణ, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ స్కీమ్, అక్రిడేషన్ కార్డులు, మహిళా జర్నలిస్టుల పరిరక్షణ- హక్కులు వంటి ముఖ్య అంశాలపై చర్చించాలని నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టి.డబ్ల్యూ.జే.ఎఫ్ నాయకులు వంగా పుంగమ గౌడ్, కప్పల మధు, అమరబోయిన ఉపేందర్, కందరబోయిన కృష్ణ, కాసోజు శ్రీధర్, షకీల్, నజీర్, స్వర్ణ, అఖిల్, ప్రణయ్, హేమంత్, కాశి, శశి, శివకుమార్, అర్జున్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డు లక్ష్మీ శ్రీకాంత్ రెడ్డిలను గెలిపించండి

### గ్రామ పెద్దలు మహిళలు యువకులు కలిసి బలపరిచిన రైతుబిడ్డ.
### మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుపైన వేసి గెలిపించగలరు.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 12: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని నెర్రపల్లి గ్రామాలో రైతులు, మహిళలు. యువకులు కలిసి బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి బొడ్డు లక్ష్మీ శ్రీకాంత్ రెడ్డి లను గెలిపించాలని గ్రామస్తులు పెద్ద సంఖ్యలో కోరినారు. నెర్రపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి లక్ష్మీ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ. గ్రామంలో ఉన్న వీధి దీపాల సమస్యను,సీసీ రోడ్లో అదేవిధంగా మన గ్రామంలో ముఖ్యంగా ఉన్నటువంటి సెల్ ఫోన్ టవర్ సమస్యను గ్రామస్తులు అంతా కలిసి మీ ఆశీస్సులతో మమ్ములను గెలిపిస్తారని కోరుతూ, గ్రామంలో అన్ని వార్డులలో ఏ సమస్యలు ఉన్న నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ ప్రజల సమస్యల్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. నెర్రపల్లి గ్రామ ప్రజలకు ప్రధానమైనటువంటి సమస్య బస్సు సౌకర్యం అందుబాటులో లేదు. అసౌకర్యంగా ఉంది. మహిళా సాధికారత సాధించడం కోసం మహిళలకు పర్మినెంట్గా ఉపాధి అవకాశం కల్పిస్తామని అన్నారు. బాటసింగారం నుంచి దండుమైలారం నెరపెల్లి మీదుగా ఉన్న రోడ్డు గుంతల మయంగా ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉంది అని,అక్కడక్కడ చిన్నచిన్న గుంతలు ఉన్నాయి టూ వీలర్ ప్రయాణికులు ఫోర్ వీలర్ ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతూ మన గ్రామానికి ప్రయాణిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమస్యలన్నీ కూడా నెర్రపల్లి గ్రామ ప్రజలు మమ్మల్ని ఆదరిస్తారని ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం దొరుకుతుందని కోరుకుంటున్నాను. మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుపైన వేసి అధిక మెజార్టీతో గెలిపించగలరని మరొక్కసారి మనవి చేస్తున్నాను అన్నారు.


# ఆకుతోటపల్లి గ్రామ అభివృద్ధికి కత్తెర గుర్తుకు ఓటెయ్యాలి

### నిట్ట నారాయణ



ఆకుతోటపల్లిలో ప్రచారం చేస్తున్న నారాయణ, పడమటి శ్రీధర్ రెడ్డి.

ఆమనగల్లు నేటి శుభోదయ ప్రతినిధి: ఆకుతోటపల్లి గ్రామ అభివృద్ధి కోసం కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నిట్ట నారాయణ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆకుతోటపల్లి, గౌరారం గ్రామాలలో నారాయణ విస్తృత ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆశీర్వాదంతో సర్పంచ్గా గెలిచిన వెంటనే గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తానని నారాయణ తెలిపారు.నారాయణను గెలిపించుకునేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. ఆకుతోటపల్లి నుండి గౌరారం మీదుగా ముద్విన్ వరకు ఎమ్మెల్యే నిధుల నుండి బి టీ రోడ్డు వేయిస్తాని అన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజి, నీటి, వీది దీపాలు మరియు విద్యుత్ స్తంభాలు వేయిం చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాను అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు కార్డులు ఇప్పిస్తామన్నారు. గౌరారంకు ఆర్టీసీ బస్సులు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని/విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తానని తెలిపారు.గ్రామంలో పుట్టబోయే మహాలక్ష్మీలకు రూ? 10,000/- అందిస్తానని చెప్పారు. గ్రామంలో ఉన్న వయో వృద్ధులకు, గర్భిణీ స్త్రీ లకు ఆమనుగల్లు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి ఉచిత ప్రయాణం కల్పిస్తానని హామీ ఇచ్చారు. 18 సంవత్సరాలు నిండినటువంటి పేద యువతి/యువకులకు మరియు రైతులకు పోస్టాఫీసులో ప్రమాద భీమా కల్పిస్తానని పేర్కొన్నారు.



# ఆర్టీసీ బస్సులకు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు వితరణ



నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం. మండల కేంద్రమైన గోకవరం ఏపీఎస్ఆర్టీసీ డిపోలో ఉన్న బస్సుల అన్నిటికీ ఉచితంగా ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లు, అలాగే ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఆర్టీసీ డిపోలో పనిచేసే వారందరికీ వాళ్ళ ఐడి కార్డ్ ద్వారా ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం వారు 50% రాయితీపై రక్త పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం, సిబ్బంది, డి పి టి ఓ వై ఎస్ ఎన్ మూర్తి, డిపో మేనేజర్ మార్గరేట్ సుచరిత, ఏ ఎమ్ ఎఫ్ రాజు, ఎస్ టి ఐ అప్పారావు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# శామీర్ పేట బీ.సీ గురుకుల విద్యార్థుల ఫిర్యాదులు పట్టించుకోని అధికారులు..

### ప్రభుత్వ నిర్లక్ష్యంపై బీఆర్ఎస్వీ ఆగ్రహం ం
### పాఠశాల ముందు ధర్నా, కార్యకర్తల అరెస్ట్..

శామీర్ పేట, డిసెంబర్ 12 :(**నేటి శుభోదయ**): శామీర్ పేట బీ.సీ గురుకుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పోలీసులకు తెలియజేయగా అధికారులు పట్టించుకోకపోవడంపై బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస యాదవ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం పాఠశాలను సందర్శించింది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి పరిస్థితులను స్వయంగా పరిశీలించిన నేతలు అక్కడ





నెలకొన్న దిగజారిన పరిస్థితులను బయటపెట్టారు. బీసీ గురుకుల సొసైటీ జాయింట్ సెక్రటరీ మద్దిలేటి కూడా శామీర్ పేట పోలీస్ స్టేషన్‌ను చేరుకొని, విద్యార్థుల సమస్యలను తక్షణం పరిశీలించాలని కోరినా, అక్కడి అధికారులు స్పందించకపోవడం విద్యార్థుల్లో, సంఘాల్లో ఆగ్రహాన్ని రేపింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పాఠశాల వద్ద నిర్వహించిన ధర్నాను పోలీసులు అడ్డుకుంటూ, బీఆర్ఎస్వీ కార్యకర్తలను అరెస్ట్ చేశారు. అయితే ప్రజా సమస్యలపై మాట్లాడినందుకు అరెస్ట్ చేయడం పోలీసుల ఏకపక్ష వైఖరి అని బృందం తీవ్రంగా విమర్శించింది. ఈ సందర్భంగా నాయకులతో మాట్లాడిన విద్యార్థులు తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యార్థుల చేతనే పరిశుద్ధ పనులు, వంటపనులు చేయిస్తున్నారని పేర్కొన్నారు. చెప్పిన పనులు చేయకపోతే రబ్బరు పైపులతో కొట్టే సంఘటనలు జరుగుతున్నాయని వెల్లడించారు. మరి ముఖ్యంగా క్లాస్ రూమ్స్ పక్కనే ఉన్న మరుగు దొడ్లు అధ్వానంగా ఉండడం వల్ల దుర్వాసనతో చదవలేని పరిస్థితి ఏర్పడుతున్నట్లు తెలిపారు. అలాగే హాస్టల్ భోజనంపై కూడా విద్యార్థులు తీవ్రంగా స్పందిస్తూ, భోజనంలో రాళ్లు వస్తున్నప్పటికీ ఎవరూ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ. బీ.సీ వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్ గురుకుల పాఠశాలలను పూర్తిగా గాలికి వదిలేశారు. సమీక్షలు జరపకపోవడమే కాకుండా, అధికారులు పూర్తిగా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారు అని మండిపడ్డారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం మరోసారి నిర్లక్ష్యం కొనసాగిస్తే సచివాలయాన్ని ముట్టడించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ మధుకర్ రెడ్డి, విద్యార్థి నాయకులు యశ్వంత్ గుప్తా, బత్తిని ప్రశాంత్ గౌడ్, విశాల్, యాద క్రాంతి, నితీష్, కళ్యాణ్, చంద్రకాంత్, షోయబ్, అబీ ముదిరాజ్, ఆనంద్, నందు గౌడ్,కరణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ మెంబర్షిప్ డ్రైవ్ ను విజయవంతం చేయండి

### జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు

ఖమ్మం, నేటి శుభోదయ ::: టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ "కార్యవర్గ సమావేశం" టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ టీఎన్జీవోస్ యూనియన్ మెంబర్షిప్ డ్రైవ్ ను విజయవంతం చేయాలని,2026 సంవత్సరానికి సంబంధించిన నూతన డైరీని మీ అందరి సహకారంతో రూపొందించి, అతి త్వరలోనే మీ ముందుకు తీసుకువస్తామని అదేవిధంగా రాష్ట్ర సంఘం మరియు జిల్లా సంఘం పిలుపు ఇచ్చే ఏ కార్యక్రమానికైనా యూనియన్ బాధ్యులు, ప్రాథమిక సభ్యులు విరివిగా పాల్గొంటూ యూనియన్






కార్యకలాపాలను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ యూనియన్ కార్యకలాపాల్లో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనాలని, అందరూ బాధ్యతగా యూనియన్ మెంబర్షిప్ తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా హాజరైన కార్యవర్గ సభ్యులు ఈ క్రింది ఎజెండా అంశాలపై మాట్లాడుతూ ఈ కింది నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. 2026 సంవత్సరం మెంబర్షిప్ డ్రైవ్ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. 2026 సంవత్సరం డైరీ అండ్ క్యాలెండర్ ముద్రణపై తగు సలహాలు, సూచనలు చేశారు. జిల్లా కమిటీ నుండి రిటైర్డ్ , ట్రాన్స్ఫర్ అయిన కార్యవర్గ సభ్యుల స్థానాలను నూతన సభ్యులతో భర్తీ చేసే అంశంపై నిర్ణయాలు తీసుకున్నారు. టీఎన్జీవోస్ కేంద్ర సంఘం



పిలుపు మేరకు చేపట్టాల్సిన కార్యక్రమాలు అమలు చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న డి.ఏ లు, పెండింగ్ బకాయిలు, ఇ.హెచ్.ఎస్ కార్డులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కార్యవర్గ సమావేశం తీర్మానించింది. ఈ యొక్క సమావేశంలో టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘ నాయకులు జెడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్, గంగవరపు బాలకృష్ణ, అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారి వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, శ్రీధర్ సింగ్, ఎస్.లలిత కుమారి, సహాయ కార్యదర్శులు ఎస్.రాధిక రెడ్డి, తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్రశేఖర్, హరికృష్ణ కోణార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమల శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.విజయ, ఈ.రవిచంద్ర , ఖమ్మం నగర అధ్యక్ష,కార్యదర్శులు బెజ్జంకి ప్రభాకరాచారి, పోలవరపు ఆంజనేయులు వైరా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్, అనంతరాములు, కల్లూరు అధ్యక్ష కార్యదర్శులు విజయ్, పెద్ద పుల్లయ్య, సత్తుపల్లి అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ, చైతన్య రఘునాథపాలెం అధ్యక్ష కార్యదర్శులు వీరన్న, శ్రీనివాసరావు మధిర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస రావు, రజనీకాంత్ రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సైదులు, లింగమూర్తి నేలకొండపల్లి అధ్యక్ష కార్యదర్శులు అవినాష్, రవి కుమార్ హాస్టల్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, అబ్దుల్ ముఖిత్, ఎన్.రవి, రాజు, దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్లలో లేని కొత్త సంస్కృతి వస్తున్నది !

### జిల్లా కేంద్రంగా ఎదుగుతున్న బాపట్లకి ఇది అత్యంత ప్రమాదకరం!
### మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి






బాపట్ల నీటి శుభోదయ డిసెంబర్ 12:ప్రశాంతమైన వాతావరణం ఉండే బాపట్లలో ఇటువంటి అలజడి ఎప్పుడు ఎరగనిది! నిన్న అర్ధరాత్రి వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు, వైఎస్ఆర్సిపి జిల్లా దివ్యాంగులు విభాగం అధ్యక్షులని అర్ధరాత్రి వెళ్లి కనీసం కారణం చెప్పకుండా కుటుంబ సభ్యులకి వివరం తెలియకుండా వారిని కస్టడీలోకి తీసుకోవటం తీవ్రమైన విషయం. ఇటువంటి సంస్కృతి రేపు మేం పరిపాలనలోకి వస్తే తర్వాత ఇంకోకరు పరిపాలనలోకి వస్తే ఇట్లనే వ్యవహరించాల్సి వచ్చే తీరుగా తయారయ్యేటట్టుంది. ఈ ప్రాంతంలో, మాచర్లలో జరుగుతున్న నిరసనకు అసలు సమీకరణ జరుగుతున్నదా... అటువంటిది ఏమన్నా సూచనలు ఉన్నాయా... అని కనీసం తెలుసుకోకపోవడం ఇంటిలిజెన్సీ వైఫల్యం. మాచర్లలో బలంగా ఉన్న మా పార్టీకి ఇంత దూరం నుంచి జన సమీకరణ అవసరమే లేదు. ఈరోజు యావత్ నియోజకవర్గం ఆందోళన గురి అయ్యేటట్టుగా చేసింది పోలీస్ శాఖ. పోలీస్ శాఖ మరింత బాధ్యత వ్యవహరించాలి. ప్రజలకు ధీమా ఇవ్వాల్సిన మీరే ఇలా అలజడి గురి చేస్తే ఎలాగా అర్ధరాత్రి వచ్చి నాకు కూడా నోటీసులు ఇచ్చారు. బాపట్ల ఇన్నేళ్ల నా రాజకీయ జీవితంలో ఇలాంటి సంస్కృతిని ఇప్పుడే చూస్తున్నాను. ఇటువంటి సంస్కృతిని కొనసాగించవద్దని పోలీస్ శాఖని కోరుతున్నాను.

# అనారోగ్యంతో మృతి చెందిన మహిళ అంత్యక్రియలు పూర్తిచేసిన

### మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



యాడికి డిసెంబర్ 12 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండలంలోని చింతలాయపల్లి గ్రామంలో నివసిస్తున్న సికాయ మద్దెమ్మ అనే వృద్ధ మహిళ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మద్దెమ్మ కు కొడుకులు లేరు, కూతురు ఒక్కతే ఉండడం మద్దెమ్మ అంతక్రియలు పూర్తి చేయడానికి ఎవరు లేకపోవడంతో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి సమాచారం ఇవ్వడం జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు యాడికి నుంచి చింతలాయపల్లి గ్రామానికి వెళ్లి మద్దెమ్మ అంత్యక్రియలను వారి సాంప్రదాయ పద్ధతిలో పూర్తి చేయడం జరిగింది. అంత్యక్రియల కార్యక్రమం పూర్తి చేయడానికి అయిన వాళ్ళు లేక ఇబ్బంది పడుతున్న వారికి అన్ని ముందుండి కార్యక్రమాలు చేస్తున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మద్దెమ్మ మనవడు కంబగిరి తెలిపారు. ఈ అంతిమ కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు చందగాని ధ్రువ నారాయణ, చింతా నరసింహ, హరీష్ బాయ్ పాల్గొనడం జరిగింది..

# ఘనంగా మామిడి అయ్యప్ప జన్మదిన వేడుకలు

### ప్రముఖ వ్యాపారవేత్త కర్రి సూరారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం




నేటిశుభోదయ-గోకవరం.: మండల కేంద్రమైన గోకవరం గ్రామానికి చెందిన యువ నాయకుడు, బీజేపీ యంగ్ లీడర్, ప్రజల్లో మంచి పేరున్న మామిడి అయ్యప్ప జన్మదిన వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా ప్రముఖ వ్యాపారవేత్త కర్రి సూరారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అయ్యప్ప జన్మదినం సందర్భంగా సూరారెడ్డి వారి వ్యాపార ప్రాంగణంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అయ్యప్పను శాలువతో సత్కరించి, ఆయన సేవాభావాన్ని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, అభిమానులు అయ్యప్పకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తమకు మామిడి అయ్యప్పతో ఎన్నో సంవత్సరాలుగా అన్నదమ్ముల వంటి స్నేహ బంధం ఉందని, ఆయన ప్రజాభిమానానికి, సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన మద్దతు ఉంటుందని సూరారెడ్డి తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ సమీక్షా సమావేశంలో పాల్గొన్న

### మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ



యాడికి డిసెంబర్ 12 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న సమీక్ష సమావేశానికి తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరు కావడం జరిగింది. ఈ సమీక్ష సమావేశానికి తెలుగుదేశం యాడికి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ పాల్గొనడం జరిగింది. ఇంకా ఈ సమావేశంలో తాడపత్రి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పరిమి శ్రీహరి, పెద్దవడుగూరు మండల కన్వీనర్ నాగేశ్వర్రెడ్డి, పెద్దపప్పూరు మండల కన్వీనర్ లోకనాథ్ రెడ్డి తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో తాడపత్రి తెలుగుదేశం పార్టీ నాకు బలోపేతానికి కృషి చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలని, మండలంలోని ప్రతి నాయకుడు, కార్యకర్తను కలుపుకొని పోయేలా చూసుకోవాలని తెలిపారు..



# కొండపాక గ్రామ అభివృద్ధి మా బాధ్యత

బొద్దుల సుష్మ తిరుపతి



సిద్దిపేట నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా కొండపాక గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన బొద్దుల సుష్మ తిరుపతి పోటీలో ఉన్నారు. శుక్రవారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు రావడం జరుగుతుందని, గత పాలకుల పరిపాలనలో కొండపాక గ్రామం పూర్తిగా విధ్వంస గ్రామంగా మారిందని, గ్రామంలోని పురాతన ఆలయాలను, గ్రామంలోని పురాతన బురుజును నేలమట్టం చేసి గ్రామాన్ని నాశనం చేశారని మడ్డిపడ్డారు. గ్రామ సర్పంచ్ గా మమ్మల్ని గెలిపిస్తే గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి, గ్రామ అభివృద్ధితోపాటు గ్రామంలోని పురాతన ఆలయాలను, బురుజును పునర్నిర్మిస్తామని, అలాగే పెండింగ్లో ఉన్న రోడ్లను పూర్తి చేస్తామని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దామని హామీ ఇస్తున్నామన్నారు.



కొండపాక గ్రామస్తులందరూ ముఖ్యంగా మహిళలు, యువత పార్టీలకతీతంగా మీ అమూల్యమైన ఓటు లేడీస్ పర్స్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. అనంతరం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల ప్రశాంత్ మాట్లాడుతూ కొండపాక గ్రామ సర్పంచిగా అభ్యర్థిగా బొద్దుల సుష్మ తిరుపతిని బేర్స్ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిందని వారికి మేము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, బొద్దుల సుష్మ తిరుపతి చదువుకున్న వ్యక్తులని వారికి గ్రామంపై, గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని వారిని గెలిపిస్తే గ్రామం అభివృద్ధి రంగంలో ముందుకు సాగుతుందని, గత పాలకుల వలన కొండపాక గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. గ్రామంలోని పురాతన ఆలయాలను, చారిత్రక కట్టడాలను నేలమట్టం చేసిన ఘనత గత పాలకులదే అని ఎద్దేవా చేశారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం ఇంటింటి ప్రచారంలో ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని, మన గ్రామం అభివృద్ధి రంగంలో ముందుకు సాగాలంటే గ్రామ ప్రజలందరూ బొద్దుల సుష్మ తిరుపతిలకు కేటాయించిన లేడీస్ పర్సు గుర్తుపై ఓటు వేసి మెజార్టీతో గెలిపించగలరని కోరారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంజయ్ కృష్ణ, బిఆరెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సింగాటం రాములు, పోయిల శ్రీనివాస్, ఘనపురం రాజు, సత్తిలింగం, రవితేజ, వేణు, భిక్షపతి, రమేశ్, యాదగిరి, శ్రీధర్, నాగరాజు, జయంత్, చరణ్, వెంకటేష్, గ్రామ యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యువి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవ భారతి అవార్డులు ప్రధానం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 12 నేటి శుభోదయ: యువి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలో వివిధ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన వారికి సేవ భారతి అవార్డులకు ఎంపిక చేసినట్లు సృజన్ తెలిపారు.క్రీడారంగంలో ఎంతో మంది క్రీడాకారులకు ప్రోత్సహిస్తూ,వారికి క్రీడలో అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూన్న మీసాల ప్రశాంత్ కి ఉత్తమ ప్రతిభ గల కోచ్ గా అవార్డ్ కు ఎంపిక చేసి అవార్డ్ ను జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య చేతుల మీదుగా అవార్డ్ అందజేశారు.ఈ సందర్భంగా అవార్డు అందుకున్న మీసాల ప్రశాంత్ ని జిల్లా తైక్వాండో సంఘం,ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు అజ్మాత్ ఖాన్,వైస్ ప్రెసిడెంట్ సుభాష్,మురళి,శ్రీనివాస్,సంతోష్,నాగరాజు,పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు సీనియర్ క్రీడాకారులు అభినందించినారు.

## ఏపీఎన్ జి జివోఎస్ అసోసియేషన్ ఎన్నికల ఏకగ్రీవం



నేటిశుభోదయ-గోకవరం.: తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ యూనిట్ ఏపీ ఎన్ జి జి ఓ ఎస్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియ కోరుకొండ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా పి రాజేష్, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా పి ఆనందరావు వ్యవహరించారు. ఒక్కొక్క నామినేషన్ రావడంతో అసోసియేషన్ ఎన్నికల ఏకగ్రీవంగా జరిగింది. కమిటీ అధ్యక్షురాలుగా ఎం ఝాన్సీ, సహాయ అధ్యక్షులుగా బి ఎల్లయ్య,ఉపాధ్యక్షులుగా ఎండి షాజహాన్, పి. శ్యామల సతీష్ బాబు. వై రాజేష్, కార్యదర్శి గా డి రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శిగా డి బాబ్జి, పి శ్రీనివాసరావు, కే ప్రభావతి, కే వసుధ, కోశాధికారిగా ఎస్ కె సత్తార్ ఏకంగా ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులను ఏపీ ఎన్జీవో ఎస్ అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా కమిటీ చైర్మన్ మీసాల మాధవరావు, కన్వీనర్ పి అనిల్ కుమార్,కో చైర్మన్ సేవ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర జేఏసీ కార్యదర్శి వేణు మాధవరావు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై సత్యమూర్తి, విజయకృష్ణ, వల్లి, చల్లంగి త్రినాథ్, సూర్య కుమార్, సత్యవతి, చటర్జీ పాల్గొన్నారు.

## బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి హేమలత శ్రీహరి గెలుపు దిశగా

ఉంగరం గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించగలరు.

నర్రపల్లి గ్రామం అభివృద్ధి నా లక్ష్యంగా పనిచేస్తాను.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 12: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని నెర్రపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి హేమలత శ్రీహరి మాట్లాడుతూ, నెర్రపల్లి గ్రామంలో ఉన్నటువంటి గ్రామ సమస్యలు,గతంలో ఉన్నటువంటి వాళ్లు వార్డుల వారిగా సమస్యలు ఏమాత్రం పట్టించుకోలేదని అభివృద్ధి లక్ష్యంగా మేము పనిచేస్తామని అన్నారు. గ్రామ ప్రజలకు సర్పంచి ఎన్నికల ద్వారా కోరుతున్నాను. గతంలో రెండుసార్లు పోటీ చేసి ఓడిపోయాను కాబట్టి ఈసారి మాకు కచ్చితంగా అవకాశం ఇస్తారని ఆశిస్తున్నాను. ప్రజల సమస్యలు నెర్రపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున ఉన్నాయి.అండర్ డ్రైనేజ్ వ్యవస్థ అలాగే వీధి దీపాల సమస్యలు. సీసీ రోడ్ల సమస్యలు. వాటర్ సమస్యలు గతంలో ఉన్నటువంటి అభ్యర్థులు ఎంత అభివృద్ధి చేశారనేది మీ కళ్ళముందే కనిపిస్తుంది. కనుక గ్రామ ప్రజలు ఈసారి మీ ఆశీస్సులతో మమ్మల్ని ఆదరించగలరని మరొకసారి దండం పెట్టుకుంటున్నాము. మన గ్రామంలో 8 వార్డులు, ఒక వెయ్యి 50 మంది ఓటర్లు. వార్డుకు 130 ఓట్ల చొప్పున మన గ్రామ ఓటర్ మహాశయులు చేతిలో అవకాశముంది. కనుక ఈసారి మా గుర్తు ఉంగరం గుర్తు, ఉంగరం గుర్తు మీద మీ అమూల్యమైన ఓటు వేసి మమ్మల్ని ఆదరిస్తారని కోరుకుంటున్నాను.



# బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన ముగ్గురు మంత్రులు

హోం మంత్రి అనిత,రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్,గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి లు పరామర్శ. బాధితులను ఆదుకుంటామని భరోసా..

చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): చింతూరు మండలంలోని ఘాట్ రోడ్డులో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన 9 మంది మృతుల కుటుంబాలను, గాయపడ్డ క్షతగాత్రులను ముగ్గురు రాష్ట్ర మంత్రులు పరామర్శించారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపుడి అనిత, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇంఛార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యరాణి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డిలతో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరిషాదేవిలు చింతూరు - మారేడుమిల్లి ఘాట్



రోడ్డులో జరిగిన బస్సు ప్రమాద ఘటనస్థలాన్ని సందర్శించి పరిశీలించడంతో పాటు చింతూరు సీహెచ్‌సీలో ఉన్న మృతుల కుటుంబ సభ్యులను, గాయపడ్డ క్షతగాత్రులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

### ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుంది

బస్సు ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు రాష్ట్ర




ప్రభుత్వం అండగా ఉండటంతో పాటు ఆదుకుంటుందని రాష్ట్ర మంత్రులు పేర్కొన్నారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబ



సభ్యులను, క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంధిని వ్యక్తం చేశారని వారు తెలిపారు. ఆసుపత్రిలో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు ఇతర వైద్యశాలలో వైద్యం అందించేందుకు సిద్దంగా ఉందన్నారు. మృతదేహాలను స్వస్థలాలకు చేర్చడంతో పాటు క్షతగాత్రులను భద్రంగా ఇళ్ళకు చేర్చడానికి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఏఎస్ఆర్ జిల్లా కలెక్టర్, ఎస్పీలు పర్యవేక్షణలో వారి వారి స్వస్థలాకు పంపేందకు ఏర్పాట్లు చేస్తున్నామని చిత్తూరు జిల్లా కేంద్రానికి వెళ్ళిన తరువాత అక్కడ నుండి వారి



స్వగ్రామాలకు పంపించడానికి చిత్తూరు జిల్లా కలెక్టర్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు.

### మృతుల కుటుంబాలకు రూ. 7 లక్షల ఏక్స్‌గ్రేషియా

చింతూరు - మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో జరిగిన ఘోర ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలతో పాటు గాయపడ్డ క్షతగాత్రులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు రాష్ట్ర హోంమంత్రి వంగలపుడి అనిత తెలిపారు. మృతి చెందిన మృతుల కుటుంబాలకు రాష్ట్రం ప్రభుత్వం రూ. 5 లక్షలు, కేంద్ర




ప్రభుత్వం రూ. 2 లక్షలు మొత్తం రూ. 7 లక్షలు ఒక్కొక్క మృతుని కుటుంబానికి ఏక్స్‌గ్రేషియా ప్రకటించడం జరిగిందన్నారు. అదే విధంగా తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రులకు ప్రభుత్వం రూ. 2 లక్షలు, స్వల్పంగా గాయపడ్డ క్షతగాత్రులకు రూ. 50 వేలు ఏక్స్‌గ్రేషియా ప్రకటించడం జరిగిందన్నారు.

# రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల కోసం డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్

ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 12 నేటి శుభోదయ: గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండవ విడత ఎన్నికలు నిజామాబాదు డివిజన్ పరిదిలో జరగనున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పీ.ఎస్.,డిచ్పల్లి సర్కిల్ కార్యాలయంలో సంబంధిత పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించాలని తెలియజేశారు.ప్రధానంగా నిజామాబాదు డివిజన్ పరిధిలో గల సమస్యాత్మకమైన, అతిసమస్యాత్మక మైనటువంటి పోలింగ్ స్టేషను గుర్తించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.ప్రతీ పోలింగ్ కేంద్రానికి నిర్దిష్ట దూరంలో మార్కింగ్ చేయించి,ప్రచారం,గుర్తులను ప్రదర్శించడం నివారించాలని అన్నారు.అవసరాన్ని బట్టి స్ట్రైకింగ్ ఫోర్స్ సేవలను వినియోగించుకొని గుంపులను చెదర గొట్టాలని అన్నారు.ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు,మద్యం,మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేకుండా అంతర్ రాష్ట్ర,అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.విలేజ్ పోలీసు అధికారులు(వీ పి ఓ)ఆయా గ్రామలపై నిఘా ఉంచి,ముందస్తు సమాచారాన్ని సేకరించి,ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని అధికారులకు తెలియజేసారు.ఎన్నికల రోజు సిబ్బంది తెల్లవారుజామునే తమకు




కేటాయించి నటువంటి పోలింగ్ బూతు యందు సక్రమమైన విధులు నిర్వహించాలని,ఎన్నికల తర్వాత ఓట్ల లెక్కింపు కార్యక్రమం మొత్తము పూర్తి అయ్యేవరకు ఎవరు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని,ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించే విధంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని విధినిర్వహణలో ఎలాంటి లోపాలు ఉన్న అట్టి సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నిజామాబాదు ఏ.సి.పి వెంకట్ రాజా రెడ్డి,నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్,నిజామాబాద్ సౌత్ రూరల్ సీఐ సురేష్,డిచ్పల్లి సీఐ వినోద్,ధర్పల్లి సిఐ బిక్షపతి,నిజామాబాద్ రూరల్ ఎస్హెచ్ఓ శ్రీనివాస్,డిచ్పల్లి ఎస్సై ఆసిఫ్,జక్రంపల్లి ఎస్సై మహేష్,ఇందల్వాయి ఎస్సై సందీప్,మాక్లూర్ ఎస్సై రాజశేఖర్,సిరికొండ ఎస్సై రామకృష్ణ,ధర్పల్లి ఎస్సై కళ్యాణి,ముగ్పాల్ ఎస్సై సుస్మిత తదితరులు పాల్గొనడం జరిగింది.

# మంథని మండల ప్రజలకు ధన్యవాదములు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్



మంథని రూరల్, డిసెంబర్-12, నేటిశుభోదయ: మంథని మండల ప్రజానీకానికి మండల కాంగ్రెస్ పార్టీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు. మంథని మండలంలోని దాదాపుగా పూర్తిస్థాయిలో సర్పంచ్లను మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, దుద్దిళ్ళ శ్రీనుబాబు ల నాయకత్వంలో పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకం ఉంచి గెలిపించినందుకు మనస్ఫూర్తిగా మేము శిరసా వహించి ప్రజలకు సేవ చేస్తామని కోరుకుంటున్నాం. మీ ఆదరభిమానాలు కాంగ్రెస్ పార్టీ పై ఎల్లప్పుడూ ఉండాలని ఆశిస్తూ గెలుపులో భాగస్వామ్యమైన పట్టణ, మండల స్థాయి నాయకులకు ఎస్సీ,బీసీ, మైనారిటీ, యూత్ కాంగ్రెస్, పార్టీ అనుబంధ సంఘాలకు, సోషల్ మీడియా మిత్రులకు, పత్రిక విలేకరులకు అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మంథని మండలం అధ్యక్షులు ఆయిలి ప్రసాద్.

# యాప్స్ భారం తగ్గించి ఉద్యోగ భద్రతా కల్పించండి

చిత్తూరులో కదం తొక్కిన అంగనవాడి కార్యకర్తలు




పులిచెర్ల, డిసెంబర్ 12,(నేటి శుభోదయ) :యాప్స్ భారం తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ శుక్రవారం చిత్తూరులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు కదం తొక్కారు. ఈ సందర్భంగా ఏఐటీయూ సి నాయకులు ప్రేమ.. కోదండయ్య మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలకు వివిధ రకాల యాప్స్ తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డేటా సౌఖ్యం లేకుండా కష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం అంగనవాడి సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పులిచర్ల మండలం నుంచి నాయకురాలు ప్రేమలత, మొబీనా, శ్యామల, సుజాత, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ప్రపంచ మానవ హక్కుల దినం వేడుకలు



పులిచెర్ల, డిసెంబర్ 12,(నేటి శుభోదయ) :ప్రపంచ మానవ హక్కుల దినం పులిచెర్ల మండలం వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ బండి పార్వతి ఆధ్వర్యంలో మంగళంపేట ఎస్టి కాలనీ నందు జరపడం జరిగింది. ఆదివాసి , దళిత మహిళలు మైనార్టీ మహిళలు అసంఘటిత కార్మికులు హక్కులు మానవ హక్కులే. రాజ్యాంగ నిర్మాత కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆధ్వర్యంలో రచించిన భారత రాజ్యాంగం తుంగతుక్కుతున్నారు. కులాలు మతాలు భాషలు సంస్కృతులు మధ్య సంగీభావం ఏర్పడింది మన దేశంలో మతతత్వం వాదానికి పెంపొందిస్తూ రాజ్యాంగాన్ని నిరువీయోగం చేస్తుంది. 77 సంవత్సరం స్వాతంత్ర భారత దేశంలో రాజ్యాంగ చట్టాలు భూసంస్కరణ అమలులో 65% భూములు రాజ్యాధికారంలో ఉంది. మహిళలను బానిసల్లాగా చూసేవారు రాజ్యాంగం ప్రకారం మహిళలు స్వేచ్ఛగా చదువులో ఉద్యోగాల్లో ఒంటరిగా తిరగడం స్వేచ్ఛ కల్పించినది మహిళలపై బాల్య వివాహాలు ఎక్కువ జరిగేవి బానిసత్వాలు ఎక్కువ ఉండేవి రాజ్యాంగం ప్రకారం ప్రస్తుతం కులమత దాడులు దౌర్జన్యాలు దోపిడీలు స్త్రీలపై హింస కొంతవరకు మరుగున ఉన్నాయి ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి, నందిని, గాయత్రి, రాధా , వెంకటమ్మ మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

# బుగ్గ వాగును పరిశీలించిన

పల్నాడు కలెక్టర్ కృత్తికా శుక్ల...



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ డిసెంబర్ 12 : నేటి శుభోదయ: పల్నాడు జిల్లా దుర్గి మండలం సమీపంలో ఉన్న బుగ్గవాగును శుక్రవారం పలనాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల పరిశీలించారు ఈ సందర్భంగా నీటి సామర్థ్యం తదితర వివరాలను చిన్న నీటిపారుదల అధికారులను నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ కమిటీ చైర్మన్ పోనుకూరి కాంతారావును అడిగి తెలుసుకున్నారు కాల్వకు సంబంధించిన గేట్లు మరమ్మతులు గురై నీరు వృధా కావటానికి గమనించి అధికారులను అడిగారు సంబంధించిన గేట్లు వాటి మరమ్మతులు చేసేందుకు ప్రతిపాదన పంపినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా మ్యాప్ సహాయంతో బుగ్గ వాగు సరిహద్దులు దానికి సంబంధించిన వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. శ్యామరాజపురం గ్రామానికి చెందిన పలువురు ప్రజలు కుడి కాలువపై వంతెన ఏర్పాటు చేయాలని వంతెన లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దుర్గి వెల్దుర్తి మండలాలకు చెందిన ప్రజలు రెవెన్యూ డివిజన్ కేంద్రం గురజాలకు రావాలంటే 30 కిలోమీటర్లు అదనంగా మాచర్ల మీదుగా రెంటచింతల గురజాల రావాల్సి వస్తుందన్నారు ఈ విషయాలను అధికారులతో ఆమె చర్చించారు. కార్యక్రమంలో మహిళా ఇరిగేషన్ ఈ ఈ. మల్లికార్జున్ డి ఈ పుల్లయ్య జేఈ శివయ్య, ఆర్డీవో మురళి, దుర్గి ఎమ్మార్వో కరుణ కుమార్ ఎంపీడీవో సుగుణ తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ వైద్యశాల నందు జరిగిన సార్వత్రిక ఆరోగ్య రక్షణ దినోత్సవ కార్యక్రమం



మాచర్ల ఆర్ సి ఇన్చార్జి డిసెంబర్ 12:నేటి శుభోదయ: సార్వత్రిక ఆరోగ్య రక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పల్నాడు జిల్లా మాచర్ల ప్రభుత్వ వైద్యశాల నందు మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో మాచర్ల న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రజలందరికీ వైద్యం అందుబాటులో ఉంచవలసిన అవసరం ఉంది. ప్రజలకు ఆరోగ్య సేవలను చౌకగా సకాలంలో అందించాలనే ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ తొలిసారిగా ఒక తీర్మానం చేయడం జరిగింది. ఆ తీర్మానం చేసినటువంటి డిసెంబర్ 12న ప్రతి సంవత్సరం సార్వత్రిక ఆరోగ్య రక్షణ దినోత్సవం గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. కాబట్టి వైద్యులు ప్రజలు ఆర్థిక స్థితిగతులను గమనించి వారికి సాధ్యమైనంత వరకు వైద్య వైద్య సేవలు అందించవలసిన బాధ్యత డాక్టర్ల పై ఉందన్నారు. కాబట్టి డాక్టర్లు ఈ సామాజిక బాధ్యతను శ్రద్ధతో నిర్వర్తించి ప్రజలందరికీ ఆరోగ్యాన్ని అందుబాటులోకి తీసుకురావలసిందిగా కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ మాట్లాడుతూ సమాజంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు వర్తమాన కాలంలో వైద్యం చాలా ఖరీదు అంశంగా మారిందని, కాబట్టి డాక్టర్లు తమ సేవలను పేద,బడుగు, బలహీన వర్గాల వారికి నిత్యం అందుబాటులో ఉంచి వైద్యో నారాయణ హరి నానుడిని నిజం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల ప్రధాన వైద్యుడు కె.ఆచారి, మాచర్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వై.రమేష్ బాబు, కార్యదర్శి పి.అనిల్ కుమార్ పాల్గొన్నారు.



# నెర్రపల్లి సర్పంచ్ అభ్యర్థి ధనలక్ష్మి కృష్ణ గౌడ్లను అధిక మెజార్టీతో గెలిపించండి

### కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుర్తు కత్తెర గుర్తు.

### కత్తెర గుర్తుకే ఓటేద్దాం నెర్రపల్లి సమస్యలను కట్ చేద్దాం.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 12: ఇబ్రహీంపట్నం మండల పరిధిలో నెర్రపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తాళ్ల ధనలక్ష్మి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, మన గ్రామంలో ప్రధానమైన సమస్యల్ని పరిష్కారం చేసుకునే దశగా గ్రామ ప్రజలు ముందడుగు వేస్తారని కోరుకుంటున్నాను. ముఖ్యమైన సమస్య సెల్ టవర్ మన గ్రామంలో లేకపోవడం ఎంతో బాధాకరమని అన్నారు. అదేవిధంగా మన గ్రామంలో సీలింగ్ పట్టా భూములు ఇప్పటివరకు పేద ప్రజలకు పంచకుండా గత ప్రభుత్వం చేసినటువంటి తప్పిదాల వల్ల నెర్రపల్లి గ్రామ ప్రజలుఇప్పటికీఅనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 63 ఎకరాల సీలింగ్ భూమిలో





సాగు చేసుకుంటున్నా పేద ప్రజలు, ఆ భూమి మీద ఆధారపడి జీవిస్తున్న రైతులు రైతు కుటుంబాలు 63 ఉండగా ఇప్పటికీ వాళ్లకు ఎలాంటి పట్టాలు ఇవ్వకుండా గతంలో ఉన్న ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది అన్నారు. ఈ సమస్యలన్నింటినీ మనం సాల్వ్ చేసుకోవాలి అంటే ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే సాధ్యమవుతుందని అన్నారు. నెర్రపల్లి గ్రామం అభివృద్ధి లక్ష్యంగా మేము పనిచేస్తామని మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తారని మీ ఆశీస్సులు మాకు ఉంటాయని కోరుకుంటున్నాను అన్నారు.

# శ్రీ సిమెంట్ యాజమాన్యం సారధ్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ డిసెంబర్ 12 : నేటి శుభోదయ: పల్నాడు జిల్లా కారంపూడి మండలం, కాచవరం గ్రామంలో శ్రీ సిమెంట్ యాజమాన్యం సారథ్యంలో (సిఎస్ఆర్) అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు వితరణ చేశారు. గురువారం కాచవరం గ్రామంలో సుమారు రూ 3లక్షలతో ఏర్పాటు చేసిన నూతన మినరల్ వాటర్ ప్లాంట్ ను శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం నూతన ప్రారంభోత్సవం చేశారు. అనంతరం గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు క్రీడల్లో భాగంగా క్రీడ పరికరాల కిట్లును అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం మాట్లాడుతూ సి ఎస్ ఆర్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే మండలంలోని కొన్ని గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇంకా అభివృద్ధి చేసే కార్యక్రమాలను కూడా త్వరలో స్వీకారం చుట్టూ ఉన్న మని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిమెంట్ యాజమాన్యం పెద్దలు కె. శ్రీనివాసరావు,ఎస్. లక్ష్మీనారాయణ, రహీం, ఎస్. గురవయ్య, బి. సురేష్,జె. అనిమి రెడ్డి, గ్రామ పెద్దలు, పాలుగోన్నారు.

# ప్రజల ఆశీర్వాదంతో విజేతగా మీసాల సప్న సదానందం

### ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తొమ్మిదో వార్డు సభ్యులు మీసాల స్వప్న సదానందం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 12 : రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం గూడూరు గ్రామపంచాయతీ ఎన్నికల్లో తొమ్మిదో వార్డు సభ్యుడిగా ఘన విజయం సాధించిన మీసాల స్వప్న సదానందం తన విజయానికి కారణమైన ప్రతి ఓటరుకు వార్డు ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు తన విజయం ప్రజల ఆశీర్వాదంతోనే సాధ్యమైందని చెప్పిన స్వప్న సదానందం నా వార్డు అభివృద్ధి నా తొలి కర్తవ్యము మీరు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాను పారదర్శకంగా నిష్పక్షపాతంగా ప్రజలకు అందుబాటులో ఉంటాను అని పేర్కొన్నారు తొమ్మిదో వార్డులో ఎన్నికల వాతావరణం ప్రశాంతంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో జరిగినట్లు తెలిపారు విజయం అనంతరం వార్డు ప్రజలు స్థానిక పెద్దలు యువత మహిళలు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి అభినందనలు తెలిపారు స్వప్న సదానందం మాట్లాడుతూ ఎవరినీ వదిలిపెట్టకుండా ప్రతి ఇంటి అభివృద్ధి కోసం పనిచేస్తాను ప్రజలు ఇచ్చిన తీర్పు నా బాధ్యతను మరింత పెంచింది అని తెలిపారు వార్డు అభివృద్ధి పౌర సదుపాయాల మెరుగుదల శుభ్రత రోడ్ల మరమ్మత్తులు మహిళల సంక్షేమం వంటి అంశాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులదే సర్పంచుల మొదటి హవా:డిసిసి అధ్యక్షుడు నాగేష్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 12 నేటి శుభోదయ: శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో మొదటి విడతలో 184 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరిగితే అందులో సుమారు 140 స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరిగిందని ఇది జిల్లా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలన పై ఉన్న నమ్మకమని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలో ప్రజా పాలన అందిస్తూ ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించడం జరిగిందని,ఈ సందర్భంగా సర్పంచులుగా గెలిచిన అభ్యర్థులకు అభినందనలు తెలుపుతూనే వారి విజయానికి కారకులైన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇల్లులేని పేద ప్రజలకు ఇల్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయలు అందించడం జరుగుతుంది అని,ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటికే ఎన్నో అందించడం జరిగిందని,కానీ గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు టీఆర్ఎస్ నాయకులు డబుల్ బెడ్ రూమ్ పేరుతో ప్రజల వద్ద కమిషన్లు తీసుకున్నారని నగేష్ రెడ్డి అన్నారు.అదేవిధంగా రైతుల కొరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందని,సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరిగిందని,రైతు భరోసా పేరుతో ఎకరానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు అందించడం జరుగుతుంది అని,మహిళల కొరకు మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు సౌకర్యం అందిస్తున్నామని,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని,మళ్లీ తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని టిఆర్ఎస్ పాలనలో ఏ రోజు కూడా రేషన్ కార్డులు అందించలేదు అని ఈ సందర్భంగా తెలిపారు.అదేవిధంగా ప్రతి ఇంటికి గృహ జ్యోతి పేరుతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని,500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి లాగి వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేసి పాలనను గాడికి వదిలేసిన వ్యక్తి కెసిఆర్ అని పేర్కొన్నారు.సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చినప్పుడు 14 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని 10 సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం 84 లక్షల కోట్ల అప్పులోకి లాగిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఒకపక్క గత ప్రభుత్వం చేసిన రుణాలకు వడ్డీలు కడుతూనే రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని,గతంలో ఉన్న ఆరోగ్యశ్రీ,స్కాలర్షిప్ వివిధ కాంట్రాక్టు బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తుందని,అదేవిధంగా మహిళల సాధికారత కొరకు వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని,టిఆర్ఎస్ ప్రభుత్వం వడ్డీలు తీసుకునే క్రమంలో కూడా కమిషన్లు తీసుకొని 11.5 రూపాయలకు వడ్డీ తీసుకోవడం జరిగిందని,ఇది కేవలం టిఆర్ఎస్ నాయకులు చేసిన అవినీతి అక్రమాలకు నిదర్శనమేనని వారికి బుద్ధి చెప్పే విధంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలో సుమారు 80% సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ ప్రభుత్వం కైవసం చేసుకుంది అని నగేష్ రెడ్డి అన్నారు.ఈ పత్రిక సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్,మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పాగంగారెడ్డి,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణురాజ్,సేవదల్ అధ్యక్షుడు సంతోష్,ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్,మహమ్మద్ ఈసా,అబ్దుల్ ఎజాజ్,సాయికిరణ్,శివ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ నియోజకవర్గ పోలీస్ స్టేషన్లల పరిధిలో మచ్చుకైనా ఒక్క కేసు లేదు..?

### ఎలక్షన్ జీరో కేసులతో రికార్డ్ పంచాయితీ ఎన్నికల్లో పూర్తిస్థాయిలో శాంతి వాతావరణం..
### ఒక్క వివాదం కూడా లేకుండా పూర్తయిన పంచాయతీ ఎన్నికలు..
### ప్రశంసలు అందుకుంటున్న షాద్ నగర్ పోలీసులు..
### కీలకంగా వ్యవహరించిన ఏసిపి లక్ష్మీనారాయణ, పట్టణ సిఐ విజయ్ కుమార్..



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 12: ఎన్నికలు అంటేనే వివాదాలు.. ఘర్షణలు.. కేసులు.. అరెస్టులు.. అభ్యర్థులు కావచ్చు.. వాళ్ళ అనుచరులు కావచ్చు.. గెలుపు కోసం కుమ్ములాడుకోవడం ఫలితాల కోసం సిగపట్లు చాలా చోట్ల చూశాం.. షాద్ నగర్ నియోజవర్గం ఒకప్పుడు అయితే అందుకు పెట్టింది పేరు.. కానీ ఎన్నికల్లో తీరు మారింది.. ఒక్క వివాదం లేకుండా.. ఒక్క కేసు కూడా నమోదు కాకుండా ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యింది.. వ్యూహాత్మకంగా వ్యవహరించిన పోలీసులు వివాదాలకు తావు లేకుండా ఎన్నికల ఘట్టాన్ని పూర్తి చేయగలిగారు.. ఈ క్రమంలో షాద్ నగర్ పోలీసులు ప్రశంసలు అందుకుంటున్నారు. ఒక్కసారి గతాన్ని, వర్తమానాన్ని తరచి చూస్తే



### నిన్న ఇలా..

షాద్ నగర్ నియోజకవర్గంలో సమస్యాత్మక గ్రామాలు చాలా ఉన్నాయి. ఎన్నికల తరుణం వచ్చిందంటే చాలు వివాదాలతో, ఘర్షణలతో గ్రామాలు అట్టుడికి పోవడం సర్వసాధారణంగా కనిపించేది. గతంలో ఫరూక్ నగర్ మండలం మొగలిగిద్ద, చించోడు, కందివనం, దేవునిపల్లి, ఎలికట్ట, ఉమ్మడి కొందుర్గు మండలంలో పెద్ద ఎల్కిచర్ల, చిన్న ఎల్కిచెర్ల, ఎదిర, రేగడి చిలకమర్రి, ముట్పూర్, మహదేవ్పూర్, ఉమ్మడి కొత్తూరు మండలంలో చేగుర్, గూడూర్, మల్లాపూర్, ఇనుముల నర్వ అలాంటి గ్రామాలలో పెద్ద ఎత్తున వివాదాలు, ఘర్షణలు జరిగాయి. పలు కేసులు నమోదు కావడం తో ఈ నియోజకవర్గంలో 36 గ్రామాలు సమస్యాత్మక గ్రామాలుగా అప్పట్లో పోలీసులు గుర్తించారు. ఇప్పటికీ నియోజకవర్గంలో అవే సమస్యాత్మక గ్రామాలుగా ఉన్నాయి. ఏ ఎన్నికలు జరిగినా పోలీసులు ఆయా గ్రామాల మీద ప్రత్యేక దృష్టి పెట్టి టికెటింగ్ నిర్వహించడం సర్వసాధారణంగా వస్తుంది. ఫరూక్ నగర్ షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొన్ని సమస్యలుగా గ్రామాలలో ఇలాంటి గొడవలు ఘర్షణలు వివాదాలు లేకుండా ఎన్నికలను సజావుగా సాగించి పోలీస్ స్టేషన్ ఇప్పుడు రికార్డుకు ఎక్కింది. ఈ ఎన్నికల్లో కూడా అది పునరావృతమైంది. ఇక ఎన్నికల విషయానికొస్తే..

### పోలీస్ స్టోరీ..

పోలీసులు తలుచుకుంటే ఎలాంటి కేసునైనా చేధిస్తారు అనేది ఇప్పటిదాకా విన్నమాట.. కానీ అదే పోలీసులు తలుచుకుంటే ఎన్నికలను కూడా ప్రశాంతంగా ముగించగలరు.. ఇది ఉన్న మాట.. ఎందుకంటే ఈ ఎన్నికల్లో షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ విజయ్ కుమార్ వ్యూహాత్మకంగా, చాకచక్యంగా వ్యవహరించారు. ఫరూక్ నగర్ మండలంలో సమస్యాత్మక గ్రామాలపై దృష్టి పెట్టడంతో పాటు వివాదాలకు ఆస్కారం ఉన్న గ్రామాలపై కూడా నిఘా వేసి ఉంచారు. ఎక్కడ ఎలాంటి వివాదానికి ఆస్కారం ఉన్న ముందుగా వెళ్లి అక్కడ సమస్యను పరిష్కరించే వివాదాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. దీనికి తోడు గ్రామాలలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ను రంగంలోకి దించి అభ్యర్థులు ఎలా మసులుకోవాలి.. ప్రజలు ఎలా బాధ్యతగా ఉండాలి.. ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలి.. అన్న అంశాలపై గ్రామస్తులకు గ్రామపంచాయతీ ఎన్నికలకు ముందే ఫార్వర్డ్ మార్చ్ అవగాహన కల్పించారు. వివాదాస్పద వ్యక్తులను ముందుగానే గుర్తించి వారిని బైండోవర్ చేసి గొడవలకు పాల్పడకుండా కట్టడి చేశారు. ఎన్నికలకు రెండు రోజుల ముందు నుంచే గ్రామాలలో తిరిగి గ్రామాలను తమ ఆధీనంలో ఉంచుకున్నారు. ఎన్నికల రోజున ఉదయం 7 గంటల నుంచి రాత్రి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్య వరకు పూర్తిస్థాయిలో అప్రమత్తమై పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేలా కృషి చేశారు. సామాజిక మధ్యమాల్లో కూడా అభ్యర్థులు పోటీదారులు ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని దీనిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముందుగానే హెచ్చరించారు. గ్రామాల్లో ప్రజలను పిలిచి వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. సాధారణ సమయాల్లో నమోదయ్య కేసుల కంటే ఎలక్షన్లలో నమోదయ్య కేసులో చాలా తీవ్రంగా ఉంటాయని కోర్టుల చుట్టూ పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరగడం చాలా కష్టమని తమ మాటలు అర్థం చేసుకోకపోతే నష్టం జరుగుతుందని పోలీసులు చెప్పిన మాటలు పల్లె జనులు బాగా ఆకలింపు చేసుకున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒక్క కేసు లేకుండా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం ప్రశంసలు అందుకుంటుంది. ఇది చూసిన జనం పోలీసూ.. అదిరింది బాసు.. అంటూ ప్రశంశిస్తుండడం విశేషం. ఎసిపి లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో పట్టణ సీఐ విజయ్ కుమార్ తదితర పోలీసు సిబ్బంది సహకారం అదేవిధంగా ప్రజల సహకారం అన్ని వేరసి ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. ఫలితాలు వెలువడ్డాయి. మొట్టమొదటిసారిగా రికార్డు పరంగా ఎలక్షన్లలో ఒక్క కేసు కూడా షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో నమోదు కాలేదు ప్రస్తుతం జీరో కేసులు. ఈ సందర్భంగా సిఐ విజయ్ కుమార్ తో మీడియా మాట్లాడగా ఆయన స్పందిస్తూ ప్రజల సహకారం మరువలేనిదని శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు..

# చక్రం తిప్పి తన వారిని గెలిపించుకున్న మాజీ ఎంపీపీ..

### కొత్తూరు మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి మల్లాపూర్, మల్లాపూర్ తండా, మక్తగుడాలలో తిరుగులేని విజయం..
### గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు మాజీ ఎంపీపీ సన్మానం..
### మధుసూదన్ రెడ్డి పై ప్రశంసల వర్షం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 12: హడావిడి చేయలేదు.. ఆర్భాటాలు చూపలేదు.. ప్రచారంలో కనిపించలేదు.. తన వాణి వినిపించలేదు.. సైలెంట్ గా తన పని తాను చేసుకుపోయాడు.. అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తూ తన స్థానాల్లో నిలబెట్టిన సర్పంచ్లను గెలిపించుకున్నాడు.. అభ్యర్థుల వెన్నంటే నిలిచి దట్ ఇస్ పిన్నింటి అనిపించుకున్నాడు.. అతని మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి.. నియోజకవర్గంలో నే అత్యంత కీలక స్థానాలుగా చెప్పబడే మల్లాపూర్, మల్లాపూర్ తండా, మక్తగూడలలో తిరుగులేని విజయాన్ని తన అభ్యర్థులకు అందించడంలో కీలకపాత్ర పోషించి భేష్ అనిపించుకున్నాడు.. జయం కోసం చెప్పులరిగేలా తిరిగిన వారిని ఆశ్చర్యానికి గురి చేశాడు. ఒక్కసారి అతని రాజకీయ వ్యూహాలు, ఒక్కమాటలో చెప్పాలంటే "అతడే ఒక సైన్యంగా" అతడి చతురత గురించి చెప్పుకుంటే..

### అతడే ఒక సైన్యం..

మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి ఎన్నికల షెడ్యూల్ ప్రారంభమైనప్పటి నుంచి కనీసం గ్రామాల్లో అడుగుపెట్టకుండా తన అభ్యర్థులను తన వ్యూహంతో గెలిపించుకున్నాడు. ముఖ్యంగా చెప్పుకోవాల్సింది మల్లాపూర్, మల్లాపూర్ తండాలో ఎన్ని కుట్రలు,కుతంత్రాలు చేసినా తమ అభ్యర్థి నరసింహారెడ్డిని విజయతీరాలకు చేర్చాడు. ప్రత్యర్థులు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన తాము మాజీ ఎంపీపీ వెంటే ఉన్నామని మల్లాపూర్ ప్రజలు మరోసారి సమాజానికి చాటారు. ఇక మల్లాపూర్ తండా విషయానికొస్తే మీనాక్షి దశరథ్ నాయక్ విజయం ఎప్పటికీ మర్చిపోలేనిది. అలాగే మక్తగూడలో బోకుల శ్రీరాములు కూడా గెలుపొందడంతో మల్లాపూర్ బెల్టులో మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి తానేంటో తన సైన్యం ఏమిటో మరోసారి నిరూపించుకున్నాడు. నూతనంగా గెలుపొందిన సర్పంచులను,ఉపసర్పంచులను మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి సన్మానించారు. కసి పట్టుదల శ్రమ ధైర్యం మనిషిని వస్తాయికి తీసుకువెళ్తాయి. పట్టు వదలని విక్రమార్కుడిలా తన రాజకీయ పందాలు విసిరి ప్రత్యర్థులకు చుక్కలు చూపించి శభాష్ అనిపించుకున్న "తన వారి వెన్నంటి దటీజ్ పిన్నింటి" అనిపించుకున్నారు..

## నందిగామ మండలలోని దాని గుట్ట తండాకు గ్రామ సర్పంచిగా గబురు చౌహాన్

### షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాపరెడ్డి, కొత్తూరు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డిని సన్మానించిన గబ్రు చౌహాన్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 12: గబ్రు చౌహాన్ గెలుపుతో చాకలి దాని గుట్ట తండా కు మంచి రోజులు వచ్చాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలంలోని చాకలి దాని గుట్ట తండా సర్పంచ్ గా 318 ఓట్ల మెజారిటీతో గబ్రు చౌహాన్ గెలుపొందారు.దీంతో శుక్రవారం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి,మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చాకలిగాని గుట్ట తండా సర్పంచ్ గా గబ్రు చౌహాన్ గెలుపు కోసం ఎంతో కష్టపడ్డారని చెప్పారు. నూతన సర్పంచ్ మంచి వ్యక్తి కావడం వల్ల తండా అభివృద్ధికి తాను కూడా నిధులు కేటాయిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తులసి రామ్ నాయక్,కిషన్ నాయక్,రూప్ సింగ్,చందర్, లింబ్య,ఉప సర్పంచ్ రవీందర్ నాయక్, వార్డు సభ్యులు శ్రీను నాయక్,నాగేష్ నాయక్,పి.శంకర్ నాయక్,శ్రీను నాయక్,శాంతి శ్రీను నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## బ్రైడ్స్ ఆఫ్ ఇండియా'


### 15వ ఎడిషన్ ప్రచారాన్ని ఘనంగా ఆవిష్కరించిన మలబార్ గోల్డ్ - డైమండ్స్,



శేరి లింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి: భారత దేశంలోని ప్రతి వధువు, తన భావోద్వేగాల ప్రపంచంలో విహరిస్తూ ఉంటుంది. ఆమె చూస్తూ పెరిగిన ఆచారాలు, ఆమె చుట్టు ఉన్న సంస్కృతి, ఆమె మదిలో నిక్షిప్తమైన జ్ఞాపకాలు ఆమె జీవితంలోని అత్యంత ముఖ్యమైన రోజులలో గుర్తింపులో కీలక పాత్ర పోషించే ఆభరణాలు. ప్రపంచంలో అతిపెద్ద బంగారు వజ్రాభరణాల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటిగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ - డైమండ్స్, భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వైభవంలో వివాహాభరణాల ప్రాముఖ్యతను ఎప్పటి నుండో అర్థం చేసుకుంటు ఉన్నది. ప్రతి వధువు యొక్క సంప్రదాయాన్ని గౌరవిస్తూ, స్వచ్ఛత, నిష్ఠ, నైపుణ్యం కలబోసి, ఎంతో శ్రద్ధగా ఎంపిక చేసిన ప్రత్యేక డిజైన్లతో రూపొందించిన వివాహాభరణాలను అందిస్తుంది మలబార్ గోల్డ్ - డైమండ్స్. దేశంలోని అన్ని ప్రాంతల వధువుల యొక్క ప్రత్యేక సంప్రదాయాలను గౌరవించేలా, అత్యంత నైపుణ్యంతో, సాటిలేని ఆభరణాలను తీర్చిదిద్దడంలో, అపూర్వమైన వారసత్వాన్ని సృష్టించింది మలబార్ గోల్డ్ - డైమండ్స్. ఒక ప్రధాన మైలురాయిని నమోదు చేస్తూ, అత్యంత ప్రతిష్టాత్మకమైన 'బ్రైడ్స్ ఆఫ్ ఇండియా' 15వ ఎడిషన్ ప్రచారాన్ని మలబార్ గోల్డ్ - డైమండ్స్ ఆవిష్కరించింది. భారతదేశంలో ఎంతో పెద్దదైన దేశ వ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసే బ్రైడల్ ప్రాపర్టీల్లో ఇదొకటి. ఈ ఏడాది ఈ ప్రముఖులు - ఎన్టీఆర్, కార్తి, ఆలియా భట్, కరీనా కపూర్ ఖాన్, అనిల్ కపూర్, శ్రీనిధి శెట్టి, రుక్మిణి మైత్ర, సబ్యాసాచి మిశ్రా, ప్రార్థన బెహేరే, మనసి పారేఖ్ - పాల్గొనడంతో కొండాపూర్ షోరూం ప్రతిష్టాత్మకమైన అఫ్ ఇండియా షో ను అద్భుతమైన బంగారం, రత్నాలు వజ్రాభరణాల ప్రత్యేకమైన కలెక్షన్లతో డిసెంబర్ 10, 2025 నుండి జనవరి 18, 2026 వరకు నిర్వహిస్తుంది ఈ ప్రదర్శన సందర్భంగా, కస్టమర్ల కోసం ప్రేత్యేక ఆఫర్లను ప్రకటించించారు: అన్ని బంగారం, అన్కట్ రత్నాల ఆభరణాల తరుగు చార్జీల పై 30% వరకు వజ్రాల విలువ పై 30% వరకు తగ్గింపు . ఆఫర్లు జనవరి 18, 2026 వరకు అందుబాటులో అందుబాటులో ఉంటాయి

## తీగపూర్ సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డిని సన్మానించిన


### మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాజీ సర్పంచ్ మైసిగళ్ల రమాదేవి రమేష్



(నేటి శుభోదయ): కొత్తూరు మండలంలోని తీగాపూర్ గ్రామ సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డిని మరియు వార్డు మెంబర్లని గెలుపొందిన సందర్భంగా వారిని మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి శాలువాలతో సన్మానించారు మరియు తీగాపూర్ మాజీ సర్పంచ్ మైసిగళ్ల రమాదేవి రమేష్ గ్రామ పెద్దలు గౌంగళ్ళ గోపాల్ రెడ్డి మసగల రవి జొల్లు బాలయ్య జల్లు మల్లేష్ బాలు నరసింహ శ్రీనివాస్ రెడ్డి శేఖర్ అప్ప గ్రామ పెద్దలు తదితరులు శాలువాలతో సత్కరించి పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేసిన అధికారులు





యాడికి డిసెంబర్ 12 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండలంలోని ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనికి చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమం అనంతపురం ఏ డి ఏ జీఎం అల్తాఫ్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో జరిగినది. యాడికి లోని శ్రీ వెంకట్ ఫర్టిలైజర్స్ , సుఫలా ఫర్టిలైజర్స్ అలాగే రాయల్ చెరువులోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ , న్యూ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణాలలో తనిఖీలు చేపట్టడం జరిగినది. తనిఖీల్లో భాగంగా శ్రీ వెంకట్ ఫర్టిలైజర్ దుకాణంలో ఓ ఫారం లో అనుమతి అయిపోయినా కూడా అమ్మకాలు మరియు నిల్వలు ఉండడం గుర్తించి అలాగే రైతులకు ఇచ్చే బిల్లులలో ఎటువంటి వివరాలు రాయకుండా ఇవ్వడం గమనించి ఫ్యాక్ట్ కంపెనీకి చెందిన 38 టన్నుల ఎరువులు వాటి విలువ రూ.7,44,405/- సీజ్ చేసి కోర్టుకు సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా పాల్గొన్నారు.

## జగన్ కు కలిసొచ్చిన సోషల్ మీడియా సర్వే

### జనం సర్వేలో ఎర్రోళ్ల జగన్ ముందంజ పేరుతో కథనం

### కొత్తూరు మండలం పెంజర్ల గ్రామ సర్పంచ్ గా జగన్ గెలుపొందడంతో అభిమానుల హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

### పెంజర్ల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ ఎర్రోళ్ల జగన్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 12 : పెంజర్ల గ్రామ జనం సర్వేలో ఎర్రోళ్ల జగన్ ముందంజ అనే కథనం సోషల్ మీడియాలో రావడం జగన్ కు కలిసి వచ్చిందని గ్రామ ప్రజలు పలువురు నాయకులు చెబుతున్నారు.సోషల్ మీడియా చెప్పినట్టుగానే జగన్ మేజర్ గ్రామపంచాయతీ అయిన పెంజర్ల లో గెలుపొందారు.జగన్ ను నమ్మిన జనం ఓటు వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ..తనను గెలిపించిన పెంజర్ల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే పెంజర్ల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.తనపై పెంజర్ల ప్రజల ఆదరాభిమానాలను ఎప్పటికీ మరిచిపోనని ఆయన స్పష్టం చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కారణమైన వారిని ఖతం చేస్తాం

### మాలోతు జ్యోతి గెలుపొందారు.

### కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరింపు.



ఖమ్మం (నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 12: ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం జికె బంజర ఉత్కంఠ భరితంగా సాగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోతు జ్యోతి గెలించింది అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమి పాలయ్యారు. బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కారణమైన బోడ వీరన్న,మాలోత్ వీరన్న అనే వ్యక్తులను చంపుతామని ఫోన్లు చేసి అసభ్యంగా ప్రవర్తించారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భర్త బానోతు భీమా,కొడుకులు బానోతు రాజా (కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి) రవీంద్ర(కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి),సిద్దు,దేవి,అశోక్ లపై రఘునాథపాలెం, టు టౌన్ పీఎస్ లలో బోడా వీరన్న, మాలోతు వీరన్న ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ రోజు ఖమ్మంలో టూ టౌన్ ప్రాంతంలో బోడా వీరన్న, మాలోతు వీరన్న మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జికె బంజర గ్రామ ఓటర్లు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడం జీర్ణించుకోలేక ఇలా తమపై పరోక్షంగా దాడులకు దిగడం సరైంది కాదని హెచ్చరించారు. బెదిరింపులకు పాల్పడిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా బాలు, భూక్యా శ్యాం ప్రసాద్, బోడా రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గూడూర్ డిప్యూటీ సర్పంచిగా మీసాల ఆరోగ్యం

### గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తానని హామీ



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 12 : రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం గూడూరు గ్రామపంచాయతీ ఎన్నికల్లో డిప్యూటీ సర్పంచ్ పదవికి జరిగిన ఎన్నిక లో మీసాల ఆరోగ్యం వైపు వార్డు సభ్యులు మద్దతు తెలిపారు గ్రామ వార్డు సభ్యులకు నాపై నమ్మకం ఉంచినందుకు తోటి వార్డు సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు గ్రామ ప్రజల సమస్యల పరిష్కారమే తన మొదటి కర్తవ్యమని అభివృద్ధి పనులను వేగవంతంగా కొనసాగిస్తూ అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా పనిచేస్తానని మీసాల ఆరోగ్యం పేర్కొన్నారు గ్రామంలోని పెద్దలు యువత మహిళలు ఆయన గెలుపుతో సంతోషం వ్యక్తం చేశారు ఎన్నికల సందర్భంగా శాంతియుతంగా ఓటింగ్ జరిగిందని అధికారులు తెలియజేశారు గ్రామ ప్రజల ఆశీర్వాదంతో మీసాల ఆరోగ్యం డిప్యూటీ సర్పంచ్గా బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నారు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం, గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉప సర్పంచ్గా ఎన్నికైన మీసాల ఆరోగ్యం ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు గ్రామాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ప్రతి ఇంటికీ సేవ చేయాలని ఆయన మాట ఇచ్చారు మీసాల ఆరోగ్యం మాట్లాడుతూ ఈ విజయం నా ఒక్కరిది కాదు ఇది గ్రామ ప్రజల విశ్వాసం గ్రామంలో శుద్ధి నీరు రోడ్లు వెలుగు పారిశుధ్యం యువతకు అవకాశాలు వృద్ధులకు సేవ వంటి ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి పెడతాను గ్రామం మరింత అభివృద్ధి చెందేలా శ్రమిస్తా అని తెలిపారు గ్రామ పెద్దలు యువత మహిళా సంఘాల నాయకులు ఆయనను అభినందిస్తూ గ్రామ ప్రగతికి కొత్త దిశలో అడుగులు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు గ్రామంలో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ అభివృద్ధి పథంలో గ్రామాన్ని ముందుకు నడిపించబోతున్న నాయకుడిగా మీసాల ఆరోగ్యాన్ని ప్రజలు అభినందించారు





## బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న యాత్రికుల ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడం చాలా బాధాకరం అని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిగారు అన్నారు.చింతూరు మండలం తులసిపాక సమీపంలో రాజుగారి మెట్ట వద్ద ఈ రోజు జరిగిన ఘోరరోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా బస్సు ప్రమాదం,క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడి తెలుసుకొన్నారు, మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గాజాలో పున:ప్రారంభమైన విశ్వవిద్యాలయాలు



గాజా : గాజాలో దాదాపు రెండు సంవత్సరాల తర్వాత గురువారం విశ్వవిద్యాలయాలు పున:ప్రారంభమయ్యాయి. దీంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. గాజా సిటీలో ఇస్లామిక్ యూనివర్సిటీకి చెందిన అహ్మద్ తోటా అనే విద్యార్థి ఎన్నో భయాలు, భవిష్యత్తు మీద ఆశతో తొలిసారి తన క్లాస్‌రూమ్‌కి చేరుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ యూనివర్సిటీ క్యాంపస్ ఇప్పటికే చాలావరకు ధ్వంసమైంది. చెల్లాచెదురుగా పడిపోయిన భవనాలు, వాటి శిథిలాలే మధ్యే ఉన్న ఈ యూనివర్సిటీ క్లాస్ రూమ్‌లో తాను కూర్చోవడం, ఇలాంటి క్షణం ఇంత త్వరగా రావడం ఆశ్చర్యంగా ఉందని చెప్పారు. అహ్మద్ జూలైలో ఉన్నత పాఠశాల నుండి 93 శాతంతో ఉత్తీర్ణుడయ్యాడు. ఇతను ఇజ్రాయిల్ వరుస వైమానిక దాడుల వల్ల, ఫోన్, కొవ్వొత్తి వెలుగుల్లోనే చదువుకున్నట్టు ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. 'నా చుట్టూ ఉన్నవన్నీ శిథిలావస్థకు చేరుకుంటున్నాయనే భావిస్తూనే చదువుకున్నాను. ప్రతిరాత్రి నాకు నేను చెప్పుకున్నాను. మేము అన్నీ కోల్పోయినా, చదువును మాత్రం కోల్పోకూడదు అని దృఢంగా అనుకున్నాను' అని అన్నారు. హిబా అమె అనే యువతి కూడా రెండేళ్ల తర్వాత యూనివర్సిటీకి చేరింది. 2023 నుంచి ఆమె ఆన్‌లైన్‌లోనే చదువుకుంది. ఇప్పుడు క్లాస్‌రూమ్‌లోకి అడుగుపెట్టగానే ఉద్వేగానికి గురైనట్లు తెలిపారు. 'ఖాళీ సీట్లు, దెబ్బతిన్న గోడలను చూసినప్పుడు.. తిరిగి వెనక్కి చూసుకుంటే..కేవలం చదువుకోవడం మాత్రమే కాదని నేను గ్రహించాను. భవిష్యత్తు ముగిసిపోలేదు. మనం మన జీవితాలను పునర్మించుకోగలమని ఇది రుజువు చేస్తోంది' అని ఆమె అన్నారు. ఇజ్రాయిల్ దాడికి ముందు గాజాలో ఏడు యూనివర్సిటీలు, 11 కాలజీలు ఉన్నాయి. ఇజ్రాయిల్ దాడుల్లో 1,111 మంది విద్యార్థులు, 193 ప్రొఫెసర్లు చనిపోయారు. తాజాగా మెడిసిన్, ఇంజనీరింగ్, సైన్సెస్, నర్సింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, లా, వంటి కోర్సులకు సంబంధించిన తరగతులు ప్రారంభమయ్యాయి. ఇజ్రాయిల్ దాడులతో విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో మౌలిక సదుపాయాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మౌలిక సదుపాయాల్ని సమకూర్చుకున్న తర్వాత పూర్తిస్థాయిలో విద్యాబోధనలు కొనసాగుతాయి. ఇజ్రాయిల్ అక్టోబర్ 7 2023 నుంచి గాజాపై దాడులకు పాల్పడుతూనే ఉంది. ఇప్పటికే వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. మరెంతోమంది గాయాలపాలయ్యారు. ఇటీవల కాలంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జోక్యంతో ఇజ్రాయిల్‌కు, హమాస్ మధ్య కాల్పుల విరమణకు అంగీకారం కుదిరింది. అయిప్పటికీ ఇజ్రాయిల్ గాజాపై దాడులకు పాల్పడుతూనే ఉండడం గమనార్హం.

## శివరాజ్ పాటిల్ మృతికి మోడీ, ఖర్గే సంతాపం



న్యూఢిల్లీ : కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర హోంశాఖా మంత్రి, పలు కీలక బాధ్యతలు నిర్వర్తించిన శివరాజ్ పాటిల్ శుక్రవారం ఉదయం కన్నుమూశారు. ఆయన మృతికి ప్రధాని నరేంద్ర మోడీ సంతాపం ప్రకటించారు. ఆయన మరణం బాధాకరం. ఆయన అనుభవజ్ఞుడైన నాయకుడు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా, లోక్‌సభకు కూడా సేవలందించారు. ఆయనకు సమాజ సంక్షేమమంటే మక్కువ. గత కొన్ని సంవత్సరాలుగా ఆయనతో నేను చాలాసార్లు మాట్లాడాను. కొన్ని నెలల క్రితం నా నివాసంలో ఆయనను కలిశాను. ఈ విషాద సమయంలో నా ఆలోచనలు ఆయన కుటుంబంతో ఉన్నాయి అని ప్రధాని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శివరాజ్‌పాటిల్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. పాటిల్‌తో సన్నిహిత సంబంధం ఉందని, ఎన్నో మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయని ఖర్గే ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గొప్ప గౌరవప్రదమైన రాజనీతిజ్ఞుడైన పాటిల్.. కీలకమైన రాజ్యాంగ పార్లమెంటరీ బాధ్యతలను నిర్వర్తించారు. భారతదేశ ప్రజాస్వామ్య సంస్థలకు గణనీయంగా తోడ్పడ్డారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి, ఆయన సమగ్రత, ప్రజాసేవ పట్ల నిబద్ధతను ఆరాధించిన వారందరికీ తీరని లోటు. కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పాటిల్ మృతికి సంతాపం తెలిపారు. పాటిల్ మరణం చాలా హృదయ విదారకమైనది. పార్టీకి పూడ్చలేని నష్టం. ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం, దేశానికి ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి అని రాహుల్ పేర్కొన్నారు.

## బస్సు ప్రమాదంపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

### - అధికారులకు ఆదేశాలు



అమరావతి : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్ లో జరిగిన బస్సు ప్రమాదంపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం నుంచి అన్నవరానికి వెళుతున్న యాత్రికుల ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై చంద్రబాబు విచారాన్ని వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదం, క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. బస్సులో మొత్తం 35 మంది ప్రయాణికులు ఉన్నారని, పలువురు మృతి చెందగా గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించామని అధికారులు తెలిపారు. గాయపడినవారిని మెరుగైన వైద్య చికిత్స కోసం ఇతర ఆసుపత్రులకు తరలిస్తున్నట్లు ముఖ్యమంత్రికి వివరించారు. ఉన్నతాధికారులు తక్షణం ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## గుంటనక్కలు జాగ్రత్త .. ఇంకా కళ్లు చల్లబడలేదా



తెలంగాణ : ” వెకిలి ప్రయత్నాలు చేస్తున్న గుంట నక్కలు జాగ్రత్త. పార్టీ నుంచి వెళ్లగొట్టారు కదా.. ఇంకా కళ్లు చల్లబడలేదా ” అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ధ్వజమెత్తారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ. కాంగ్రెస్‌తో అంటకాగుతున్నానని తనపై విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వెకిలి ప్రయత్నాలు చేస్తున్న గుంట నక్కలు జాగ్రత్త అని హెచ్చరించారు. కెసిఆర్‌తో పాటు ఎవరినైనా ఒక్క పనైనా అడిగామా అని ప్రశ్నించారు. తనకు ఎవరితోనూ అవగాహన లేదు, వ్యాపారాలు లేవు అని కవిత స్పష్టం చేశారు. కెటిఆర్ హయాంలో అభివృద్ధి పేరిట చెరువునే మింగేశారు అని ఆరోపించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనతో తనకు సంబంధం లేదు అని అన్నారు. ఎంపీగా ఉన్నప్పుడు ఢిల్లీ, నిజామాబాద్‌కే పరిమితమయ్యానన్నారు. పార్టీ నుంచి వెళ్లగొట్టారు కదా.. ఇంకా కళ్లు చల్లబడలేదా అని కవిత ఘాటుగా ప్రశ్నించారు.

# విరాట్ కోహ్లి సంచలన నిర్ణయం!

భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లి అభిమానులకు ఎగిరి గంతేసే శుభవార్త. ఇటీవల సౌతాఫ్రికాతో వరుస సెంచరీలతో దుమ్ములేపిన ఈ రన్‌మెషీన్ మరోసారి బ్యాట్ పట్టి మైదానంలో దిగనున్నాడు. అయితే, ఈసారి టీమిండియా తరపున కాకుండా.. దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో కోహ్లి ఆడనున్నాడు.

### ప్రాబబుల్స్‌లో కోహ్లి పేరు

ఈ విషయాన్ని ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ గురువారం ధ్రువీకరించింది. తాను విజయ్ హజారే ట్రోఫీ ఆడేందుకు సిద్ధంగా ఉన్నట్లు కోహ్లి తమకు స్వయంగా తెలిపాడని పేర్కొంది. ఈ క్రమంలోనే విజయ్ హజారే ట్రోఫీ తాజా సీజన్ ప్రాబబుల్స్‌లో కోహ్లి పేరును చేర్చింది. దీని గురించి డీడీసీఏ వర్గాలు ఇటీవల ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌తో మాట్లాడుతూ.."తాను విజయ్ హజారే ట్రోఫీ ఆడతానని విరాట్ కోహ్లి డీడీసీఏకు సమాచారం ఇచ్చాడు. క్రికెట్‌లో అతడు కొత్తగా నిరూపించుకోవాల్సింది ఏమీ లేదు.

### రిషభ్ పంత్ కూడా

ఇటీవల సౌతాఫ్రికాతో వన్డేల్లోనూ సెంచరీలు బాదాడు. ప్రపంచంలోని అత్యుత్తమ బ్యాటర్‌గా ఇప్పటికీ కొనసాగుతునే ఉన్నాడు. అయితే, అతడు ఈ దేశీ టోర్నీలో ఆడటం ద్వారా యువ ఆటగాళ్లు మరింత స్ఫూర్తి పొందుతారు" అని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. కోహ్లితో పాటు మరో టీమిండియా స్టార్ రిషభ్ పంత్ పేరు కూడా ప్రాబబుల్స్ లిస్టులో ఉంది. ఈసారి ఈ ఇద్దరు ఢిల్లీ తరపున మరోసారి బరిలోకి దిగడం ఖాయంగా కనిపిస్తోంది.



### గంభీర్- అగార్కర్ ఒత్తిడి వల్లేనా?

కోహ్లి వరల్డ్‌క్లాస్ బ్యాటర్. ఇప్పటికే ఎన్నో రికార్డులు తన ఖాతాలో వేసుకున్నాడు. శతక శతకాల ధీరుడు సచిన్ టెండుల్కర్ తర్వాత.. అత్యధిక సెంచరీలు (84) బాదిన రెండో ఇంటర్నేషనల్ ప్లేయర్‌గా కొనసాగుతున్నాడు. సౌతాఫ్రికాతో వన్డేల ద్వారా సూపర్ ఫామ్‌లోకి వచ్చిన కోహ్లి.. నిజానికి కొత్తగా నిరూపించుకునేది ఏమీ లేదు. అయితే, వన్డే వరల్డ్‌కప్-2027 ప్రణాళికల్లో ఉండాలంటే నిబంధనల ప్రకారం.. దిగ్గజాలు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ దేశీ క్రికెట్ ఆడాల్సిందేనని యాజమాన్యం చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ముఖ్యంగా హెడ్‌కోచ్ గౌతం గంభీర్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ఈ విషయంలో పంతం పట్టినట్లు ఊహాగానాలు వినిపించాయి. గత కొన్ని రోజులుగా వీరిద్దరు రో- కోల గురించి చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం. రోహిత్‌ను అనూహ్యంగా వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించడం.. వరల్డ్‌కప్ ప్లాన్‌లో భాగంగానే ఇలా చేశామని అగార్కర్ చెప్పడం ఇందుకు నిదర్శనం. అంతేకాదు అంతకుముందు వీరిద్దరు కలిసి రో-కో టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించేలా ఒత్తిడి చేశారనే ఆరోపణలూ ఉన్నాయి. ఏదేమైనా ఇప్పటికే అంతర్జాతీయ టీ20, టెస్టులకు వీడ్కోలు పలికిన రోహిత్- కోహ్లి.. వన్డేల్లో కొనసాగుతూ హవా చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో బోర్డు నిబంధనలకు అనుగుణంగా నడుచుకుని దేశీ టోర్నీల్లో ఆడాలనే సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, ఇటీవల బీసీసీఐ వర్గాలు మాట్లాడుతూ.. రో-కో దేశీ క్రికెట్ ఆడాలని ఎవరూ ఒత్తిడి చేయడం లేదని చెప్పడం గమనార్హం. కానీ పరిణామాలు అందుకు భిన్నంగా ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

విజయ్ హజారే ట్రోఫీ 2025-26 సీజన్: ఢిల్లీ ప్రాబబుల్స్ జట్టు

విరాట్ కోహ్లి, రిషభ్ పంత్, దేవ్ లక్రా, యుగళ్ సైనీ, దివిజ్ మెహ్రా, సుజల్ సింగ్, రజనీశ్ దాదర్, అమన్ భార్తి, గోవింద్ మిట్టల్, సుమిత్ బెనీవాల్, శుభమ్ దూబే, కేశవ్ దబాస్, రాహుల్ చౌదరి, సమర్థ్ సేత్, శివమ్ త్రిపాఠి, అన్మోల్ శర్మ, శివమ్ గుప్తా, లక్షయ్ తరేజా, మనన్ భరద్వాజ్, రౌనక్ వాఘేలా, మయాంక్ గుసైన్, కేశవ్ ఆర్‌సింగ్,, లక్ష్మణ్, దివాన్ష్ రావత్, ప్రణవ్ రాజ్‌వన్షీ, ప్రన్షు విజయరణ్.

# యువ భారత్‌కు ఎదురుందా!

**అండర్-19 ఆసియాకప్ క్రికెట్ టోర్నీ**
**తొలి మ్యాచ్‌లో యూఏఈతో భారత్ 'ఢీ'**
**ఆదివారం భారత్, పాకిస్తాన్ పోరు**
**మ్యాచ్‌లన్నీ ఉదయం గం. 10:30 నుంచి ప్రారంభం**
**సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్, సోనీ లివ్ యాప్‌లో ప్రత్యక్షప్రసారం**

దుబాయ్: యువ ఆటగాళ్ల ప్రతిభ ప్రపంచానికి తెలిసే మరో టోర్నమెంట్‌కు రంగం సిద్ధమైంది. దుబాయ్ వేదికగా నేటి నుంచి అండర్%-%19 ఆసియా కప్ వన్డే టోర్నమెంట్‌కు తెరలేవనుంది. మొత్తం 8 జట్లు పాల్గొంటున్న ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లో నేడు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)తో యువ భారత జట్టు తలపడనుంది. గ్రూప్ 'ఏ'లో భాగంగా జరగనున్న ఈ పోరులో ఆయుశ్ మాత్రే సారథ్యంలోని భారత జట్టు ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. ఐపీఎల్ సహా దేశవాళీ టోర్నీల్లో విధ్వంసక సెంచరీలతో ఇప్పటికే స్టార్‌గా ఎదిగిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీపై అందరి దృష్టి నిలవనుంది. వచ్చే ఏడాది ఆరంభంలో అండర్%-%19 ప్రపంచకప్ జరగనుండగా... దానికి ముందు ఈ టోర్నీ మన ప్లేయర్లకు రిహార్సల్‌గా ఉపయోగపడనుంది. అయితే సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్తాన్ ప్లేయర్లతో భారత ఆటగాళ్లు 'హ్యాండ్ షేక్' చేస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో... ఇటీవల జరిగిన పురుషుల సీనియర్ ఆసియాకప్, మహిళల వన్డే ప్రపంచకప్, రైజింగ్ స్టార్స్ ఆసియాకప్ టి20 టోర్నమెంట్‌లో భారత ప్లేయర్లు పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయలేదు. 'హ్యాండ్ షేక్‌పై ప్లేయర్లు ఏమీ చెప్పలేరు. టీమ్ మేనేజర్ ఆనంద్ దాతర్‌కు బోర్డు నుంచి స్పష్టమైన సూచనలు అందుతాయి. ఒకవేళ కరచాలనం చేయకూడదని భారత జట్టు నిర్ణయించుకుంటే ఆ విషయాన్ని మ్యాచ్ రిఫరీకి ముందే తెలుపుతాం' అని ఓ అధికారి తెలిపారు. క్రీడల్లో రాజకీయాలకు తావులేదని తెలిసినా... బోర్డు నిర్ణయం మేరకే నడుచుకుంటామని ఆయన అన్నారు. భారత్ బరిలోకి దిగుతున్న గ్రూప్ 'ఏ'లోనే దాయాది పాకిస్తాన్ కూడా ఉండగా... ఇరు జట్ల మధ్య ఆదివారం మ్యాచ్ జరగనుంది. ఈ రెండు జట్లతో పాటు యూఏఈ, మలేసియా జట్లు కూడా గ్రూప్ 'ఏ'లో ఉన్నాయి. అఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక జట్లు గ్రూప్ 'బి' నుంచి పోటీ పడుతున్నాయి.




### భారత్ బలంగా...


అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో భారత జట్టు పటిష్ఠంగా కనిపిస్తోంది. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున, దేశవాళీల్లో ముంబై జట్టు తరఫున బరిలోకి దిగే ఆయుశ్ మాత్రే యంగ్ ఇండియాకు సారథిగా వ్యవహరిస్తున్నాడు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టి20 టోర్నీలో వరుస సెంచరీలతో చెలరేగిన మాత్రేపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక మొత్తం టోర్నమెంట్‌కు ప్రధాన ఆకర్షణ అయిన వైభవ్ సూర్యవంశీపై అందరి దృష్టి నిలవనుంది.

సీనియర్ క్రికెట్‌లోనే తన దూకుడుతో ప్రకంపనలు సృష్టిస్తున్న వైభవ్... ముస్తాక్ అలీ టోర్నీలో శతకం బాదిన అతి పిన్నవయస్కుడిగా రికార్డు సృష్టించాడు. 15 మందితో కూడిన భారత జట్టులో ఈ ఇద్దరూ సీనియర్ స్థాయిలో వేర్వేరు ఫార్మాట్లలో కలిపి 30కి పైగా మ్యాచ్‌లు ఆడారు. వాటిలో 9 శతకాలు తమ పేరిట లిఖించుకున్నారు. ఈ నయా జనరేషన్ జోరును మిగిలిన జట్లు ఏమాత్రం అడ్డుకుంటాయో చూడాలి. వైస్ కెప్టెన్ విహాన్ మల్హోత్రా, వేదాంత్ త్రివేది, అభిజ్ఞ, హైదరాబాద్ ప్లేయర్ ఆరోన్ జార్జి కూడా బ్యాటింగ్‌లో భారీ ఇన్నింగ్స్‌లు ఆడగల సమర్థులే. ముఖ్యంగా ఈ టోర్నమెంట్‌లో భారత్, పాకిస్తాన్‌కు మినహా... ఇతర జట్లకు 50 ఓవర్ల ఆటలో పెద్దగా అనుభవం లేదు. ఈ నేపథ్యంలో భారత్, పాకిస్తాన్ గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన సెమీఫైనల్‌కు చేరడం దాదాపు ఖాయమే.

భారత అండర్-19 జట్టు: ఆయుశ్ మాత్రే (కెప్టెన్), విహాన్ మల్హోత్రా (వైస్ కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, వేదాంత్ త్రివేది, అభిజ్ఞ కుండు, హర్‌వంశ్ సింగ్, యువరాజ్ గోహిల్, కనిష్క చౌహాన్, ఖిలాన్ పటేల్, నమన్ పుష్పక్, దీపేశ్, హెనిల్ పటేల్, కిషన్ కుమార్ సింగ్, ఉధవ్ మోహన్, ఆరోన్ జార్జి.

# ఈ లక్షణాలు మీలో కనిపిస్తున్నాయా..? అయితే కిడ్నీ వ్యాధేమో చూసుకోండి!

మన శరీరంలో ఎప్పటికప్పుడు పేరుకుపోయే వ్యర్థాలను కిడ్నీలు బయటకు పంపిస్తాయి. ఇవి రక్తాన్ని శుద్ధి చేస్తాయి. శరీరంలోని వ్యర్థాలను మూత్రం రూపంలో బయటకు పంపిస్తాయి. అయితే కొన్ని కారణాల వల్ల కిడ్నీల పనితీరు మందగిస్తుంది. దీంతో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. దీని వల్ల ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయి. అలాగే కిడ్నీలు డ్యామేజ్ అయ్యే అవకాశాలు ఉంటాయి. సాధారణంగా కిడ్నీలు డ్యామేజ్ అవడానికి ముందే మన శరీరం పలు లక్షణాలు, సంకేతాలను తెలియజేస్తుంది. కిడ్నీ వ్యాధి వచ్చిన వారిలో ఈ లక్షణాలు చాలా ముందుగానే కనిపిస్తాయి. కిడ్నీ డ్యామేజ్, కిడ్నీ వ్యాధి రెండింటిలోనూ లక్షణాలు దాదాపుగా ఒకేలా ఉంటాయి. ఈ క్రమంలోనే ఆ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే దాంతో కిడ్నీలు మరింత డ్యామేజ్ అవకుండా కాపాడుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.



### నిద్రలేమి..

కిడ్నీలు సరిగ్గా పనిచేయకపోతే శరీరంలో పేరుకుపోయే వ్యర్థాలు బయటకు వెళ్లవు. దీంతో విష పదార్థాలు శరీరంలోనే ఉండిపోతాయి. ఈ కారణంగా మనకు నిద్ర పట్టదు. ఎవరైనా నిద్రలేమి సమస్యను ఎదుర్కొంటుంటే ఎందుకైనా మంచిది కిడ్నీలను పరీక్ష చేయించుకోవాలి. సమస్య ఉంటే వైద్యున్ని కలిసి చికిత్స తీసుకోవాలి. కిడ్నీలు బాగా పనిచేస్తే మన శరీరంలో విటమిన్ డి ని అవి ఎముకల కోసం వినియోగిస్తాయి. అలా పనిచేయకపోతే ఈపీవో అనే హార్మోన్ విడుదల అవుతుంది. దీంతో ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గుతుంది. వాటి ద్వారా రక్తం కూడా సరిగ్గా అందదు. ఈ క్రమంలో తలనొప్పి వస్తుంది. పనిచేసినా, చేయకపోయినా అలసటగా ఉంటుంది. ఈ లక్షణాలు ఉన్నా కిడ్నీ సమస్యగా అనుమానించాల్సిందే. కిడ్నీలు సరిగ్గా పనిచేయకపోతే శరీరంలో వ్యర్థ ద్రవాలు అలాగే ఉండిపోతాయి. అవి చర్మం కిందకు చేరి దురదను కలిగిస్తాయి. దీంతోపాటు చర్మం పొడిగా కూడా మారుతుంది.

### నోటి దుర్వాసన..

కిడ్నీల పనితీరు మందగిస్తే నోరు దుర్వాసన వస్తుంది. నాలుక లోహపు రుచిలో ఉంటుంది. కిడ్నీలు బాగా పనిచేయకపోతే శ్వాస సరిగ్గా ఆడదు. ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉంటుంది. మడమలు, కాళ్లు, చేతుల్లో ద్రవాలు, నీరు బాగా పేరుకుపోయి అవి వాపులకు, నొప్పులకు లోనైతే కిడ్నీలు చెడిపోయాయని అర్థం చేసుకోవాలి. ఇలా లక్షణాలు ఉంటే డాక్టర్‌ను సంప్రదించాలి. కిడ్నీలు చెడిపోతే ఎప్పుడూ బ్యాక్ పెయిన్ వస్తుంటుంది. కిడ్నీలు ఉన్న స్థానంలో విపరీతమైన నొప్పి ఉంటుంది. వంగినా, కూర్చున్నా ఆ ప్రదేశంలో నొప్పిగా అనిపిస్తుంది. ఈ లక్షణాలు ఉన్నా కిడ్నీలు బాగా లేవని తెలుసుకోవాలి. కిడ్నీలు సరిగ్గా పనిచేయకపోతే మూత్రం ద్వారా ప్రోటీన్ పోతుంది. ఇలా జరిగితే కళ్లు వాపులకు లోనై, ఉబ్బి కనిపిస్తాయి. ఇలాంటి లక్షణం ఉంటే కిడ్నీల ఆరోగ్యం దెబ్బతిన్నదని తెలుసుకోవాలి.

### హైబీపీ..

కిడ్నీలు సరిగ్గా పనిచేయకపోతే కనిపించే మరో లక్షణం హై బీపీ. హై బీపీ సమస్య ఉన్నా దాన్ని కిడ్నీ వ్యాధిగా అనుమానించి టెస్ట్ చేయించుకోవాలి. కిడ్నీలు సరిగ్గా పనిచేయకపోతే వచ్చే మూత్రం దుర్వాసనతో ఉంటుంది. దీనికి తోడు మూత్రం ఎక్కువగా వస్తుంది. రోజుకు 4 నుంచి 10 సార్లు మూత్ర విసర్జన చేయడం సహజమే. ఇంతకన్నా ఎక్కువ సార్లు మూత్ర విసర్జన చేస్తుంటే దాన్ని కిడ్నీ వ్యాధిగా అనుమానించాలి. ఈ విధంగా ఎవరికైనా పలు లక్షణాలు, సంకేతాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలి. సమస్య ఉంటే చికిత్స తీసుకోవాలి. దీంతో కిడ్నీలను రక్షించుకోవచ్చు.

# తిలక్ పోరాడినా... తప్పని ఓటమి

**రెండో టి20లో భారత్ పరాజయం**
**51 పరుగులతో దక్షిణాఫ్రికా గెలుపు**
**క్వింటన్ డికాక్ 90**
**ఆదివారం మూడో టి20 మ్యాచ్**

తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను చిత్తు చేసిన భారత్ తర్వాతి పోరులో సునాయాసంగా తలవంచింది. పేలవ బౌలింగ్‌తో 22 అదనపు పరుగులు ఇచ్చి మరీ ప్రత్యర్థి భారీ స్కోరుకు కారణమైన జట్టు బ్యాటింగ్‌లోనూ తేలిపోయింది. బ్యాటింగ్‌లో డికాక్ మెరుపులతో పాటు మంచులో కూడా పట్టు తప్పకుండా వేసిన బౌలింగ్‌తో సఫారీలు పైచేయి సాధించారు. హైదరాబాదీ తిలక్ వర్మ ఒంటరి పోరాటం మినహా ఇతర బ్యాటర్లు విఫలం కావడంతో టీమిండియాకు పరాజయం తప్పలేదు.

న్యూ చండీగఢ్: భారత్, దక్షిణాఫ్రికా మధ్య టి20 సిరీస్ 1-1తో సమమైంది. గురువారం జరిగిన రెండో టి20లో దక్షిణాఫ్రికా 51 పరుగుల తేడాతో భారత్‌పై గెలిచింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. క్వింటన్ డికాక్ (46 బంతుల్లో 90బీ 5 ఫోర్లు, 7 సిక్స్‌లు) త్రుటిలో సెంచరీ చేజార్చుకోగా... చివర్లో డొనొవాన్ ఫెరీరా (16 బంతుల్లో 30 నాటౌట్‌బీ 1 ఫోర్, 3 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. భారత్ ఏకంగా 22 ఎక్స్‌ట్రాలు ఇవ్వగా, ఇందులో 16 వైడ్‌లు ఉన్నాయి. అనంతరం భారత్ 19.1 ఓవర్లలో 162 పరుగులకే ఆలౌటైంది. తిలక్ వర్మ (34 బంతుల్లో 62బీ 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) అర్ధ సెంచరీ చేయగా, బార్ట్‌మన్‌కు 4 వికెట్లు దక్కాయి. ఇరు జట్ల మధ్య మూడో టి20 ఆదివారం ధర్మశాలలో జరుగుతుంది.

### సమష్టి ప్రదర్శన...

ఓపెనర్ డికాక్ దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను దూకుడుగా మొదలు పెట్టగా, హెన్‌డ్రిక్స్ (8) విఫలమయ్యాడు.అర్ష్ దీప్ ఓవర్లో 4, 6 కొట్టిన డికాక్ బుమ్రా ఓవర్లో మరో సిక్స్ బాదాడు. పవర్‌ప్లే ముగిసేసరికి స్కోరు 53 పరుగులకు చేరింది. మార్క్‌రమ్ (26 బంతుల్లో 29బీ 1 ఫోర్, 2 సిక్స్‌లు) నెమ్మదిగా ఆడగా, జోరు కొనసాగిస్తూ డికాక్ 26 బంతుల్లోనే (4 ఫోర్లు, 4 సిక్స్‌లతో) అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వరుణ్ ఓవర్లో రెండు సిక్స్‌లు కొట్టిన మార్క్‌రమ్ అదే ఓవర్లో వెనుదిరిగాడు. మరోవైపు అర్ధ సెంచరీ తర్వాత డికాక్ తాను ఆడిన తర్వాతి 19 బంతుల్లోనే 43 పరుగులు రాబట్టాడు. అయితే సెంచరీకి చేరువైన దశలో కీపర్ జితేశ్ చురుకుదనం కారణంగా డికాక్ దురదృష్టవశాత్తూ రనౌటయ్యాడు.

బ్రెవిస్ (14) ఎక్కువ సేపు నిలవలేకపోయినా... ఫెరీరా, మిల్లర్ (12 బంతుల్లో 20 నాటౌట్‌బీ 2 ఫోర్లు, 1 సిక్స్) భాగస్వామ్యం జట్టుకు భారీ స్కోరును అందించింది. బుమ్రా వేసిన చివరి ఓవర్లో ఫెరీరా రెండు సిక్సర్లు బాదాడు. తొలి 10 ఓవర్లలో 90 పరుగులు చేసిన దక్షిణాఫ్రికా తర్వాతి 10 ఓవర్లలో 123 పరుగులు రాబట్టింది.

### ఓపెనర్లు విఫలం...

శుబ్‌మన్ గిల్ (0) తాను ఆడిన తొలి బంతికే వెనుదిరగ్గా, 2 సిక్స్‌లు బాదిన అభిషేక్ శర్మ (17) కూడా ఎక్కువ సేపు నిలవలేదు. సూర్యకుమార్ (5) వైఫల్యాల బాట కొనసాగగా, మూడో స్థానంలో వచ్చిన అక్షర్ పటేల్ (21) పెద్దగా ప్రభావం చూపలేదు. అయితే ఫోర్, సిక్స్‌తో ఖాతా తెరిచిన తిలక్ ఆ తర్వాత కూడా నాలుగు బంతుల వ్యవధిలో రెండు సిక్స్‌లు బాది ఆధిపత్యం ప్రదర్శించాడు. ఎన్‌గిడి బౌలింగ్‌లో మరో సిక్స్‌తో 27 బంతుల్లో అతని హాఫ్ సెంచరీ పూర్తయింది. అయితే హార్దిక్ పాండ్యా (23 బంతుల్లో 20బీ 1 సిక్స్) ఆశించినంత వేగంగా ఆడలేకపోయాడు. ఆ తర్వాత తిలక్, జితేశ్ శర్మ (17 బంతుల్లో 27బీ 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) కలిసి గెలిపించేందుకు పోరాడినా లాభం లేకపోయింది. 14 బంతుల్లో 57 పరుగులు చేయాల్సిన స్థితిలో భారత్ 9 బంతుల వ్యవధిలో 5 పరుగులు మాత్రమే జోడించి చివరి 5 వికెట్లు కోల్పోయింది. సఫారీలు ఒకే ఒక వైడ్ వేయడం విశేషం!

### స్కోరు వివరాలు

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: డికాక్ (రనౌట్) 90 హెన్‌డ్రిక్స్ (బి) వరుణ్ 8 మార్క్‌రమ్ (సి) అక్షర్ (బి) వరుణ్ 29 బ్రెవిస్ (సి) తిలక్ (బి) అక్షర్ 14 ఫెరీరా (నాటౌట్) 30బీ మిల్లర్ (నాటౌట్) 20 ఎక్స్‌ట్రాలు 22 మొత్తం (20 ఓవర్లలో 4 వికెట్లకు) 213. వికెట్ల పతనం: 1-38, 2-121, 3-156, 4-160. బౌలింగ్:అర్ష్ దీప్ 4-0-54-0, బుమ్రా 4-0-45-0, వరుణ్ 4-0-29-2, అక్షర్ 3-0-27-1, పాండ్యా 3-0-34-0, దూబే 2-0-18-0.

భారత్ ఇన్నింగ్స్: అభిషేక్ (సి) డికాక్ (బి) యాన్సెన్ 17బీ గిల్ (సి) హెన్‌డ్రిక్స్ (బి) ఎన్‌గిడి 0 అక్షర్ (సి) హెన్‌డ్రిక్స్ (బి) బార్ట్‌మన్ 21 సూర్యకుమార్ (సి) డికాక్ (బి) యాన్సెన్ 5 తిలక్ (సి) మార్క్‌రమ్ (బి) ఎన్‌గిడి 62 పాండ్యా (సి) బ్రెవిస్ (బి) సిపామ్లా 20 జితేశ్ (సి) బార్ట్‌మన్ (బి) సిపామ్లా 27 దూబే (బి) బార్ట్‌మన్ 1అర్ష్ దీప్ (సి) మిల్లర్ (బి) బార్ట్‌మన్ 4 వరుణ్ (సి) మార్క్‌రమ్ (బి) బార్ట్‌మన్ 0 బుమ్రా (నాటౌట్) 0బీ ఎక్స్‌ట్రాలు 5 మొత్తం (19.1 ఓవర్లలో ఆలౌట్) 162. వికెట్ల పతనం: 1-9, 2-19, 3-32, 4-67, 5-118, 6-157, 7-158, 8-162, 9-162, 10-162. బౌలింగ్: ఎన్‌గిడి 3.1-0-26-2, యాన్సెన్ 4-0-25-2, సిపామ్లా 4-0-46-2, ఫెరీరా 1-0-14-0, బార్ట్‌మన్ 4-0-24-4, లిండే 3-0-23-0.

### అర్ష్‌దీప్ 13 బంతుల ఓవర్!

6, వైడ్, వైడ్, 0, వైడ్, వైడ్, వైడ్, వైడ్, 1, 2, 1, వైడ్, 1...అర్ష్ దీప్ సింగ్ వేసిన ఒక ఓవర్లో 13 బంతుల వరుస ఇది! దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో 11వ ఓవర్ వేసినఅర్ష్ దీప్ ఏకంగా 7 వైడ్‌లు వేశాడు. తొలి బంతిని డికాక్ లాంగాఫ్ మీదుగా భారీ సిక్సర్ బాదగా... మిగతా 5 లీగల్ బంతులను కూడా చక్కగా వేసిన అతను 5 పరుగులే ఇచ్చాడు. అయితే మంచు కారణంగా బంతిపై పట్టుతప్పి అతను వేసిన వైడ్‌లు భారత శిబిరంలో అసహనాన్ని పెంచాయి.





Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620